

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

హైదరాబాద్ : fb.com/vaartha

Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

21-11-2024 గురువారం సంపుటి: 30 సంచిక: 293 పేజీలు: 8+4 వెల: 6.50



కోర్టు ఆవరణలోనే లాయర్‌కు కత్తిపోట్లు

ఢిల్లీలో ప్రభుత్వ ఉద్యోగులకు వర్క్‌ఫ్రం హోం 5


## మహారాష్ట్ర, జార్ఖండ్‌లో
# ఎన్డీయే హవా!
### బిజెపి కూటమికే పట్టం కడుతున్న ఎగ్జిట్ పోల్స్



**న్యూఢిల్లీ, నవంబరు 20:** మహారాష్ట్ర, జార్ఖండ్‌లలో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌ముగియడంతో ఎగ్జిట్ పోల్స్ ఫలితాలు వెలువడ్డాయి. అత్యధికంగా మహారాష్ట్రలో ఎన్డీయే కూటమికే అధికస్థానాలు వస్తున్నాయి. జార్ఖండ్‌లో కూడా పోటీ తీవ్రంగా ఉన్నప్పటికీ ఈసారి ఎన్డీయేకే ప్రజలు మొగ్గుచూపించినట్లు ముందస్తు అంచనాలు తేటతెల్లంచేస్తున్నాయి. బిజెపి షిండేశివసేన అజిత్ ఎన్సీపీ మహాయుతి కూటమి 150 నుంచి 195వరకూ అసెంబ్లీసీట్లు >>2

# అసెంబ్లీకి రా.. తేల్చుకుందాం



రాజన్న ఆలయ బాధ్యత నాదే 2
-ముఖ్యమంత్రి

### మాజీ సిఎం కెసిఆర్‌కు సవాల్ విసిరిన సిఎం రేవంత్
### కాళేశ్వరంలో లక్షకోట్లు మింగి ఫాంహౌస్‌లో పడుకుంటే ఎలా?
### రంగనాయక్ సాగర్ లెక్కతీస్తా.. హరీష్, కెటిఆర్ సంగతి తేలుస్తా
### వేములవాడ సభలో నిప్పులు చెరిగిన ముఖ్యమంత్రి



వేములవాడ సభకు హాజరైన జనసందోహం

**వేములవాడ, ప్రభాతవార్త:** కేసీఆర్ అసెంబ్లీకి రా లెక్క తేల్చుకుందామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. బుధవారం వేములవాడ చేరుకున్న ముఖ్యమంత్రి రాజరాజేశ్వర స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. గుడి చెరువు ఆవరణలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొని ముఖ్యమంత్రి మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో లక్షకోట్లు మింగి కెసిఆర్ ఫామ్‌హౌస్‌లో పడుకున్నాడని >>2



## మాజీ ఎమ్మెల్యేను ఉగ్రవాదిలా
# అరెస్టు చేస్తారా?
### పోలీసుల తీరుపై హైకోర్టు ఆగ్రహం
### నరేందర్‌రెడ్డి క్వాష్ పిటిషన్‌పై తీర్పు వాయిదా

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,నవంబరు20:** రాష్ట్రంలో లగచర్ల దాడి ఘటన సంచలన సృష్టించింది. లగచర్ల ఘటనలో కింది కోర్టు ఇచ్చిన రిమాండ్ ఉత్తర్వులను క్వాష్ చేయాలంటూ పట్నం నరేందర్ రెడ్డి వేసిన పిటిషన్ పై హైకోర్టులో బుధవారం వాదనలు ముగిశాయి. ఇరువైపుల వాదనలు విన్న హైకోర్టు తీర్పును రిజర్వు చేసింది. పోలీసుల రిమాండ్ రిపోర్టును పరిగణలోకి తీసుకున్న కొడంగల్ కోర్టు.. నిబంధనలకు విరుద్ధంగా రిమాండ్ విధించిందని ఈ ఉత్తర్వులను కొట్టి వేయాలని పట్నం నరేందర్ రెడ్డి పిటిషన్‌లో కోరారు. ఈ పిటిషన్‌పై జస్టిస్‌కె.లక్ష్మణ్ విచారణ చేపట్టారు. నరేందర్ రెడ్డి తరఫున సీనియర్ న్యాయవాది గండ్ర మోహన్ రావు వాదనలు వినిపించారు.పోలీసులు దాఖలు చేసిన మొదటి రిమాండ్ రిపోర్టులో పట్నం నరేందర్ రెడ్డి పేరు లేదని, నిందితులు ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగా రెండో రిమాండ్ రిపోర్టులో నరేందర్ రెడ్డిని ఏ1గా చేర్చినట్లు పోలీసులు చెబుతున్నారని న్యాయవాది కోర్టుకు తెలిపారు. అధికారులపై దాడికి కుట్ర పన్నారని, ప్రజలను రెచ్చగొట్టినట్లు నరేందర్ రెడ్డిపై కేసులు నమోదు చేశారని.. దీనికి ఎలాంటి ఆధారాలు లేవని వాదించారు. దాడిలో పాల్గొన్న సమయంలో సురేశ్‌తో నరేందర్ రెడ్డి వందల సార్లు ఫోన్ మాట్లాడారనడానికిఎలాంటి ఆధారాలు లేవని, 71రోజుల వ్యవధిలో 84సార్లు మాట్లాడినట్లు పోలీసులు ఇచ్చిన నివేదికలోనే ఉందన్నారు. పట్నం నరేందర్ రెడ్డి అరెస్ట్ సమయంలో కనీస నిబంధనలు పాటించలేదని కుటుంబ సభ్యులకు సమాచారం కూడా ఇవ్వలేదన్నారు. బీఆర్ఎస్ నేత ఆదేశాల మేరకు అలజడి సృష్టించడానికే దాడికి పాల్పడినట్లు నరేందర్ రెడ్డి వాంగ్మూలం ఇచ్చారని పోలీసులు పేర్కొనడంలో ఎలాంటి వాస్తవం లేదన్నారు. ఈ మేరకు నరేందర్ రెడ్డి, సంబంధిత కోర్టుకు అఫిడవిట్ కూడా సమర్పించారన్నారు. ఫార్మా విలేజ్ కోసం భూసేకరణ చేపట్టే విషయాన్ని పట్నం నరేందర్ రెడ్డి బహిరంగంగా వ్యతిరేకించడంతో పాటు.. ప్రజలను రెచ్చగొట్టే విధంగా మాట్లాడారని పబ్లిక్ ప్రాసిక్యూటర్ హైకోర్టుకు తెలిపారు. ప్రభుత్వంలో అస్థిరత సృష్టించాలన్నదే నరేందర్ రెడ్డి కుట్ర అని ఆయన వాదించారు. కేసు దర్యాప్తు దశలో ఉందని.. ఇప్పుడు నరేందర్‌రెడ్డి పిటిషన్‌ను అనుమతిస్తే విచారణపై ప్రభావం చూపిస్తుందని పీపీ వాదించారు.కాగా, నరేందర్‌రెడ్డిఅరెస్ట్ చేసిన తీరును హైకోర్టు తప్పుపట్టింది.మాజీ ఎమ్మెల్యేను కేబీఆర్ పార్కు వద్ద ఓ ఉగ్రవాదిలా అరెస్ట్ చేయాల్సిన అవసరం ఏమొచ్చిందని పబ్లిక్ ప్రాసిక్యూటర్‌ను ప్రశ్నించింది.ఆయన ఏమైనా అజ్ఞాతంలోకి వెళ్లాడా అని పీపీని న్యాయమూర్తి అడిగారు. దాడికి గురైన అధికారులకు తగిన గాయాలేమో స్వల్పంగా ఉన్నట్లు వైద్యులు నివేదిక ఇచ్చారని, పోలీసులేమో తీవ్ర గాయాలుగా పేర్కొంటున్నారని హైకోర్టు తప్పుపట్టింది. లక్ష్మణ్, దేవేందర్, హన్మంత్ ఇచ్చిన వాంగ్మూలాల ఆధారంగా నరేందర్ రెడ్డిని ప్రధాన నిందితుడిగా చేర్చినట్లు పోలీసులు పేర్కొంటున్నారని, ఆ ముగ్గురి వాంగ్మూలాలు కోర్టుకు సమర్పించాలని పీపీని హైకోర్టు ఆదేశిస్తూ తీర్పును రిజర్వ్ చేసింది. మరోవైపు పట్నం నరేందర్‌రెడ్డిని చర్లపల్లి జైలు నుంచి కస్టడీ పిటిషన్ నిమిత్తం కొడంగల్ కోర్టుకు తీసుకెళ్లారు. నరేందర్‌రెడ్డినికొడంగల్‌కు తీసుకువస్తున్నారన్న సమాచారంతో ఆయన అభిమానులు పెద్ద ఎత్తున కోర్టు >>2



## ప్రపంచ యుద్ధానికి
# సన్నాహం!
### కలవరపెడుతున్న రష్యా, ఉక్రెయిన్ వైఖరి
### హోరాహోరీగా సాగుతున్న పోరు

**కీవ్,మాస్కో, నవంబరు 20:** రెండుదేశాలమధ్య కొనసాగుతున్న యుద్ధం ఇపుడు ప్రపంచ దేశాలనుకలవరపెడుతోంది. మధ్యప్రాచ్యంలోని ఉక్రెయిన్, రష్యా రెండూ కూడాయూరోప్ కూటమిలోనివే అయినా కూడా ఒకదేశం తన ఆధిపత్యం ప్రదర్శిస్తుంటే మరోదేశం తన స్వయంప్రతిపత్తిని పరిరక్షించుకునేందుకు పోరాడుతోంది. రక్తసిక్తం అయింది. నిర్మానుష్యంగా మారి మరుభూమిని తలపించేవిధంగా మారుతున్నా రెండుదేశాలు ఇపుడు అణ్వాయుధ దాడులకు ఉపక్రమిస్తున్నాయి. అణుయుద్ధంగా మారబోతుందన్న అనుమానాలు పెరుగుతున్నాయి. హిరోషిమా, నాగసాకి ఉదంతాలు మరిచిపోతున్న తరుణంలో రష్యా అనుసరిస్తున్న ఈ అణువైఖరి ప్రపంచానికి తీవ్ర ముప్పును తెచ్చిపెడుతుందని,మూడోప్రపంచ యుద్ధానికి సైతం దారితీస్తుందన్న భయాలు వ్యక్తం అవుతున్నాయి. దీనితోడు రష్యా అధినేత పుతిన్ తమ దేశంపై ఏ దేశం అయినా ఇతర అణ్వాయుధ దేశాల మద్దతుతో దాడిచేస్తే అణుముప్పు తప్పదని హెచ్చరికలను పంపించారు. దీన్నిబట్టి చూస్తే రష్యా ఏనిమిషంలో అయినా అణ్వాయుధ ప్రయోగం >>2


తెలుగు రాష్ట్రాలలో పెరుగుతున్న చలి 7


# 3600 మందికి 'బంగారు' టోపీ!
### సైబరాబాద్‌లో మరో 'రియల్' స్కాం...
### రూ.300 కోట్ల మేర టోకరా
### 8 మందిని అరెస్టు చేసిన పోలీసులు

**హైదరాబాద్, నవంబరు 20, ప్రభాతవార్త:** పోలీసులు ఎన్ని హెచ్చరికలు చేసినా రియల్ ఎస్టేట్ మోసకారి కంపెనీల ఉచ్చులో చిక్కుకుంటున్న అమాయకులు మారడం లేదు. ఇప్పటికే పదుల సంఖ్యలో రియల్ ఎస్టేట్ కంపెనీలు ఫ్రీ లాంచ్‌తో పాటు అనేక రకాల పథకాల పేరిట ప్రజలను నిండా ముంచి వేల కోట్ల రూపాయలను దం డుకుని బోర్డు తిప్పేసిన ఉదంతాలు వెలుగు చూడగా తాజాగా కూకట్‌పల్లిలో ఇటువంటిదే మరో బోగస్ సంస్థ బాగోతం రట్టయ్యింది. 12 వెల్త్ క్యాపిటల్ సర్వీసెస్ ప్రై వేట్ లిమిటెడ్ పేరుతో ఏర్పాటైన ఈ సంస్థ కూకట్‌పల్లి పరిసరాలో 3600 మంది అమాయకులను ఏకంగా 300 కోట్ల రూపాయలను మోసపూరితంగా కాజేసి బిచాణాఎత్తేసింది. ఈ కేసులో సదరు సంస్థ నిర్వాహకులను సైబరాబాద్ ఆర్థిక నేరాల విభాగం అరెస్టు చేసింది. వివరాలు ఇలావున్నాయి. కూకట్‌పల్లి కేంద్రంగా కొన్ని నెలల క్రితం 12 వెల్త్ క్యాపిటల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ పేరుతో ఓ గోల్‌మాల్ కంపెనీ >>2



విద్యార్థులను కారులో ఆసుపత్రికి తరలిస్తున్న దృశ్యం

# వికటించిన మధ్యాహ్న భోజనం
### 110 మంది విద్యార్థులకు అస్వస్థత
### 16 మంది పరిస్థితి సీరియస్
### మహబూబ్‌నగర్ జిల్లా దవాఖానకు తరలింపు
### మాగనూరు జెడ్పీ హైస్కూల్‌లో ఘటన... పరిస్థితిపై సిఎం ఆరా

**మహబూబ్‌నగర్ బ్యూరో, మాగనూరు, నవంబరు 20, ప్రభాతవార్త:** మధ్యాహ్న భోజనం వికటించి సుమారు 110మంది పైగా విద్యార్థులు అస్వస్థతకు గురైన సంఘటన బుధవారం నారాయణపేట జిల్లా మాగనూరు జెడ్పీ ఉన్నత పాఠశాలలో చోటుచేసుకున్నది. వివరాల్లోకి వెళ్తే..మధ్యాహ్న భోజనం తర్వాత విద్యార్థులు ఒక్కొక్కరిగా అస్వస్థతకు గురై వాంతులు, విరోచనాలు చేసుకోవడంతో మొదట ప్రియాంక, అనిల్ అనే విద్యార్థులు పేట జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఫోటోలు వీడియోలు తీయడానికి మీడియాను అనుమతించలేదు. మీడియాపై దురుసుగా ప్రవర్తించారు. కలుషిత ఆహారము తీసుకోవడంతో ఘటన జరిగినట్లు తెలుస్తోంది. ఈ విషయంపై డిఈవో స్పందించి పాఠశాలకు చేరుకొని విద్యార్థులు, ఉపాధ్యాయులతో మాట్లాడారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి వెంటనే పాఠశాలకు చేరుకుని 16మంది విద్యార్థులను తన సొంత వాహనంలో మక్తల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. విద్యార్థుల పరిస్థితి విషమించడంతో అక్కడి నుంచి ఎమ్మెల్యే సొంత వాహనంతోపాటు అంబులెన్స్‌లో మహబూబ్‌నగర్ జిల్లా దవాఖానకు తరలించారు. వంట ఏజెన్సీపై ఎమ్మెల్య వాకిటి తీవ్రంగా మండిపడ్డారు. వీరిపై కఠినమైనటువంటి చర్యలను తీసుకుంటామని ఎంతటి వారైనా వదిలిపెట్టే సమస్య లేదని విద్యార్థుల కు అందించే మధ్యాహ్న భోజనం విషయంలో నిర్లక్ష్యం వహిస్తే తప్పకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు. విద్యార్థి సంఘాల నాయకులు డివైఎఫ్ఐ బాలు, ఎస్ఎఫ్ఐ నరసింహ, ఏబీవీపీ సుమంత్ వివిధ విద్యార్థుల సంఘాల నాయకులు మాట్లాడుతూ వంట ఏజెన్సీపై డీఈఓ, ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. వంట ఏజెన్సీని మార్చాలని వారిపై చర్యలు తీసుకోకపోతే ఆందోళన చేపడుతామనిహెచ్చరించారు. కాగా ఈ ఘటనపై సీఎం రేవంత్‌రెడ్డి ఆరా తీశారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలపై తనకు రిపోర్ట్ అందించాలని కలెక్టర్‌ను ఆదేశించారు. విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు.


వెంటనే విచారణ జరపాలని ముఖ్యమంత్రి రేవంత్ ఆదేశం 3





# అసెంబ్లీకి రా.. తేల్చుకుందాం



బుధవారం వేములవాడ ఆలయంలో కోడె మొక్కును చెల్లిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్

>> అన్నారు. రంగ నాయక సాగర్ ప్రాజెక్ట్ లెక్కలన్ని తీసి హరీష్ రావు సంగతి తెలుస్తానన్నారు. కెసిఆర్ ఎంత ఉరుకుతాడో చూస్తానని అన్నారు. కెసిఆర్ అసెంబ్లీకి వస్తే వాస్తవాలు మాట్లాడుకుందామన్నారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి వ్యవసాయ లెక్కలన్ని చెబుతాడని మాట్లాడారు. బావ కళ్లల్లో ఆనందం కోసం బామ్మర్ది తహతహలాడుతున్నాడని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం వచ్చాక పదేళ్ల కాలంలో కెసిఆర్ ప్రభుత్వం దోచుకునేంత దోచుకుందన్నారు. ఏడు లక్షల కోట్ల అప్పు చేసి తెలంగాణను దివాలా తీశారని మండిపడ్డారు. ఎక్కడికి వెళ్లినా కోటలు దాటే మాటలే తప్ప అభివృద్ధి శూన్యమన్నారు. గుడి మెట్లపై ఉండి రాజన్న ఆలయాన్ని 500 కోట్ల అభివృద్ధి చేస్తానన్న కెసిఆర్ దేవునికి శఠగోపం పెట్టాడన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పిసిసి హోదాలో స్వామివారిని దర్శించుకొని అధికారంలోకి రాగానే ఆలయయ అభివృద్ధి చేస్తానని చెప్పానని, ఇచ్చిన మాట ప్రకారం రాజన్న ఆలయాన్ని 76 కోట్లతో అభివృద్ధి చేస్తున్నామన్నారు. అభివృద్ధి పనులకు సంబంధించి భూమి పూజ చేశామని, అభివృద్ధిని పరుగులు పెట్టిస్తామన్నారు. 10 సంవత్సరాల కాలంలో ఎన్ని ఉద్యోగాలు ఇచ్చావో ఎల్బీ స్టేడియంలో బహిరంగ చర్చ పెడతాం దమ్ముంటే కెసిఆర్ రావాలని సవాల్ విసిరారు. రెండు పర్యాయాలు బిఆర్ఎస్‌ను గెలిపిస్తే ఆ ఎంపీ ఏం చేయలేకపోయాడన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎంపీగా ఆనాడు పొన్నం ప్రభాకర్ గెలవడంతో తెలంగాణ కోసం పార్లమెంట్‌లో కొట్లాడి తెలంగాణ సాధించాడని అన్నారు. ఇప్పుడున్న ఎంపీ కేంద్ర మంత్రిగా ఉన్న జిల్లాకు ఏమీ చేయలేదన్నారు. పదేళ్ల కెసిఆర్ పాలనలో 20లక్షల కోట్లు ఖర్చు చేసిన రాజన్న ఆలయాన్ని ఎందుకు అభివృద్ధి చేయలేదో చెప్పాలన్నారు. వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీను కృషి ఫలితంగా జిల్లాకు నిధుల వరదలా వస్తున్నాయన్నారు. కొండగల్‌లో ప్రాజెక్ట్ పెడదామంటే అడ్డు పుల్లలు వేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, కొండా సురేఖ, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్ గౌడ్, దామోదర రాజనరసింహ, మహిళా కమిషన్ చైర్ పర్సన్ నేరెళ్ల శారద, పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మానకొండూర్ ఎమ్మెల్యే సత్యనారాయణ, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలున్నారు.

## రాజన్న సిరిసిల్లలో రూ.694.50 కోట్లతో సిఎం రేవంత్ వరాల జల్లు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు20:** ప్రజాపాలన తొలి ఏడాదిలోనే మొత్తం 694.50 కోట్లతో వివిధ అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శ్రీకారం చుట్టారు., రూ. 76 కోట్లతో చేపట్టే శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయ అభివృద్ధి పనులకు ధర్మగుండం వద్ద శంఖుస్థాపన చేశారు. రూ.35.25 కోట్లతో చేపట్టే అన్నదానం సత్రం నిర్మాణ పనులురూ.45 కోట్లతో చేపట్టే మూల వాగు బ్రిడ్జి నుంచి దేవస్థానం వరకు రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపన చేశారు. రూ.166 కోట్లతో చేపట్టే వైద్య కళాశాల, హాస్టల్ బ్లాక్ నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు.రూ.50 కోట్లతో నూలు డిపో నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు.రూ. 52 కోట్లతో కొనరావుపేట మండలంలో చేపట్టే హై లెవెల్ బ్రిడ్జి పనులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. రూ. 3 కోట్లతో నిర్మించే డ్రైన్ పనులకు శంకుస్థాపన చేశారు. రూ.235 కోట్లతో 4696 మిడ్ మానేరు రిజర్వాయర్ నిర్వాసితులకు నిర్మించే ఇందిరమ్మ ఇండ్ల పనులకు భూమి పూజ చేశారు.మేడిపల్లి మండలంలో జూనియర్ కళాశాల రుద్రంగి మండల కేంద్రంలో అడ్వాన్స్ టెక్నాలజీ కేంద్రానికి శంకుస్థాపచేశారు. సిరిసిల్ల లో రూ. 26 కోట్లతో నిర్మించిన ఎస్పీ కార్యాలయ భవనం, వేములవాడలో రూ. కోటి 45 లక్షలతో నిర్మించిన జిల్లా గ్రంధాలయ భవనం, రూ. 4 కోట్ల 80 లక్షలతో నిర్మించిన వర్కింగ్ ఉమెన్ హాస్టల్ భవనం ప్రారంభించారు.గల్ఫ్ దేశాలలో మరణించిన 17 కుటుంబాలకు 85 లక్షల పరిహారం పంపిణీ చేశారు.631 శివశక్తి మహిళా సంఘాలకు రూ.102 కోట్ల బ్యాంకు లింకేజీ రుణాల చెక్కు పంపిణీ చేశారు.

## ఉగ్రవాదిలా అరెస్టు చేస్తారా?

>> వద్దకు చేరుకున్నారు.పట్నంకు మద్దతుగా సీఎం రేవంత్‌రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పట్నం సతీమణి సహా కుటుంబ సభ్యులు సైతం ఆయనను చూసేందుకు కోర్టుకు వచ్చారు. కొడంగల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ ముందు ఆయనను హాజరు పరిచారు. కస్టడీ పిటిషన్ పై ఇరువర్గాల న్యాయవాదులు తమ వాదనలు వినిపించగా వాదనలు విన్న న్యాయమూర్తి తీర్పును ఈనెల 22కు రిజర్వ్ చేశారు. అనంతరం పట్నం నరేందర్ రెడ్డిని తిరిగి చర్లపల్లి జైలుకు తరలించారు.

# నేడు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రాక

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,నవంబరు20:** రాష్ట్రపతి ద్రౌపది ముర్ము గురువారం సాయంత్రం 6 గంటలకు హైదరాబాద్‌కు రానున్నారు. ఆమె రెండు రోజుల పాటు పర్యటించనున్నారు. ఆమె ఢిల్లీ నుంచి బేగంపేట ఎయిర్‌పోర్టుకు చేరుకుంటారు అక్కడి నుంచి రాజ్‌భవన్‌కు వెళ్లనున్నారు. సాయంత్రం 6.20 గంటల నుంచి 7.10 గంటల వరకు రాజభవన్‌లో ఉండి, రాత్రి 7.20 గంటలకు ఎన్టీఆర్ స్టేడియంలో జరుగుతోన్న కోటీ దీపోత్సవం కార్యక్రమంలో పాల్గొననున్నారు. రాత్రి రాజ్‌భవన్‌లో రాష్ట్రపతి బస చేయనున్నారు. శుక్రవారం ఉదయం హైటెక్ సిటీ శిల్పకళా వేదికలో లోక్‌మంథన్‘2024 కార్యక్రమంలో పాల్గొంటారు.తర్వాత మధ్యాహ్నం 12.5 గంటలకు బేగంపేట ఎయిర్‌పోర్టు నుంచి ఢిల్లీకి తిరుగుపయనం అవ్వనున్నారు.రాష్ట్రపతిపర్యటన నేపథ్యంలో సైబరాబాద్ పోలీసులు అప్రమ త్తమయ్యారు. రాష్ట్రపతి పర్యటనను దృష్టిలో పెట్టుకుని మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రోన్లు ఎగరవేయడంపై నిషేధం విధించినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఆదేశాలు ఈనెల 22 వరకు అమల్లో ఉంటాయన్నారు. ఎవరైనా ఆదేశాలు ఉల్లంఘిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటాని సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి హెచ్చరించారు. కాగా, రాష్ట్రపతి పర్యటన సందర్భంగా అధికార కార్యక్రమాల్లో ముర్ము వెంట పాల్గొనేందుకు మంత్రి సీతక్కను మినిస్టర్ ఇన్ వెయిటింగ్‌గా రాష్ట్రప్రభుత్వం నియమించింది.

# ప్రపంచ యుద్ధానికి సన్నాహం!

>> చేస్తుందని స్పష్టంగా తెలుస్తోంది. మరోపక్క ఉక్రెయిన్‌లో ఉన్న నాటోదేశాల రాయబార కార్యాలయాలన్నింటినీ మూసివేస్తున్నారు. అమెరికా ఎంబసీపై రష్యాఫోకస్ పెట్టిందన్న సమాచారంతో తాత్కాలికంగామూసివేసారు. అదే బాటలో ఇపుడు ఇటలీ, గ్రీస్, స్పెయిన్‌లు కూడా ఎంబసీలు తాత్కాలికంగా మూసివేసాయి. అమెరికా సరఫరాచేసిన సుదూర లక్ష్యఛేదన కలిగిన క్షిపణులను ఉక్రెయిన్ ప్రయోగించడంతనే రష్యా అధినేత ఇపుడు అణు అమ్ములపొదిని తీస్తున్నట్లు తెలుస్తోంది. వీటికితోడు రష్యాకు సాయంగాఉత్తరకొరియా తనవద్ద ఉన్న యుద్ధసామగ్రిని పంపించింది. ఇప్పటికే 13వేల మంది ఉత్తరకొరియా సైనికులను యుద్ధానికి పంపించిన ఉత్తరకొరియా అధినేత కిమ్‌జాంగ్ ఉన్ తాజాగా 13వేలకుపైగా ఆయుధ కంటైనర్లను పంపించింది. అలాగే 170 గన్‌లు, 240 రాకెట్లు కూడా తరలించిందని దక్షిణ కొరియా నిఘా వేగులు ప్రకటించారు. అయితే వీటిని ప్రయోగించే సామర్థ్యం లేనందున రష్యాసైనికులకు ప్రత్యేక శిక్షణ ఇచ్చేందుకు కూడా కొందరు అధికారులను కిమ్ పంపించాడని సమాచారం. ఈ రెండు చర్యలతో ఉభయదేశాల ప్రజలు బెంబేలెత్తిపోతున్న తరుణంలో తాజాగా అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ఉక్రెయిన్‌కుమరోసాయం ప్రకటించారు. తమ వద్ద ఉన్న యాంటీ పర్సనల్ మైన్స్‌ను ఇవ్వాలని నిర్ణయించింది. అమెరికా సర్కారు ఈమేరకు కీలక నిర్ణయం ప్రకటించడంతోపాటు బైడెన్ ఈఫైలుపైనా సంతకంచేసారు. ఉక్రెయిన్ తూర్పుప్రాంతాల్లో ఈ యాంటిపర్సనల్ మైన్స్ వినియోగిస్తారు. రష్యా ముందుకు సాగే దూకుడును కట్టడిచేసేందుకు వీటిని అమరుస్తారని అంచనా. ఇప్పటికే పెద్ద సంఖ్యలో యాంటీ ట్యాంక్ మైన్స్‌ను ఉక్రెయిన్‌కు రష్యా అందించింది. తాజాగా అందిస్తున్న యాంటిపర్సనల్ మైన్స్ ఒక నిర్దిష్ట సమయాన్ని సెట్‌చేస్తే ఆప్రకారమే పనిచేస్తాయి.

ఇపుడు రష్యా తీసుకున్న అణు నిర్ణయానికి అదనంగా అమెరికా ఉక్రెయిన్‌కు అందిస్తున్న ఈ కొత్తసాయంతో యుద్ధభూమి మరింతగా మారుమోగేవిధంగా తయారవుతోంది. ఇదిలా ఉంటే నాటోసభ్యదేశాలన్నీ యుద్ధం అంటూ మరింత ముంచుకువస్తే ఆహార పదార్థాలు, నిత్యావసరాలు, మందులు కొరతలేకుండా నిల్వచేసుకోవాలని తమతమ ప్రజలకు మార్గదర్శకాలను ప్రకటించాయి. నాటో కూటమిలో తాజాగా చేరిన స్వీడన్, ఫిన్‌ల్యాండ్‌లు ఈమార్గదర్శకాలు జారీచేసాయి.

## రాజన్న ఆలయ అభివృద్ధి బాధ్యత నాదే: సిఎం

**వేములవాడ, ప్రభాతవార్త:** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి నా బాధ్యతని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ప్రజా పాలనలో భాగంగా బుధవారం వేములవాడకు చేరుకున్న రేవంత్ రెడ్డి రాజరాజేశ్వర స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం 11గంటలకు హెలిప్యాడ్ ద్వారా వేములవాడకు ముఖ్యమంత్రి చేరుకున్నారు. హెలిప్యాడ్ నుంచి ప్రత్యేక కాన్వాయ్‌లో రాజన్న ఆలయానికి చేరుకొని స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయంలోకి చేరుకున్న ముఖ్యమంత్రి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. మంత్రులతో కలిసి ధర్మగుండం వద్ద 137 కోట్లతో చేపట్టే అభివృద్ధి పనులకు భూమి పూజ చేశారు. అనంతరం ఆలయంలోకి చేరుకున్న ముఖ్యమంత్రి, మంత్రులకు ఆలయ అధికారులు, అర్చకులు పూర్ణ కుంభంతో ఘన స్వాగతం పలికారు. స్వామివారికి కోడె మొక్కులు చెల్లించుకొని గర్భాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కల్యాణ మండపంలో ముఖ్యమంత్రి, మంంత్రులకు అర్చకులు వేదోక్త ఆశీర్వచనం అందించి, స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. దర్శనం అనంతరం ముఖ్యమంత్రి బహిరంగ సభకు వెళ్లారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ పిసిసి చీఫ్‌గా పాదయాత్ర సమయంలో వేములవాడకు వచ్చానని గుర్తు చేశారు. అప్పుడు రాజన్నకు ఇచ్చిన మాట ప్రకారం అభివృద్ధి పనులు ప్రారంభించానని అన్నారు. మిడ్ మానేరు ముంపు బాధితుల సమస్య పరిష్కారానికి 250 కోట్లతో 4696 మందికి ఇందిరమ్మ ఇండ్లను కట్టిస్తానని అన్నారు. కలికోట, సూరమ్మ ప్రాజెక్ట్ పెండింగ్ పనులు యుద్ధప్రాతిపదికన పూర్తి చేస్తామని తెలిపారు. సిరిసిల్ల ప్యాకేజీ 9 పనులు జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నిరంతరం పర్యవేక్షిస్తారని, కొద్ది రోజుల్లోనే పెండింగ్ ప్రాజెక్టలను పూర్తి చేస్తామన్నారు. కరీంనగర్ జిల్లా ఉద్యమాలకు కేరాఫ్‌గా ఉంటుందని అన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టిన పివి నరసింహ రావు అందించిన జిల్లా కరీంనగర్ అని కొనియాడారు. సిరిసిల్ల, జగిత్యాల రైతాంగం పోరాటాలు ఎవరూ మరువలేదని అన్నారు. 2004లో సోనియా గాంధీ కరీంనగర్ నుచి తెలంగాణ ఇస్తానని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. పొన్నం ప్రభాకర్, జయపాల్ రెడ్డి లాంటి ఎంపీలు వీరోచితంగా పోరాడితేనే తెలంగాణ వచ్చిందని అన్నారు. కాంగ్రెస్ మాట ఇస్తే తప్పదని, ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ ఇచ్చిందన్నారు. కరీంనగర్ ఎంపీగా రెండుసార్లు గెలిచిన బండి సంజయ్ జిల్లాకు ఏం చేశారో చెప్పాలని అన్నారు. గుడిమెట్లపై నుంచి రాజన్న ఆలయాన్ని అభివృద్ధి చేస్తానన్న కెసిఆర్ మాట తప్పాడని, ప్రతిపక్షంలో రాజన్నకు ఇచ్చిన మాటను నెరవేర్చుకున్నానని సిఎం రేవంత్ రేఎడ్డి తెలిపారు.



బుధవారం గుయానా చేరుకున్న ప్రధాని మోడీకి ఘన స్వాగతం పలికిన ప్రవాస భారతీయులు

## కెటిఆర్‌ను కలిసిన టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,నవంబరు20:** బంజారాహిల్స్‌లోని నందినగర్ నివాసంలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావును టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు బుధవారంనాడు మర్యాదపూర్వకంగా కలిశారు. కేటీఆర్‌కు బీఆర్ నాయుడు వేంకటేశ్వర స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా కేటీఆర్.. బీఆర్ నాయుడికి శాలువా కప్పి వేంకటేశ్వర స్వామి జ్ఞాపికను అందజేశారు. తిరుమలకు వచ్చే తెలంగాణ భక్తుల దర్శనానికి తెలంగాణ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఇచ్చే లేఖలను పరిగణలోకి తీసుకోవాలని టీటీడీ ఛైర్మన్‌కు కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. అలాగే కరీంనగర్‌లో, సిరిసిల్లలో గతంలో శంకుస్థాపన చేసిన టీటీడీ దేవాలయాల నిర్మాణాలు శరవేగంగా పూర్తయ్యేలా సహకరించాలని కోరారు. తెలంగాణ వ్యాప్తంగా ఎన్నో ప్రసిద్ధి చెందిన ఆలయాలు ఉన్నాయని, వాటి అభివృద్ధికి టీటీడీ తరఫున తోడ్పాటు అందించాలని కోరారు. కేటీఆర్ చేసిన విజ్ఞప్తుల పట్ల బీఆర్ నాయుడు సానుకూలంగా స్పందించారు. టీటీడీ తరఫున తెలంగాణ భక్తుల దర్శనాల విషయంలో, అలాగే ఆలయాల నిర్మాణం, అభివృద్ధి విషయంలో తప్పకుండా అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని బీఆర్ నాయుడు హామీ ఇచ్చారు.

# మహారాష్ట్ర, జార్ఖండ్‌లో ఎన్డీయె హవా!

>> గెలుచుకుంటుందని,ఏకైక అతిపెద్ద పార్టీగా వస్తుందని అంచనావేసాయి. అయితే కేవలం ఒకే ఒక్క సంస్థ పిమార్క్ మాత్రం మహాయుతి స్వల్ప మెజార్టీతోనే ఉంటుందని, మొత్తం 147 స్థానాలకు మించి ఉండకపోవచ్చని అంచనావేసింది. అదే సమయంలో విపక్ష కూటమి ఎంవిఎ కాంగ్రెస్, శరద్‌పవార్ ఎన్సీపీ, థాకరే శివసేనల కూటమి కూడా గట్టిపోటీ ఇస్తోందని, గరిష్ఠంగా 130వరకూ స్థానాలు గెలుచుకోవచ్చని సర్వేలు తెలుపుతున్నాయి. అయితే ఈ పిమార్క్ మాత్రం ఎంవిఎకు 126 నుంచి 146 స్థానాలవరకూ లభించే అవకాశం ఉందని ప్రకటించింది. మహారాష్ట్రలోమెజార్టీ మార్కు 145 మాత్రమే. ఇక గిరిజన రాష్ట్రం జార్ఖండ్‌లో ఈసారి హేమంత్ సోరెన్ విజయానికి ఎదురీదుతున్నారు. మొత్తం 81 స్థానాల్లో బిజెపి 68 స్థానాలకు పోటీచేస్తే అజ్‌సూ మిత్రపార్టీ 10స్థానాలు, జెడియు రెండు,ఎల్జేపి ఒక స్థానానికి పోటీచేసాయి. ఈ ఎన్నికల్లో ఎన్డీయే 42నుంచి 47స్థానాలు గెలుస్తుందని అంచనావేస్తే మహాఘట్‌బంధన్ 25నుంచి 30 స్థానాలు గెలుచుకుంటుందని మ్యాట్రిజ్‌సంస్థ అంచనావేసింది. జార్ఖండ్‌ముక్తిమోర్చా 41స్థానాలు, కాంగ్రెస్ 30 స్థానాలు, ఆర్జేడి ఆరుస్థానాల్లోను, సిపిఐఎంఎల్ నాలుగు సీట్లలోను పోటీచేసాయి. బిజెపి ఆధ్వర్యంలోని ఎన్డీయే, జెఎంఎం ఆధ్వర్యంలోని ఎంవిఎ కూటమిమధ్యనే గట్టిపోటీ నడుస్తోంది. నాలుగైదు సంస్థలు వెల్లడించిన ఈ ఎగ్జిట్‌పోల్స్‌లో ఎవరికివారి సర్వేలు కొన్ని ఎన్డీయే,మరికొన్ని ఎంవిఎకు విజయం వరిస్తుందని చెపుతూ వచ్చాయి. ఇక మహారాష్ట్రలోని 288 స్థానాల్లో మహాయుతిలోని బిజెపి 113, శివసేన 52, ఎన్సీపీ 17 స్థానాలు వస్తాయని పీపుల్స్ పల్స్ వెల్లడించింది. అదే ఎంవిఎ కూటమిలో కాంగ్రెస్‌కు 35, శరద్‌పవార్ ఎన్సీపీకి 30, ఉద్ధవ్‌థాక్రేకు 28 సీట్లు వస్తాయని వెల్లడించింది. చాణక్య స్ట్రాటజీస్ మహాయుతిలోని బిజెపికి 90 ప్లస్,షిండే సేనకు 48 ప్లస్, ఎన్సీపీ అజిత్‌కు 22 ప్లస్ వస్తాయి. ఎంవిఎకు కాంగ్రెస్ 63 ప్లస్, థాకరే శివసేన 35ప్లస్, శరద్‌పవార్‌ఎ న్సీపీకి 40 ప్లస్ ఉంటాయని అంచనా. జార్ఖండ్‌లో అయితే ఎన్డీయే కూటమి లోని బిజెపికి 40 ప్లస్, అజ్‌సూకు ఐదు ప్లస్, జెడియుకు ఒకటి, ఎల్జేపీ బోణీలేదని చాణక్య స్ట్రాటజీస్ ప్రకటించింది. అదే జెఎంఎం కూటమికి సోరెన్ కూటమికి 26ప్లస్, కాంగ్రెస్‌కు 10 ప్లస్, ఆర్జేడికి 3 ప్లస్ వస్తాయని అంచనా.

| | సర్వేసంస్థ | ఎన్‌డియె | ఎంవిఎ | ఇతరులు |
|---|---|---|---|---|
| మహారాష్ట్ర | చాణక్య స్ట్రాటజీస్ | 152-160 | 130-138 | 6-8 |
| | మ్యాట్రిజ్ | 150-170 | 110-130 | 8-10 |
| | ఎన్డీటీవీ | 157 | 124 | 2-8 |

| | సర్వేసంస్థ | ఎన్డీయె | అలయన్స్ | ఇతరులు |
|---|---|---|---|---|
| జార్ఖండ్ | మ్యాట్రిజ్ | 42-47 | 25-30 | 1-4 |
| | టైమ్స్ నౌ జెవిసి | 40-44 | 30-40 | 1-1 |
| | ఎన్డీటివి | 40 | 37 | 4 |

## వారం - వర్జ్యం

తేది : 21-11-2024, గురువారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం, కార్తీకమాసం, దక్షిణాయనం, శరదృతువు, కృష్ణపక్షం,
షష్ఠి సా.5.04
పుష్యమి మ.3.34
వర్జ్యం : తె.5.13-6.55
దు.ఉ.10.08-10.53, 2) మ.2.39-3.24
శుభసమయం: ఉ.7.50-8.30
సా.3.45-4.30
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం :** కొత్త పనులు చేపట్టి సకాలంలో పూర్తి చేస్తారు. సంఘంలో గౌరవం పెరుగుతుంది.

**వృషభం:** నభలు, సమావేశాలలో చురుకుగా పాల్గొంటారు. మిత్రుల నుండి సహాయ సహకారాలు అందుతాయి.

**మిథునం:** గృహనిర్మాణ ఆలోచనలు కలిసి వస్తాయి. వృత్తి, వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి.

**కర్కాటకం :** రాజకీయ, పారిశ్రామిక, కళారంగాలలోని వారికి ప్రభుత్వం నుండి ఆహ్వానాలు అందుతాయి.

**సింహం:** మీ ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది. ఆరోగ్యం పట్ల జాగ్రత్త అవసరం. స్వల్ప ధన లాభం.

**కన్య :** స్థిరాస్తి విక్రయ యత్నాలు అనుకూలిస్తాయి. సంఘంలో గౌరవ ప్రతిష్ఠలు పెరుగుతాయి.

**తుల :** ఆర్థిక లావాదేవీలు లాభిస్తాయి. క్రయ విక్రయాలలో స్వల్ప లాభాలు పొందుతారు.

**వృశ్చికం:** ఉద్యోగాలలో బాధ్యతలు పెరిగినా సమర్థవంతంగా నిర్వహిస్తారు. సంగీత, సాహిత్యాలపై ఆసక్తి చూపుతారు.

**ధనుస్సు:** శ్రమకు తగిన ఫలితం దక్కుతుంది. రుణబాధలు తొలగుతాయి. విందు, వినోదాలలో పాల్గొంటారు.

**మకరం:** ప్రత్యర్థుల పై పట్టు సాధిస్తారు. బంధువుల తాకిడి పెరుగును. ప్రయాణాలలో తొందరపాటు వద్దు.

**కుంభం:** కాంట్రాక్టుల కోసం శ్రమపడాలి. గృహనిర్మాణ ఆలోచనలు కార్యరూపం నిదానంగా సాగుతాయి.

**మీనం :** ఇంటిలో శుభకార్యాల ప్రస్తావన వుంటుంది. జీవిత భాగస్వామి నుండి ధనలాభాలు పొందుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## 3600 మందికి 'బంగారు' టోపీ!

>> ఏర్పాటయ్యింది. ఎనిమిది లక్షల ఎనిమిది వేలు చెల్లించి రెండు గుంటల స్థలం (243 చదరపు గజాలు) కొనుగోలు చేస్తే ప్రతీనెల నాలుగు శాతం వడ్డీ కింద 32 వేల రూపాయలు చెల్లిస్తామని ప్రకటనలు గుప్పించింది. ఇదే సమయంలో ఒక సభ్యుడు తనకు తెలిసిన వారిని చేర్పిస్తే వారికి నెలకు 25 నెలల పాటు నెలకు 7200 రూపాయల బోనస్ ఇస్తామని ప్రకటించింది. దీంతో పాటు డబుల్ గోల్డ్ స్కీంలో నా లుగు లక్షల రూపాయలు పెట్టుబడులుగా పెడితే ఏడాది తరువాత ఎనిమిది లక్షల రూపాయల విలువ చేసే స్విట్జర్లాండ్ దేశంలో తయారైన నాణ్యమైన బంగారు బిస్క ట్ ఇస్తామని ప్రకటించింది, ఈ స్కీంతో పాటు బయ్ బ్యాక్ పాలసీ స్కీం డబుల్ గోల్డ్ స్కీం పేరిట ఐదు లక్షలు చెల్లించి సభ్యుడుగా చేరిన వారికి 20 నెలల పాటు నెలకు 19 వేల రూపాయలు ఇస్తామని, 20వ నెల 15 వేల రూపాయలు అదనంగా ఇచ్చి మొత్తం డబ్బులను తిరిగి ఇస్తామని తెలిపింది. దీంతో పాటు తమ కంపె నీలో డిపాజిట్లు పెట్టే వారికి అధిక వడ్డీ ఇవ్వడంతో పాటు తమ కంపెనీకి చెందిన విలువైన భూముల్లో మంచి ప్రాంతంలో ఖరీదైన ప్లాట్ ఇస్తామని ప్రకటించింది. దీ ంతో కూకట్‌పల్లి పరిసర ప్రాంతాలలోని 3600 మంది ఫోలోమంటూ ఈ కంపెనీలో లక్షలాది రూపాయలు పెట్టుబడులుగా పెట్టారు. ఇలా 3600 మంది నుంచి ఈ కంపెనీ నిర్వాహకులు 300 కోట్ల రూపాయలను వసూలు చేశారు. మొదట్లో కొందరికి వడ్డీలు సరిగ్గా చెల్లించినా ఆ తరువాత ఆలస్యం చేయసాగారు. దీనిపై బాధితు లు నిలదీస్తే అదిగో...ఇదిగో... అంటూ కాలాయాపన చేశారు. చివరగా కంపెనీ బోర్డు తిప్పేయడంతో బాధితులు లబోదిబోమంటూ పోలీసులను ఆశ్రయిచారు. దీనిపై స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి ఆర్థిక నేరాల విభాగం పోలీసులకు అప్పగించారు. ఈ కేసు విచారించిన ఆర్థిక నేరాల విభాగం ఎస్పి ప్రసాద్, ఆయన బృందం 12 వెల్త్ క్యాపిటల్ సర్వీసెస్ ఎండి కలిదిండి పవన్ కుమార్‌తో పాటు రావుల సత్యనారాయణ, బొడ్డులు హరికృష్ణ, వల్లూరు భాస్కర్ రెడ్డి, పగడాల రవికుమార్ రెడ్డి, కొల్లటి జ్యోతి, కుర్రల్ల మౌనిక, కుర్రల్ల లావణ్యలను అరెస్టు చేసి రిమాండుకు తరలించారు. ఈ కేసులో మరికొందరు నిందితులు పరారీలో వుండగా వారి కోసంగా లిస్తున్నారు. ఈ కేసులో నిందితుల పై తెలంగాణ డిపాజిటర్ల రక్షణ చట్టంతో పాటు ఆర్థిక ఎస్టాబ్లిష్‌మెంట్ చట్టం 1999 కింద కేసులు నమోదు చేశారు. కాగా ఈ తర హా మోసాల పట్ల ప్రజలు జాగ్రత్తగా వుండాలని, ఎవరిని గుడ్డిగా నమ్మవద్దని సైబరాబాద్ ఆర్థిక నేరాల విభాగం డిసిపి ప్రసాద్ కోరారు.

THE GOVERNMENT OF BODOLAND
Results of 20/11/2024
M.R.P. ₹.2/-

THE GOVERNMENT OF BODOLAND
Results of 20/11/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:21
1st Prize Rs.100000/- 020675
2nd Prize Rs.7000/- 00539
3rd Prize Rs.3500/-
04929 26533 34111 64642 68881
71978 84117 84520 87357 93727
4th Prize Rs.200/-
1208 1742 1954 3095 4472
4720 5787 7124 8520 9507
5th Prize Rs.100/-
0088 1153 1923 2607 4488
4721 4992 5687 5783 6869
6th Prize Rs.50/-
0003 1447 3156 4665 6837 8285
0190 1539 3212 4935 7236 8349
0328 1664 3465 5170 7242 8396
0400 1752 3626 5405 7404 8693
0434 1919 3721 5562 7461 8809
0542 1990 3941 5643 7549 8916
0590 2051 3957 5712 7561 8992
0644 2133 3971 5761 7562 9029
0717 2182 4189 5868 7572 9076
0980 2283 4253 5880 7577 9151
1180 2486 4259 5960 7616 9232
1192 2617 4298 6012 7687 9387
1253 2746 4330 6373 7863 9665
1269 2820 4354 6374 7865 9742
1329 2852 4441 6408 8104 9973
1339 2876 4521 6787 8107
1382 3134 4636 6814 8201

KUIL SERIES Dr No:21
1st Prize Rs.100000/- 651066
2nd Prize Rs.7000/- 43250
3rd Prize Rs.3500/-
07678 08603 09694 35625 40349
41522 49409 67225 77896 82950
4th Prize Rs.200/-
0022 1590 2763 4458 5477
6236 6304 6308 7521 9633
5th Prize Rs.100/-
1462 1747 2310 3082 3196
4724 5179 5196 5832 8532
6th Prize Rs.50/-
0215 2035 3944 5409 6496 9019
0222 2347 3988 5482 6509 9047
0310 2398 4126 5540 6609 9178
0452 2427 4166 5705 6736 9331
0534 2459 4277 5711 6794 9403
0606 2477 4365 5776 7470 9461
0705 2488 4402 5795 7488 9617
0710 2575 4411 5870 7500 9632
0856 2711 4453 5916 7823 9689
0906 2958 4592 5918 7859 9703
0907 3050 4666 6009 8088 9739
0963 3061 4761 6075 8123 9741
0997 3085 4803 6114 8379 9789
1121 3164 4822 6148 8489 9854
1176 3325 4967 6359 8821 9970
1557 3380 5313 6368 8840
1931 3923 5396 6406 8878

DEAR SERIES Dr No:21
1st Prize Rs.100000/- 364849
2nd Prize Rs.7000/- 75370
3rd Prize Rs.3500/-
02448 03985 18272 21801 32563
52243 69564 81136 83463 99605
4th Prize Rs.200/-
2218 2798 3203 3953 5046
5146 5971 7512 7654 9069
5th Prize Rs.100/-
0801 0991 4210 4587 5680
6040 6304 7840 8172 8613
6th Prize Rs.50/-
0048 1601 3148 4675 6269 7978
0113 1611 3167 4696 6306 8048
0226 1641 3208 4776 6459 8084
0524 1669 3308 4788 6474 8294
0596 1784 3367 4789 6763 8436
0633 1823 3388 4986 6948 8515
0681 1968 3393 5172 7093 8955
0886 2140 3511 5316 7271 8993
0917 2156 3612 5328 7387 9026
0952 2173 3830 5343 7425 9066
1006 2226 4063 5454 7499 9101
1043 2349 4115 5474 7615 9251
1119 2392 4161 5496 7621 9285
1245 2640 4307 5497 7673 9380
1265 2704 4430 5614 7701 9957
1361 2763 4526 5781 7724
1480 3031 4531 5874 7922

SINGAM SERIES Dr No:21
1st Prize Rs.100000/- 483249
2nd Prize Rs.7000/- 32875
3rd Prize Rs.3500/-
02945 15865 26708 38746 41727
50989 52617 77601 81372 96590
4th Prize Rs.200/-
1249 2187 2548 2852 3782
4264 6315 9438 9820 9967
5th Prize Rs.100/-
0007 2630 4292 4394 4442
4553 4960 5593 7013 7639
6th Prize Rs.50/-
0152 1543 3232 4948 6601 8451
0183 1587 3277 5115 6638 8459
0251 1719 3428 5341 7000 8473
0301 1784 3506 5414 7134 8559
0340 1797 3575 5563 7156 8591
0344 1844 3648 5602 7171 8663
0614 1859 3652 5631 7367 8675
0691 1882 3655 5695 7411 8971
0869 1970 3832 5842 7414 9045
0893 1991 4149 5909 7837 9329
1037 2082 4164 5936 7848 9526
1219 2194 4348 6120 8145 9544
1263 2202 4362 6166 8216 9612
1344 2778 4397 6313 8242 9721
1396 2822 4479 6449 8262 9896
1401 3131 4568 6548 8332
1497 3189 4854 6562 8416

ROSA SERIES Dr No:21
1st Prize Rs.100000/- 574557
2nd Prize Rs.7000/- 95702
3rd Prize Rs.3500/-
20086 25298 31894 43260 46902
53707 55125 57188 64763 75200
4th Prize Rs.200/-
0501 1213 2892 3808 3986
7370 7389 9149 9348 9960
5th Prize Rs.100/-
0002 1117 1513 2545 3036
3371 4169 5945 8896 9654
6th Prize Rs.50/-
0065 2975 4460 5775 7265 8532
0428 3103 4497 5855 7280 8536
0900 3134 4510 5975 7330 8595
1125 3245 4611 6082 7376 8604
1191 3345 4620 6230 7491 8902
1379 3457 4774 6287 7508 8936
1621 3527 4822 6373 7672 8949
1624 3575 4842 6569 7711 9058
1634 3703 4867 6603 7979 9091
2028 3709 4949 6613 8075 9178
2208 3855 5158 6632 8105 9196
2392 3896 5229 6676 8130 9353
2394 3922 5287 6710 8199 9626
2414 4004 5301 6935 8291 9738
2432 4020 5330 7143 8317 9820
2492 4131 5403 7152 8346
2932 4441 5410 7178 8503

THANGAM SERIES Dr No:21
1st Prize Rs.100000/- 626704
2nd Prize Rs.7000/- 74646
3rd Prize Rs.3500/-
27452 27475 42342 51742 63248
76843 76903 89981 98149 98184
4th Prize Rs.200/-
0274 1494 2600 2955 3353
4577 4752 5457 5474 9307
5th Prize Rs.100/-
3244 4126 4663 6224 7515
7797 8107 8561 9109 9612
6th Prize Rs.50/-
0096 0968 3028 5137 7025 8583
0208 0980 3043 5157 7286 8724
0263 1027 3158 5223 7343 8874
0308 1072 3250 5347 7384 8993
0345 1096 3313 5387 7479 9471
0353 1244 3522 5577 7550 9492
0474 1268 3701 5693 7564 9499
0486 1423 3821 5716 7630 9506
0502 1512 3870 5767 7707 9541
0576 1618 4087 5883 7822 9557
0650 1703 4090 5900 7830 9598
0667 1765 4252 6151 7877 9611
0725 2147 4339 6298 8012 9663
0775 2264 4681 6422 8022 9699
0800 2467 4749 6674 8025 9803
0808 2542 5103 6690 8072
0838 2834 5104 6710 8324

ABBLE SERIES Dr No:21
1st Prize Rs.100000/- 973447
2nd Prize Rs.7000/- 30286
3rd Prize Rs.3500/-
01355 20901 30226 34516 38937
42458 64885 91440 91453 94699
4th Prize Rs.200/-
0965 2072 3494 4261 5427
6923 7365 7507 7945 7984
5th Prize Rs.100/-
0339 0869 3050 3162 5300
5453 5949 6392 7045 7675
6th Prize Rs.50/-
0002 1835 2943 5039 6284 8300
0224 1866 2948 5206 6448 8658
0344 1879 2956 5457 6604 8722
0569 1938 3135 5478 6635 8883
0733 2023 3399 5480 6684 8996
0814 2092 3450 5566 6712 9121
0935 2111 3527 5595 6717 9177
0963 2155 3574 5622 6737 9196
1077 2399 3754 5670 6756 9372
1153 2503 3797 5728 7233 9405
1274 2529 3812 5779 7431 9433
1369 2540 4038 5816 7598 9565
1621 2553 4172 5870 7684 9682
1632 2628 4590 5876 7807 9793
1685 2629 4643 6074 7942 9838
1744 2811 4662 6081 7950
1818 2881 5004 6194 8008

KUMARAN SERIES Dr No:21
1st Prize Rs.100000/- 335309
2nd Prize Rs.7000/- 13337
3rd Prize Rs.3500/-
07167 15953 26207 35899 37415
45990 76837 78878 99049 99701
4th Prize Rs.200/-
0269 0994 1718 1850 2707
3709 4244 6250 8095 9309
5th Prize Rs.100/-
0638 1231 1652 1985 2386
3030 3579 5461 5900 9915
6th Prize Rs.50/-
0100 1566 2817 4625 6327 7745
0122 1620 3001 4687 6394 7748
0128 1693 3056 4744 6506 7957
0190 1705 3103 4830 6586 8075
0654 1747 3139 4954 6652 8167
0676 1882 3181 5155 6754 8186
0786 1903 3335 5242 6768 8249
0800 1921 3409 5399 6784 8402
0832 1986 3491 5573 6878 8598
0875 2040 3508 5955 7169 8747
0992 2443 3583 5977 7218 8756
1205 2456 3622 6125 7225 9044
1249 2486 3702 6163 7413 9460
1353 2509 3862 6187 7440 9688
1430 2588 4063 6205 7452 9894
1467 2656 4157 6246 7472
1477 2797 4274 6290 7643

SWARNALAXMI SERIES Dr No:21
1st Prize Rs.100000/- 761178
2nd Prize Rs.7000/- 83849
3rd Prize Rs.3500/-
15363 26871 37827 48268 48826
59527 61736 72142 83231 94607
4th Prize Rs.200/-
0985 2089 2649 4611 6316
7798 8813 9000 9039 9946
5th Prize Rs.100/-
2296 2913 3449 3662 4389
4939 5362 7020 7491 9192
6th Prize Rs.50/-
0040 1896 2832 4387 6804 8550
0268 2062 2837 4604 6873 8887
0309 2109 3205 4665 6966 9115
0317 2151 3303 4738 7265 9132
0614 2157 3312 4751 7274 9173
0657 2166 3354 4781 7421 9181
0826 2198 3444 4984 7429 9189
0910 2237 3507 5406 7436 9317
0950 2243 3577 5422 7678 9359
1015 2382 3669 5470 7933 9533
1067 2383 3880 5768 7975 9569
1153 2479 4007 5829 8016 9647
1162 2496 4048 6141 8061 9790
1164 2497 4110 6262 8111 9897
1327 2748 4209 6591 8237 9921
1520 2769 4327 6682 8326
1544 2820 4363 6746 8490

NALLANERAM SERIES Dr No:21
1st Prize Rs.100000/- 185683
2nd Prize Rs.7000/- 64170
3rd Prize Rs.3500/-
12268 12738 13347 23553 24207
25805 71301 79668 87180 98320
4th Prize Rs.200/-
0371 3434 5460 5907 6127
6471 6964 8375 9397 9625
5th Prize Rs.100/-
0240 0565 0825 1146 1576
2238 4074 4956 6440 6538
6th Prize Rs.50/-
0183 2107 3216 5228 7003 8667
0297 2135 3335 5432 7107 8714
0742 2311 3500 5667 7234 8716
0836 2336 3546 5888 7332 8719
0915 2341 3586 5901 7501 8963
0919 2383 3701 5995 7641 8964
0970 2417 3931 6027 7717 9003
1157 2514 3959 6121 7734 9009
1182 2543 3968 6262 7764 9069
1353 2659 4408 6717 7947 9072
1360 2709 4577 6752 8142 9233
1418 2788 4584 6762 8227 9287
1474 2826 4627 6805 8364 9341
1509 2910 4696 6839 8405 9374
1522 2959 4907 6909 8528 9726
1647 2993 5052 6935 8586
1735 3065 5113 6971 8613

VISHNU SERIES Dr No:21
1st Prize Rs.100000/- 256913
2nd Prize Rs.7000/- 42841
3rd Prize Rs.3500/-
10196 14419 18405 19420 47103
50733 50843 69487 75192 75581
4th Prize Rs.200/-
0485 2288 4056 5057 6152
7260 7319 8321 8514 9189
5th Prize Rs.100/-
0245 1241 3059 3683 4196
5900 6019 6762 7213 9567
6th Prize Rs.50/-
0052 1709 3040 5097 6485 8348
0162 1875 3067 5147 6617 8357
0340 1909 3088 5159 6660 8558
0369 1964 3329 5256 6737 8694
0522 2068 3391 5306 6740 8700
0682 2113 3401 5493 6746 8705
0763 2131 3472 5686 6836 8825
0871 2222 3743 5765 6860 8923
0884 2232 3798 5777 7015 9068
1247 2459 3954 5908 7226 9098
1339 2533 4129 5909 7347 9204
1348 2552 4250 6016 7890 9218
1373 2577 4581 6048 7917 9555
1560 2641 4755 6167 8021 9755
1643 2668 4827 6385 8050 9859
1662 2875 4926 6422 8091
1670 3016 5013 6470 8097

LION SERIES Dr No:21
1st Prize Rs.100000/- 469187
2nd Prize Rs.7000/- 82271
3rd Prize Rs.3500/-
14227 14640 25514 36368 47215
47937 58111 69495 71770 93339
4th Prize Rs.200/-
0937 3433 5870 5992 7438
8124 8276 8339 8491 9165
5th Prize Rs.100/-
0789 1271 2896 4180 4492
5734 5806 7141 8955 9817
6th Prize Rs.50/-
0054 1280 2981 4986 7051 8714
0102 1297 3078 5175 7158 8885
0393 1380 3096 5205 7232 9028
0437 1408 3148 5249 7281 9115
0463 1616 3255 5299 7348 9272
0482 1630 3296 5375 7369 9408
0633 1766 3346 5417 7388 9500
0644 1843 3402 5710 7479 9512
0746 1871 3867 5794 7535 9574
0768 1896 3907 5881 7658 9636
0786 2094 4216 6026 7783 9656
0953 2204 4395 6124 7896 9688
1088 2241 4641 6418 8018 9881
1104 2313 4688 6484 8074 9897
1145 2526 4810 6519 8165 9922
1174 2661 4911 6682 8319
1177 2913 4921 6831 8578

# మద్యం వినియోగంలో అగ్రస్థానంలో తెలంగాణ

## పట్టణాలతో పోలిస్తే గ్రామీణ ప్రాంతాల్లో 3శాతం ఎక్కువ

## రాష్ట్ర బడ్జెట్‌లో మద్యం నుంచే 12 శాతం ఆదాయం

**హైదరాబాద్, నవంబరు 20, ప్రభాతవార్త :** తెలంగాణలో మద్యం ఏరులై పారుతున్నది. డిస్టిలరీలు, బ్రూవరీల కోసం మద్యం ధరలు పెంచబోతున్న నేపథ్యంలో ప్రభుత్వం ధరల నిర్ణయాక కమిటీ వేసింది. ఎక్సైజ్ కమిషనర్ సభ్యుడుగా ఉండే ఈ కమిటీ రాష్ట్రంలో మద్యం విక్రయాలు, వినియోగం మీద ప్రభుత్వానికి నివేదిక సమర్పించింది. ఏపీ, తమిళనాడు, కర్ణాటక, కేరళకు మించి తెలంగాణలో మద్యం విక్రయాలు జరుగుతున్నట్లు ఆ నివేదిక పేర్కొంది. మద్యం వినియోగంతోపాటు దాని విక్రయం ద్వారా తెలంగాణ ప్రభుత్వానికి ఆదాయం భారీగానే సమకూరుతున్నట్లు ఆ కమిటీ నివేదికలో వెల్లడించింది. ఆ కమిటీ నివేదిక ప్రకారం తెలంగాణ జనాభా 3.5 కోట్లు కాగా, ఈ ఏడాది నవంబర్ నాటికి రూ.35,589 కోట్ల మద్యం విక్రయాలు జరిగాయి. ఈ లెక్కన తలసరి మద్యం వినియోగం 9 లీటర్లు, బీర్ల వినియోగం 10.7 లీటర్లుగా ఉంది. ఆంధ్రప్రదేశ్ జనాభా 4.93 కోట్లు కాగా నవంబర్ నాటికి మద్యం ద్వారా రూ.23,804 కోట్ల ఆదాయం సమకూరింది. ఈ రాష్ట్ర తలసరి మద్యంవినియోగం 6.04 లీటర్లు. మరోవైపు, జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే ఇటీవల వెల్లడించిన గణాంకాల్లోనూ మద్యం వినియోగంలో తెలంగాణ అగ్రస్థానంలో ఉన్నట్లు తేలింది. జాతీయ తలసరి మద్యం వినియోగం 5.06 శాతం కాగా, దేశంలో మద్యం తాగే వారి సగటు 9.9 శాతంగా ఉంది. తెలంగాణలో ఇంది 10 శాతం అదనంగా నమోదైంది. రాష్ట్రంలో నిత్యం మద్యం తాగుతున్న వారి సగటు 19 శాతంగా ఉందని జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే వెల్లడించింది.

పట్టణాలతో పోలిస్తే గ్రామీణ ప్రాంతాల్లో మద్యం తాగుతున్న వారి సంఖ్య 3 శాతం ఎక్కువగా ఉన్నట్లు వివరించింది. కొత్తగా మద్యానికి అలవాటుపడుతున్న వారి సంఖ్య పట్టణ ప్రాంతాలలో తగ్గుతుండగా, గ్రామీణ ప్రాంతాలలో భారీగా పెరుగుతుండటంపై ఈ నివేదిక ఆందోళన వ్యక్తం చేసింది. మరోవైపు, మద్యం తాగుతున్న వారిలో అత్యధిక వాటా పేదలదేనంటూ జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే దిగ్భ్రాంతికర విషయం వెల్లడించింది. తెలంగాణలో 43.6 శాతం మంది పురుషులు, 6.7శాతం మంది మహిళలు మద్యం తాగుతున్నట్లు తెలిపింది. పల్లెల్లో మద్యం దుకాణాలు ప్రతీ ఏటా పెరిగిపోతున్నాయనీ, ప్రభుత్వాలు కూడా భారీ ఆదాయం కోసం మద్యం విక్రయాలపైనే ఆధారపడుతున్నాయని ఆ నివేదిక పేర్కొనడం విశేషం.

# హైబ్రిడ్ వాహనాలకు పన్ను రాయితీ యోచన

## వాహన కాలుష్య నియంత్రణకు మరో కీలక నిర్ణయం

**హైదరాబాద్, నవంబరు 20, ప్రభాతవార్త :** తెలంగాణలో వాహన కాలుష్యం నియంత్రణలో భాగంగా కీలక నిర్ణయాలు తీసుకుంటున్న ప్రభుత్వం మరో నిర్ణయం తీసుకోనుంది. ఇప్పటికే ఎలక్ట్రిక్ వాహనాలు కొనుగోలు చేస్తే వాహనదారులకు రోడ్ ట్యాక్స్, రిజిస్ట్రేషన్ చార్జీలపై 100 శాతం మినహాయింపును ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ విధానం రాష్ట్రంలో సోమవారం నుంచి అమలులోకి రాగా రెండేళ్ల పాటు కొనసాగనుంది. అయితే, హైబ్రిడ్ వాహనాల కొనుగోలుపై కూడా రోడ్ ట్యాక్స్, రిజిస్ట్రేషన్‌పై సైతం పన్ను రాయితీ ఇవ్వాలని యోచిస్తున్న రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సూచనప్రాయంగా వెల్లడించారు. బ్యాటరీ, పెట్రోల్ లేదా బ్యాటరీ, డీజిల్ కాంబినేషన్‌లో హైబ్రిడ్ వాహనాలు అందుబాటులో ఉన్నాయనీ, వీటికి రోడ్ ట్యాక్స్, రిజిస్ట్రేషన్ ఫీజులపై 100 శాతం రాయితీ ఇవ్వాలని రవాణా శాఖ యోచిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. తీవ్రమైన వాయు కాలుష్యంతో దేశ రాజధాని ఢిల్లీలో పాఠశాలలను బంద్ చేసే పరిస్థితి నెలకొంది. హైదరాబాద్ మహానగరంతో పాటు తెలంగాణ రాష్ట్రంలో ఢిల్లీ తరహా పరిస్థితి రాకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందనీ, ఈ దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని వెల్లడించారు. రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్ వాహనాల వల్ల వచ్చే కాలుష్యాన్ని తగ్గించాలంటే 15 ఏళ్లు దాటిన వాహనాలను ప్రజలు స్వచ్ఛందంగా స్క్రాప్ చేయాలనీ, కొత్త వాహనాలు కొనేవారు ఎలక్ట్రిక్ వాహనాలు కొనుగోలు చేయలని మంత్రి పొన్నం ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కాగా, ప్రభుత్వం ప్రకటించిన కొత్త ఎలక్ట్రిక్ పాలసీ ద్వారా ఎలక్ట్రిక్ టూ వీలర్స్, ఆటో, ట్రాన్స్‌పోర్ట్ బస్సులకు వంద శాతం రిజిస్ట్రేషన్ ఫీజు నుంచి మినహాయింపు ఉంటుందని చెప్పారు. దీని ద్వారా వినియోగదారులకు ఏడాదికి రూ.లక్ష దాకా ఆదా అవుతుంది. రాష్ట్రంలో ఇప్పటి వరకు 70 వేల ఎలక్ట్రిక్ వాహనాలు రిజిస్ట్రేషన్ కాగా, ఇప్పటి వరకు రోజుకు ప్రతీ వంద వాహనాలలో 5 ఎలక్ట్రిక్ వాహనాలు వస్తున్నట్లు రవాణా శాఖ అధికారులు పేర్కొంటున్నారు. గతంలో ఈవీ వెహికిల్స్‌కు గతంలో 5 వేల వాహనాలకు మాత్రమే ట్యాక్స్ మినహాయింపు ఇచ్చే వారు, అయితే, ఈవీ వాహనాల కొనుగోలును ప్రోత్సహించే లక్ష్యంగా ఎలక్ట్రిక్ వాహనాలు అన్ లిమిటెడ్‌గా తీసుకొవచ్చని స్పష్టం చేశారు.

## బాల కార్మికుల రక్షణకు మహిళా భద్రతా విభాగం స్పెషల్ ఆపరేషన్

# నెల రోజుల్లో 66 మందిని కాపాడిన పోలీసులు

**హైదరాబాద్, నవంబరు 20, ప్రభాతవార్త:** రాష్ట్రంలో బాల కార్మికులను కాపాడేందుకు మహిళా భద్రతా విభాగం పాన్ ఇండియా యాక్షన్ మంత్‌లో భాగంగా గత అ క్టోబర్ నెల 21వ తేదీ నుంచి నవంబరు 20వ తేదీ వరకు చేబట్టిన స్పెషల్ ఆపరేషన్‌లో పలుచోట్ల చిన్నపాటి కంపెనీలు, దుకాణాలు, ఇతరచోట్ల పనిచేస్తున్న 66 మంది బాలలను కాపాడారు. ఈ సందర్భంగా 35 మంది వ్యక్తులు, కంపెనీలపై కేసులు నమోదు చేశారు. బాలలను పనిలో చేర్చుకోవడానికి వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాప్తంగా 37 చోట్ల చైతన్య కార్యక్రమాలను నిర్వహించారు. ఈ ఆపరేషన్‌లో మహిళా భద్రతా విభాగంతో పాటు ఆయా ప్రాంతాల పోలీసు బృందాలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళా భద్రతా విభాగం డిజి శిఖా గోయల్ మాట్లాడుతూ బాలలను పనిలో పెట్టడం చట్ట వ్యతిరేకమని, ఇలా చేసేవారిపై కేసులు నమోదు చేస్తామని తెలిపారు. ఈ ఏ డాది ఆపరేషన్ ముస్కాన్‌లో భాగంగా 819 మంది బాలలను రక్షించి పాఠశాలలో చేర్పించడం జరిగిందని ఆమె తెలిపారు. మొత్తం మీద 1199 బాలలను కాపాడామని ఆమె వెల్లడించారు. వీరి పునరావాసం కోసం వారు పనిచేసిన కంపెనీల నుంచి 54 లక్షల 61 వేల 335 రూపాయలను వసూలుచేసి ఖర్చు చేశామని ఆమె తెలిపారు.

# 'మహా' ఎన్నికల్లో ఓటేసిన తెలంగాణ ఓటర్లు

## తెలంగాణ, మహారాష్ట్ర మధ్య సరిహద్దు వివాదం

## 12 గ్రామాల ప్రజలకు ఇరు రాష్ట్రాల ఓటరు కార్డులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, నవంబరు20:** మహారాష్ట్రలో బుధవారం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ,మహారాష్ట్ర మధ్య వివాదాస్పదంగా ఉన్న 12 గ్రామాల ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మహారాష్ట్రలోని చంద్రాపూర్ జిల్లా రాజురా నియోజకవర్గ పరిధిలో ఏర్పాటున చేసిన పోలింగ్ కేంద్రాల్లో ఓట్లు వేశారు. కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా కెరమెరి మండలంలోని 12 గ్రామాల నరపజలు, రెండు రాష్ట్రాల్లో జరిగే ప్రతి ఎన్నికల్లో ఇరు రాష్ట్రాల వైపు ఓటు హక్కు వినియోగిం చుకుంటున్నారు. ఇక్కడి ఓటర్లకు ఇరు రాష్ట్రాల ఓటరు కార్డులు ఉండటంతో రెండు చోట్ల ఓటు వేస్తున్నారు. గత ఏడాది నవంబర్ 30న జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో అసిఫాబాద్ నియో జకవర్గ పరిధిలో ఓటు హక్కు వినియోగించు కోగా, ఆదిలాబాదన పార్లమెంట్ స్థానంతో పాటు మహారాష్ట్రలో ఎంపీ స్థానానికి జరిగిన ఎన్నిక ల్లోనూ ఓటు వేశారు. బుధవారం మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఓటు వేస్తున్నారు. ఇరు రాష్ట్రాల మధ్య నలుగుతున్న వివాదంతో ఇక్కడి ప్రజలు ఇరు రాష్ట్రాల సంక్షేమ పథకాలతో పాటు రాష్ట్రాల్లో ఓటు హక్కు వినియోగిస్తున్నట్లు సమాచారం.

# నల్లగొండలో మూడు లిఫ్ట్‌లకు రూ.44 కోట్లు మంజూరు

**హైదరాబాద్,నవంబరు 20,ప్రభాతవార్త:** నల్లగొండ జిల్లాలో మూడు లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌లు నిర్మాణంకు 44.05కోట్లు మంజూరు చేస్తూ గవర్నమెంట్ సెక్రటరీ రాహుల్ బొజ్జ ఉత్తర్వులు జారీచేశారు. నల్లగొండ జిల్లా కనగల్ మండలంలోని పొనుగోడు వద్ద 6.835కోట్లతో లిఫ్ట్ నిర్మించడానికి నిధులు కేటాయించారు. 510ఎకరాలకు సాగువసతిఏర్పాటు చేయబోతున్నారు. నర్సింగబట్ల దోమలపల్లి లిఫ్ట్ ఇరిగేషన్ 2484 ఎకరాలకు సాగునీటి వసతి కల్పించేందుకు 16.95కోట్లరూపాయలు నిధులు మంజూరు చేశారు. కాంచనపల్లి బక్కతాయి కుంట లిఫ్ట్ స్కీమ్‌కు 20.22కోట్లు నిధులు మంజూరైనాయి. ఈ లిఫ్ట్ కింద 1237ఎకరాలకు సాగునీరు వసతి ఏర్పాటు అవుతుంది.

మొత్తంగా రూ. 44కోట్లతో 4231 ఎకరాల ఆయకట్టు ఏర్పాటుకు అవకాశం ఉండేలా మూడు లిఫ్ట్‌లు నిర్మాణంచేస్తున్నారు. చీఫ్ ఇంజనీర్ నల్లగొండ ఈ నిర్మాణ బాధ్యతలు చేపట్టాలని సూచించారు.

# నల్లగొండ మెడికల్ కాలేజీలో ర్యాగింగ్ ఘటనపై ఎన్ఎంసి ఆగ్రహం

## వెంటనే పూర్తి నివేదిక ఇవ్వాలని ఆదేశం

**హైదరాబాద్, నవంబరు 20, ప్రభాతవార్త :** నల్గొండ మెడికల్ కాలేజీ హాస్టల్‌లో ర్యాగింగ్ ఘటనపై నేషనల్ మెడికల్ కౌన్సిల్ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ ఘటనపై వెంటనే పూర్తి నివేదిక ఇవ్వాలని ఆదేశించింది. అసలు కాలేజీలో యాంటీ ర్యాగింగ్ కమిటీ ఉందా లేదా అని ప్రశ్నించింది. మీడియాలో వచ్చిన వరుస కథనాల ద్వారా తమకు ఈ విషయం తెలిసిందని పేర్కొంది. మరోవైపు, ర్యాగింగ్ ఘటనలో ఇప్పటికే ఐదుగురు సీనియర్ వైద్య విద్యార్థులను ప్రిన్సిపల్ సస్పెండ్ చేశారు. వారిపై నల్గొండ వన్‌టౌన్ పోలీస్ స్టేషన్లో ఎఫ్ఐఆర్ నమోదైంది. భారత న్యాయ సంహితలోని పలు సెక్షన్ల కింద కేసులు నమోదయ్యాయి.

తెలంగాణ ర్యాగింగ్ యాక్ట్ కింద ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. కాగా, ఈ ఘటనపై మెడికల్ కౌన్సిల్ జోక్యం చేసుకో వడంతో యాంటీ ర్యాగింగ్ కమిటీ ఏర్పాటు చేశారు. కమిటీ ఆధ్వర్యంలో ర్యాగింగ్‌పై అవగాహన సదస్సు నిర్వహిస్తున్నారు.

కేరళకు చెందిన జూనియర్ విద్యార్థులను కొద్ది రోజుల క్రితం సీనియర్ విద్యార్థులు ర్యాగింగ్ పేరుతో వేధింపులకు గురి చేశారు. దీంతో బాధిత విద్యార్థులు ఈనెల 12న కళాశాల ప్రిన్సిపాల్‌కు ఫిర్యాదు చేశారు.

# సిఎం రేవంత్‌రెడ్డి పతనం కొడంగల్ నుంచి ప్రారంభిస్తా

## భారీ పోలీసు బందోబస్తు మధ్య కొడంగల్ కోర్టుకు మాజీ ఎమ్మెల్యే పట్నం



కొడంగల్ కోర్టుకు హాజరైన మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి

**కొడంగల్,నవంబరు 20ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పతనం కొడంగల్ నుంచే ప్రారంబిస్తానని మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి అన్నారు. రాష్ట్రంలోనే సంచలనం రేకెత్తించిన వికారాబాద్ జిల్లా దుద్యాల మండలంలో ఈనెల 11న జరిగిన లగచర్ల దాడి కేసులో చర్లపల్లి జైలులో ఉన్న ఆయనను బుధవారం భారీ పోలీసు బందోబస్తు మధ్య కొడంగల్ కోర్టుకు తీసుకు వచ్చారు. మాజీ ఎమ్మెల్యేను కస్టడీకి ఇవ్వాలని కోరుతూ పోలీసులు కొడంగల్ కోర్టులో పిటిషన్ వేయగా కస్టడీ పిటిషన్‌ను ఈనెల 22కు వాయిదా వేశారు. మాజీ ఎమ్మెల్యే తరపున వాదించేందుకు న్యాయవాదులు బృంధం వచ్చింది. కొడంగల్ కోర్టులో వాదనల అనంతరం చర్లపల్లి జైలుకు వెళ్లే ముందు కోర్టు ఆవరణలో పట్నం నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ సీఎం పతనం కొడంగల్ నుంచి ప్రారంబిస్తానని, రైతులకు మద్దుతు ఇస్తే అక్రమ కేసులు పెట్టి అరెస్టు చేయిస్తావా అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. రేవంత్‌రెడ్డి, పోలీసులు, ఇంటలిజెన్స్ వైఫల్యం వల్ల దాడి జరిగిందని, ఆ దాడిని డైవర్షన్ చేయ డానికి నాపై అక్రమ కేసులు పెట్టడం కుట్రలో భాగమేనన్నారు. న్యాయస్దానంపై తనకు గౌరవం, నమ్మకం ఉందని, నిర్దోషిగా తిరిగి ఆస్తానని అన్న విడియో వైరల్‌గా మారింది. కాగా మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి వస్తున్నారని సమాచారం తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో కోర్టు వద్దకు చేరుకొని నరేం దర్‌రెడ్డిని వెంటనే విడుదల చేయాలని నినాదాలు చేశారు.

**హైకోర్టులో ముగిసిన వాదనలుః మాజీ ఎమ్మెల్యే అరెస్టు తీరును తప్పుపట్టిన న్యాయస్దానం**

ఇదిలావుండగా లగచర్ల దాడి కేసులో ప్రధాన నిందితుడు మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి దాఖలు చేసిన రిమాండ్ అర్డర్ క్వాష్ పిటిషన్‌పై తీర్పును హైకోర్టు రిజర్వ్ చేసింది. ఇవాళ వాదనల సందర్భంగా పట్నం అరెస్టు విధానాన్ని కోర్టు తప్పు పట్టింది. కేబీఆర్ పార్క్ వద్ద వాకింగ్‌కు వెళ్లినప్పుడు ఎందుకు అరెస్టు చేశారని నిలదీసింది. మాజీ ఎమ్మెల్యేను ఓ ఉగ్రవాది మాదిరిగా ఎందుకు అరెస్టు చేయాల్సి వచ్చిందని, ఆయన పరారీలో ఉన్నారా అని పబ్లిక్ ప్రాసిక్యూటర్‌ను న్యాయస్దానం ప్రశ్నించింది. అరెస్టు విషయంలో సుప్రీంకోర్టు నిబంధనలు పాటించలేదని వ్యాఖ్యానించింది. కాగా దాఆడికి గురైన అధికారుల గాయాల విషయంలో సరిగ్గా నివేదించలేదని, తీవ్ర గాయాలైనట్లు రిపోర్టు ఇచ్చి.. చిన్న గాయాలైనట్లు రాశారనిహైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. నరేందర్‌రెడ్డి పాత్రపై నమోదు చేసిన వాంగ్మూలం ఇవ్వాలని పీపీని ఆదేశించింది. ఈ సందర్భంగా వాదనలు వినిపిం చిన పీపీ ఈ దశలో పిటిషన్‌ను అనుమతిస్తే దర్యాప్తుపై ప్రభావం చూపుతుందని, రిమాండ్ అర్డర్‌ను క్వాష్ చేయాలన్న పిటిషన్‌ను కొట్టివే యాలని కోర్టును కోరారు. వాదనలు ముగియడంతో తీ ర్పును కోర్టు రిజర్వ్ చేసింది.

# మాగనూర్ ఘటనపై సీఎం రేవంత్ సీరియస్: వెంటనే విచారణ జరిపి నివేదికను అందజేయాలని ఆదేశం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, నవంబరు20:** నారాయణపేట జిల్లాలోని మాగనూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనం వికటించి విద్యార్థులు అస్వస్థతకు గురైన ఘటనపై ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధ్యులెవరైనా సరే వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ను ఆదేశించారు. నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లు తేలితే సంబంధిత అధికారులను సస్పెండ్ చేయాలని కలెక్టరును ఆదేశించారు. ఈ సంఘటనలో అస్వస్థతకు గురైన విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. బాధిత విద్యార్థులకు వెంటనే మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ సంఘటనకు దారి తీసిన కారణాలపై వెంటనే విచారణ జరిపి, తనకు నివేదికను అందజేయాలని సీఎంవో అధికారులను సీఎం ఆదేశించారు. ఇలాంటి సంఘ టనలు పునరావృతం కాకూడదని ముఖ్యమంత్రి హెచ్చరించారు. వెంటనే అన్ని జిల్లాల కలెక్టర్లను అప్రమత్తం చేశారు.

విద్యార్థులకు పౌష్టికాహారం అందించే విషయంలో రాజీ పడేది లేదని, ఎక్కడైనా ఇలాంటి ఘటనలు జరిగితే బాధ్యులపై కఠినంగా వ్యవహరిస్తామని ముఖ్య మంత్రి స్పష్టం చేశారు. నారాయణపేట జిల్లాలోని మాగనూరు హైస్కూల్లో మధ్యాహ్న భోజనం వికటించి విద్యార్థులు అస్వస్థతకు గురైన ఘటనపై సిఎం ఆరా తీశారు.

ఈ సంఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను తెలుసుకోవాలని, కారణాలేమిటో దర్యాప్తు చేసి బాధ్యులెవరో నివేదిక సమర్పించాలని జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు.

# నేడు పిసిఘోష్ హైదరాబాద్‌కు రాక

## సోమవారం నుంచి ఐఎఎస్‌ల క్రాస్ ఎగ్జామినేషన్?!

**హైదరాబాద్,నవంబరు16,ప్రభాతవార్త:** కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్‌లో భాగమైన మేడిగడ్డ కుంగుబాటుపై విచారణ జరుపుతున్న జస్టిస్ పిసిఘోష్ గురువారం సాయంత్రం హైదరాబాద్‌కు చేరుకుంటారు. సోమవారం నుంచి పిసిఘోష్ క్రాస్ ఎగ్జామినేషన్ చేపట్టే అవశకాం ఉంది. జస్టిస్ పిసిఘోష్ కమిషన్ గడువు అక్టోబరు 30తో ముగిసిపోగా తెలంగాణ ప్రభుత్వం మళ్ళీ కాలపరిమితి 13వతేదిన పొడగిస్తూ ఉత్తర్వులు జారీచేసింది. నీటిపారుదలశాఖ రిటైర్డు ఇఎన్‌సి మరుళీధర్‌రావు, నల్లవెంకటేశ్వర్లు, బి.నాగేందర్‌రావులతో పాటు కీలకమైన ఇంజనీరింగ్ అధికారులను ఇప్పటికే రెండు విడుతలుగా క్రాస్ ఎగ్జామినేషన్‌ను చేశారు. శుక్ర,శని వారాల్లో క్రాస్ ఎగ్జామినేషన్ చేసేందుకు ఇప్పటికైతే షెడ్యూల్ ఇదమిద్దంగా ఖరారుచేయలేదని తెలిసింది. బహుశా సోమవారం నుంచి ఐఎఎస్‌ల విచారణ ఉండే అవకాశం ఉందని సిబ్బంది మాత్రం సన్నద్దమవుతున్నారు. ఐఎఎస్, రిటైర్డు ఐఎఎస్ అధికారులను క్రాస్ ఎగ్జామినేషన్ చేసే అవకాశం ఉందని తెలిసింది. నీటిపారుదల శాఖ ప్రధాన కార్యదర్శులుగా పనిచేసి రిటైర్డు అయిన ఎస్‌కె జోషి,రజత్‌కుమార్, ఇంచార్జీ కార్యదర్శిగా వ్యవహరించిన సోమేష్‌కుమార్, వికాస్‌రాజ్ గత ప్రభుత్వ కాలంలో సిఎం కార్యదర్శిగా వ్యవహరించిన స్మితసబర్వాల్ ఫైనాన్స్ కార్యదర్శి రామకృష్ణారావు వంటి కీలకమైన అధికారులను ప్రశ్నించే అవకాశం ఉంది. ఇప్పటికే వీరికి గతంలో సమన్లు జారీచేసి విచారణచేసింది. మౌఖికంగా వీరు చెప్పిన సమాధానాలు కూడా అఫిడవిట్స్‌రూపంలో ఇచ్చారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో కీలక నిర్ణయాలు తీసుకున్న ఆనాటి ముఖ్యమంత్రి కెసిఆర్, తొలి నీటిపారుదలశాఖ మంత్రి హరీష్‌రావులు జస్టిస్ పిసిఘోష్ ముందు డిసెంబర్ రెండు,మూడు వారాల్లో హాజరుకావొచ్చని నీటిపారుదలశాఖలో చర్చించుకుంటున్నారు. మాజీ సిఎం, మాజీ నీటిపారదులశాఖ మంత్రిని విచారించడానికి ముందుగా ఐఎఎస్ అధికారులను క్రాస్ ఎగ్జామినేషన్ చేస్తారని భావిస్తున్నారు. ఇది పూర్తి కావడానికి కనీసం పదిరోజులు పట్టవచ్చని ఇప్పటి వరకు విచారణ సరళిలో పాల్గొంటున్నా నీటిపారుదలశాఖ నిపుణనులు అంచనవేస్తున్నారు. మాజీ సిఎం కెసిఆర్ హరీష్‌రావులతో పాటు మరికొంత మంది ప్రజాప్రతినిధులను కూడా విచారించవచ్చని అధికారవర్గాలు తెలిపాయి. వచ్చేనెలలో వారికి కమీషన్ నుంచి నోటిసులు అందే అవకాశం ఉందని సమాచారం. ఇదిలా ఉంటే డిసెంబర్ నాటికి ఘోష్ కమీషన్ నివేదిక సిద్ధం చేయడం సాధ్యం కాకపోవచ్చని చర్చకూడా జరుగుతోంది. పూర్తి విచారణ సమగ్రంగా జరుగాలంటే మరో వందరోజులు సమయం పడుతుందని విచారణ సరళి చూస్తున్నవారు అభిప్రాయపడుతున్నారు.

# 90,56,383 నివాసాలలో సమగ్ర ఇంటింటి సర్వే పూర్తి



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,నవంబరు20:** ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్యా, ఉద్యోగ, రాజకీయ, కులగణన రాష్ట్రంలో ముమ్మరంగా కొనసాగుతుంది నేటివరకు 90,56,383, నివాసాలలో సర్వే పూర్తి అయింది. ఈ సమగ్ర ఇంటింటి సర్వే లో మొత్తం 1,16,14, 349 నివాసాలలో కాగానే,ఇందులొ నేటివరకు 90.56,383 లక్షలలో నివాసాలను సర్వే పూర్తించేసి 78 శాతం లక్ష్యం పూర్తిచేశారు. నేటి వరకు రాష్ట్రంలో ములుగు జిల్లా అత్యధికంగా 97.552 నివాసాలు సర్వే చేయాల్సి ఉండగా లక్ష్యంను మించి 98,080 నివాసాలను సర్వే చేసి 100.5 శాతం సాదించి మొదటి స్థానంలో నిలిచింది, జనగాం జిల్లా 99.9 శాతం,పూర్తిచేసి 2వస్థానం లో నిలిచింది నల్లగొండ 97.7శాతంతో 3వ స్థానంలో వుంది. అదేవింధగా కామాండ్డి 93.3 శాతం, మంచిర్యాల 93.2శాతం, యాదాద్రి భువనగిరి 92.3శాతం,నిజామబాద్ 91శాతం రాజన్న సిరిసిల్ల 90.9 శాతం జగిత్యాల 90.6శాతం 9 జిల్లాలో కుడా 90 శాతం పైగా సర్వేపూర్తి అయింది. జి.హెచ్.ఎంసీ పరిధి లో కూడ సర్వే ప్రక్రియ ఊపు అందుకుంది జిహెచ్ ఎంసీ పరిధి లో 25,05,517 నివాసాలు సర్వే చేయల్సి వుండగా నేటి వరకు 13,91,817 నివాసాలలో సర్వే పూర్తిచేసి 55.6 శాతం సాధించింది. ఈ సర్వేకు ప్రజల నుండి మంచి స్పందన ఉందని అధికారులు వివరించారు. 52,493 గ్రామీణ, 40,901 అర్బన్ బ్లాకులుగా మొత్తం 92,901బ్లాకులుగా విభజించి సమగ్ర ఇంటింటి కుటుంబసర్వే జరుగుతోంది. ఈ సర్వే సకాలంలో పూర్తి చేసేవిధంగా జిల్లా ఇన్ చార్జ్ అధికారులు కలెక్టర్లు ఎప్పటిప్పుడు సమిక్షించి తగిన చర్యలు తీసుకుంటున్నారు.

# ముగిసిన టెట్-2 దరఖాస్తు గడువు


## బుధవారం రాత్రి 8 గంటల వరకు 2,48,174 దరఖాస్తులు

## గడువు పెంచాలంటున్న నిరుద్యోగులు

**హైదరాబాద్, నవంబరు 20, ప్రభాతవార్తః** ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్)-2024-2కి దరఖాస్తు గడువు బుధవారంతో ముగిసింది. బుధవారం అర్ధరాత్రి 12 గంటల వరకు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఉండగా.. రాత్రి 8 గంటల వరకు 2,48,174 దరఖాస్తులు వచ్చినట్టు టెట్ అధికారులు తెలిపారు. టీజీ టెట్-2024-2కి వచ్చిన దరఖాస్తుల్లో పేపర్-1కి 71,655 దరఖాస్తులు రాగా పేపర్-2కి 1,55,971 దరఖాస్తులు వచ్చాయి. ఇక రెండింటికి కలిపి 20,546 దరఖాస్తులు వచ్చాయి. టెట్-2కి దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకి ఈ నెల 16 నుంచే ఎడిట్ ఆప్షన్‌కి అవకాశం కల్పించగా ఈ నెల 22 వరకు దరఖాస్తుల్లో దొర్లిన తప్పులను సరిచేసుకోవడానికి ఎడిట్ ఆప్షన్ సౌకర్యం కల్పించారు. బుధవారంతో టెట్-2 దరఖాస్తు గడువు ముగిసిన నేపథ్యంలో మరో రెండు, మూడు రోజులు గడువును పెంచాలని నిరుద్యోగులు కోరుతున్నారు. మొన్నటి వరకు గ్రూప్-3 పరీక్షల కోసం ప్రిపేర్ అయిన నిరుద్యోగులు ఈ నెల 17, 18 తేదిల్లో పరీక్షలకి హాజరయ్యారు. కావున మరో రెండు మూడు రోజులు గడువు పెంచాలని నిరుద్యోగులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# రాజన్నను దర్శించుకున్న సిఎం రేవంత్ రెడ్డి

**వేములవాడ, ప్రభాతవార్త:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని బుధవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రులు దర్శించుకున్నారు. హైదరాబాద్ నుంచి ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా బుధవారం ఉదయం 11.03 నిమిషాలకు వేములవాడ రాజన్న గుడి చెరువులో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్దకు సిఎం చేరుకున్నారు. వేములవాడకు చేరుకున్న ముఖ్యమంత్రికి, మంత్రులకు స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ అఖిల్ మహాజన్, ఇతర అధికారులు పుష్పగుచ్ఛం అందించి ఘన స్వాగతం పలికారు. హెలిప్యాడ్ నుంచి ప్రత్యేక కాన్వాయ్‌లో ఆలయంలోని ఎన్టీఆర్ అతిథి గృహానికి ముఖ్యమంత్రి చేరుకున్నారు. ఆలయ కార్యనిర్వహణ అధికారి కార్యాలయం ముందు 11.09 నిమిషాలకు పోలీసులచే గౌరవ వందనం స్వీకరించారు. రాజన్న ఆలయంలో 127 కోట్లతో చేపట్టబోయే అభివృద్ధి పనులకు సిఎం, మంత్రులు భూమి పూజ చేశారు. ఆలయంలోకి చేరుకున్న ముఖ్యమంత్రి, మంత్రులకు ఆలయ అధికారులు, అర్చకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. స్వామివారికి ముఖ్యమంత్రి కోడె మొక్కులు చెల్లించుకొని గర్భాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. దర్శనం అనంతరం కల్యాణ మండపంలో ముఖ్య మంత్రి, మంత్రులకు వేదోక్త



ఆశీర్వచనం చేసి, స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు కొండ సురేఖ, పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మహిళా కమిషన్ చైర్ పర్సన్ నేరెళ్ల శారద, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు.

**NMDC Limited**
(A Government of India Enterprise)
Regd. Office: 10 - 3 - 311 / A, Khanij Bhavan, Castle Hills, Masab Tank, Hyderabad, Telangana - 500028, India. Email: ims@nmdc.co.in, Website: www.nmdc.co.in, Phone: 040-23538723, Fax: 040-23538759 CIN: L13100TG1958GOI001674

**NOTICE OF EXTRA-ORDINARY GENERAL MEETING**

Notice is hereby given that an Extra-Ordinary General Meeting **("EGM")** of the Members of NMDC Limited ('the Company'), will be held on **Thursday, 12th December 2024, at 11.30 AM (IST) through Video Conferencing ("VC")/ Other Audio-Visual Means ("OAVM")** deemed to be conducted at the Registered Office of the Company, to transact the businesses as set out in the Notice of the said meeting, as summarised hereunder:

Resolution No. 1: Appointment of Shri Subodh Kumar Singh (DIN: 01863607) as Government Director on the Board.

Resolution No. 2: Approval for increase in Authorised Share Capital and consequent alteration of capital clause of Memorandum & Articles of Association of the Company.

Resolution No. 3: Approval for issue of Bonus Shares to the Shareholders of the Company.

Resolution No. 4: Appointment of Shri Joydeep Dasgupta (DIN: 10837095) as Director (Production) on the Board.

In compliance of the MCA and SEBI circular(s), the Company has sent the Notice of EGM on 19th November 2024 through electronic mode only, to the members whose email IDs are registered with the Depositories/Aarthi Consultants Private Limited (R&TA of the Company). Notice is also available on the Company's website at **www.nmdc.co.in** and the website of the Stock Exchanges at www.bseindia.com; **www.nseindia.com** and on the website of National Securities Depository limited (agency for providing the Remote e-Voting facility), i.e. **www.evoting.nsdl.com**.

Pursuant to Regulation 44 of SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations 2015, as amended, read with Section 108 of the Companies Act, 2013 and the relevant rules, the Company has availed the services of National Securities Depository Limited (NSDL) to facilitate eligible members to exercise their right to vote by remote e-voting and e-voting at EGM, in respect of all the items to be transacted at EGM. The detailed process of remote e-voting and e-voting at EGM is available in the notice of the meeting. Any person, whose name appears in the register of Members/ Beneficial Owners maintained by the Depositories on the **Cut-off Date i.e. Thursday, 5th December 2024**, shall be entitled to vote through remote e-voting or e-voting in EGM.

| | |
|---|---|
| **Date and time of commencement of remote e-voting** | Monday, 9th December 2024, from 9:00 A.M. (IST) |
| **Date and time of end of remote e-voting** | Wednesday, 11th December 2024, up to 5:00 P.M. (IST) |

The remote e-voting module shall be disabled by NSDL for voting thereafter. The results of voting would be declared within the stipulated time as mentioned under the relevant laws and will also be posted on the Company's Website.

Members may note that:

a. The manner of remote e-voting and e-voting at the EGM by members holding shares in dematerialized mode, physical mode and for members who have not registered their email addresses is provided in the Notice of the EGM.

b. The facility of voting would also be made available during the EGM to those members present in the EGM through VC/OAVM facility, who have not cast their vote on the resolution through remote e-voting and are otherwise not barred from doing so.

c. The members who have casted their vote by remote e-voting prior to the EGM may attend the EGM but shall not be entitled to cast their vote again.

d. Any person, who acquires shares of the company and becomes member of the Company after dispatch of Notice and holds shares as on cut-off date i.e. Thursday, 5th December 2024, may obtain the User ID and Password by sending a request to **evoting@nsdl.co.in**. However, if the member is already registered with NSDL for remote e-voting, then existing user ID and password can be used for casting the vote.

Members are requested to refer to the instructions for remote e-voting as mentioned in the EGM Notice. In case of any queries/grievances regarding attending of EGM & e-Voting, kindly refer the Frequently Asked Questions (FAQs) for Shareholders and e-voting user manual for Shareholders available at the download section of **www.evoting.nsdl.com** or call on toll free nos.: 1800 1020 990 & 1800 22 44 30 or call at 022 - 4886 7000 or send a request to NSDL at **evoting@nsdl.co.in**.

For other queries/grievance, members may contact Shri G. Jagan Mohan, CEO of Aarthi Consultants Private Limited (R&TA) at 1-2-285, Domalguda, Hyderabad, Telangana, 500029 at Tel: 040 - 27638111, 27634445, 27642217 Email IDs: **info@aarthiconsultants.com / aarthiconsultants@gmail.com**.

Shri Brajesh Agrawal (Membership No. FCS: 5771) of M/s B. R. Agrawal & Associates & Co., Company Secretaries, has been appointed as the Scrutinizer to scrutinize the remote e-voting process and voting during EGM in a fair and transparent manner.

Members who would like to ask questions on the items of business being considered at this EGM, may register themselves as a Speaker by sending their request from 5th December 2024 (9.00 a.m. IST) to 8th December 2024 (5.00 p.m. IST) mentioning their name, DP ID and Client ID /folio number, email id, mobile number at: **cs@nmdc.co.in.** The Company reserves the right to restrict the number of questions and speakers depending on the availability of time for the EGM.

Members who have not registered their email ids / bank details so far, or want to update their email ids / bank details, are requested to register/change the same with their Depository Participant (in case holding shares in dematerialized mode) and with R&TA of the company (in case holding shares in physical mode), so as to receive all communication electronically, and to avail electronic credit facility i.e. direct credit of dividend amount(s) in the bank account.

***Note: Members are advised to claim their unpaid / unclaimed dividend amounts, if any, by sending a request to Aarthi Consultants Private Limited (R&TA) at Email IDs: info@aarthiconsultants.com / aarthiconsultants@gmail.com.***

**For NMDC Limited**

**Sd/-**
**(Pravin Shekhar)**
**Company Secretary**

**Place: Hyderabad**
**Date : 19th November, 2024**

వార్త

మానవాళిని నాశనం చేసే మహా ప్రళయం యుద్ధం, అది మతాన్ని, రాజ్యాన్ని, కుటుంబాలను నాశనం చేస్తుంది. అంతకంటే ఏ కీడయినా మేలే!

-మార్టిన్ లూథర్

# ఈ మోసాలు ఇంకెన్నాళ్లు?

కుల,మత, వర్గాలు, లింగ భేదాలు లేకుండా అందరికి సమానంగా వర్తించేవిధంగా శాసనాలతో మన పెద్దలు రాజ్యాంగాన్ని రూపొందించారు. అవి నిస్పక్షపాతంగా అమలు చేస్తారని మన రాజ్యాంగ నిర్మాతలు భావించారు. కానీ అవి అమలు చేయాల్సి న కొందరు అధికారులు రాజకీయ ఒత్తిడిలకు లొంగో, లేక దక్షిణల ప్రలోభాల్లోపడి చట్టాలను తమకు అనుకూలంగా మలుచుకుంటారని నాటి రాజ్యాంగ నిర్మాతలు ఊహించలేకపోయారేమో. ఫలితంగా కొందరుకరుడు కట్టిన నేరస్తులు చట్టంనుంచి తప్పించుకోగలుగుతున్నారు. అన్నింటికంటే మించి ప్రజలను వంచించి కోట్లాది రూపాయలు దోచుకుంటున్న వైట్‌కాలర్ నేరస్తులుఎలాంటి ఇబ్బందులు లేకుండా బయటపడగలుగుతున్నారు. సమర్థవంతంగా దర్యాప్తు జరిపి పటిష్టంగా రికార్డులు తయారు చేసి అవసరమైన సాక్ష్యాలను కోర్టుముందు నిలబెట్టి రుజువు చేయడంలో సంబంధిత అధికారులు ఘోరంగా విఫలమవుతున్నారు. కొన్నిసార్లు పరిస్థితుల ప్రభావం వల్ల దర్యాప్తు సక్రమంగా జరగకపోతే, మరికొన్ని సందర్భాల్లో ఆశ్చర్యకరంగా అధికారులే కేసులు వీగిపోయే విధంగా రికార్డులు తయారుచేస్తున్నారు. ఇంకొన్ని సందర్భాల్లో అధికారులు సకల అవస్థలుపడి కోర్టులముందుకు రుజువులకు సర్వం సిద్ధం చేసినప్పుడు పాలకులే ఏకంగా మోకాలొడ్డుతున్నారు. ఇలాంటి సందర్భాల్లో సమర్థవంతంగా దర్యాప్తు చేసే అధికారుల్లో నిరాశనిస్పృహ పెంచుతున్నది. దీనికితోడు ఏనాడో తయారు చేసిన చట్టాలు, నిబంధనల్లో ఉన్న లొసుగులను నేరస్తులు ఉపయోగించుకోగలుగుతున్నారు. అందుకే ఆనాటి పరిస్థితులకు అనుగుణంగా తయారు చేసిన సిఆర్పీసిని, ఐపిసిని మార్చాలనే పోలీసుల వాదన కూడా సమంజసమే. కానీ ఉన్న నిబంధనలను, చట్టాలను ఏమేరకు నిస్పక్షపాతంగా త్రికరణశుద్ధిగా అమలు చేస్తున్నారనేదే ప్రశ్న. ధనిక, పేద అని తేడా లేకుండా ఎంతవరకు చిత్తశుద్ధితో వ్యవహరించగలుగుతున్నారనేదే ముఖ్యం. ఏ అండలేని నిరుపేదలుపోలీసు స్టేషన్‌కు వస్తే ఎలా వ్యవహరిస్తారో ప్రత్యేకంగా చర్చించాల్సి న అవసరం లేదు. కిందిస్థాయిలో పోలీసుల ప్రవర్తనలో మార్పులు తీసుకురావాలని గత రెండు,మూడు దశాబ్దాలుగా ప్రయత్నాలు జరుగుతూనే ఉన్నాయి. కొంత మేరకు ఫలితం కన్పిస్తున్నా ఆశించిన స్థాయిలో జరగలేదనే చెప్పొచ్చు. ఇందుకు కిందిస్థాయిలో అధికారులను నిందించేకంటే ఉన్నతస్థాయిలో ఉన్న అధికారుల్లోకొందరు రాజకీయ నాయకుల ఒత్తిడులకు తలొగ్గడం వల్లనే ఈ పరిస్థితులు ఏర్పడుతున్నాయనే ఆరోపణలను తోసిపుచ్చలేం. అందుకే అధికశాతం కేసులు న్యాయస్థానాల్లో వీగిపోవడానికి ఇలాంటి కారణాలు ఎన్నో ఉన్నాయి. ఫలితంగా నేరస్తుల్లో భయభక్తులు రానురాను తగ్గిపోతున్నాయి. దేశంలో తెలుగురాష్ట్రాల్లో అనేక బోగస్ ఫైనాన్స్‌కంపెనీలు పెట్టి లక్షలాది కుటుంబాల కష్టార్జితాన్ని కొల్లగొట్టి బోర్డులు తిప్పేస్తే జీవితకాలం పాటు సంపాదించుకున్న డబ్బు పోగొట్టుకొని న్యాయం చేసేవారు లేక బాధితుల వేదన అరణ్యరోదనగా మారి ఎందరో ఆత్మహత్యలుకూడా చేసుకున్నారు. ఇలాంటి ఆత్మహత్యలు ఇటీవల కాలంలో పెరిగిపోవడం ఆందోళన కలిగించేఅంశం.తెలుగు రాష్ట్రాల్లోనే గత దశాబ్దకాలంలో ఇరవైఐదు వేలకోట్ల రూపాయలకు పైగా ప్రజలను మోసంచేసి దోచుకున్నట్లు అధికారవర్గాలే వెల్లడిస్తున్నాయి. ఇందులో రికవరీ ఎలాఉన్నా నిందితుల్లో పదిశాతం మందిపై కూడా నిర్దిష్టమైన చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. మరొకపక్క మోసపోయినవారుబాధితుల సంఘాలంటూ ఏర్పడిధర్నాలు, రాస్తారోకోలు, తదితర ఆందోళన కార్యక్రమాలు చేపడుతున్నారు.ఇందులో కొందరు డబ్బు తిరిగిరాదనే నిరాశ నిస్పృహలతో బలవన్మరణాలకు కూడా పాల్పడుతున్నారు.తాజాగా తెలుగు రాష్ట్రాల్లోనే కాదు పొరుగునున్న తమిళనాడు, కర్ణాటకరాష్ట్రాల్లో గాడిద పాలతో సరికొత్త మోసానికి తెగించారు.వందలాది రైతులవద్ద నుంచి గాడిదల పేరుతో భారీఎత్తున డబ్బులు వసూలు చేశారు. గాడిదపాలు లీటరుకు పదహారువందల రూపాయల చొప్పున చెల్లిస్తామని ఒప్పందం చేసుకొని కొన్ని నెలలపాటు ఆ మేరకు చెల్లించారు. దీంతో ఒకరిని చూసి ఒకరు పోటీపడి గాడిదలను వారివద్దనే కొనుగోలు చేసి పాల విక్రయాలకు సిద్ధమయ్యారు. గత నెల రోజులుగా డబ్బులు ఇవ్వకపోవడం, చెక్కులిచ్చినా బౌన్స్‌కావడంతో అనుమానం వచ్చి కొందరు రైతులు నిర్వాహకులను నిలదీశారు. దీంతో తమ దగా బయటపడుతుందని నలుగురు నిర్వాహకులు అదృశ్యమయ్యారు. పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసినా పెద్దగా పట్టించుకోవడం లేదని బాధితులు హైదరాబాద్‌లో విలేకరుల సమావేశం పెట్టి వాపోయారు. దాదాపు వంద కోట్ల రూపాయలకుపైగా తమను ఈ గాడిదపాలు పేరుతో దగా చేశారని బోరుమంటున్నారు. ఇక ఉద్యోగాలు ఇప్పిస్తామని, నిరుద్యోగులను దగాచేసే కంపెనీలు ఎప్పటికప్పుడు పుట్టుకువస్తున్నాయి.వారివద్దనుండి డిపాజిట్ పేరుతో లక్షలాది రూపాయలు వసూలు చేసుకోవడం, మూడు,నాలుగు నెలలపాటు జీతాలు ఇచ్చి ఆ తర్వాత బోర్డు తిప్పేస్తున్నారు. ఏదోరకంగా డబ్బు సంపాదించగలిగితే తమను ఎవరూ ఏమీ చేయలేరనే భావన ఈ మోసగాళ్లల్లో రోజురోజుకు పెరుగుతున్నది. అందుకే ఒకరిని చూసి ఒకరు పోటీపడి ప్రజలను మోసంచేస్తున్నారు. ఇక రియల్ఎస్టేట్ వ్యాపారంలో మోసంచేస్తున్న వారెందరో ఉన్నారు. ఒకే ప్లాట్‌ను ఇద్దరు, లేదా ముగ్గురికి అమ్ముతున్నారు. ఈ మోసాలు నిరాటంకంగా జరుగుతున్నాయి.వీటికి అడ్డుకట్ట వేయాల్సి న అవసరంఉంది. ఏమైనా చట్టం అందరికి సమానమే నన్న మాటలు చెప్పడంకాదు.ఆచరణలోచూపాలి. అప్పుడే పాలకులు చెప్పే మాటలకు అర్థం పరమార్థం ఉంటుంది.

మానవ మేధ స్వేచ్ఛగా ఉన్నప్పుడే సమాజ సంక్షేమానికి నిజమైన భద్రత లభిస్తుంది.



లాస్కీ

నోరు తెరిచి శుంఠగా నిర్ధారించబడే కన్నా, నోరు మూసుకొని ఇతను శుంఠనేమో అన్న భావన ఇతరులకు కలిగించడం కొన్ని సమయాలలో మిన్న.



జేమ్స్ సిన్‌క్లేర్

## ప్రజావాక్కు



### బిజెపి వైఖరి మారాలి

మనదేశంలో హిందువుల సంఖ్య ఎక్కువ. వారు వేసే ఓట్లతోనే ఏపార్టీ అయినా అధికారంలోకి రాగలుగుతుంది. ఇవి తెలిసే బిజెపి నాయకులు హిందువులను మచ్చిక చేసుకుంటూ తాము మాత్రమే హిందువులమని చెప్పుకుంటూ తమకు గిట్టని వారిని హిందు వ్యతిరేకులుగా ప్రచారం చేస్తున్నారు. ఈ విధంగా మతాన్ని ప్రజల సెంటిమెంటునిఉపయోగించుకునిఎన్నికలలో లబ్ధిపొందుతున్నారు. విభజించు, పాలించు సూత్రాన్ని పాటిస్తూ ప్రజలను రెచ్చగొడుతూ ప్రసంగాలు చేస్తున్నారు. వీరి మూలంగానే కొన్ని రాష్ట్రాలలో అల్లర్లు, అలజడులు జరుగుతూ శాంతి భద్రతలు క్షీణిస్తున్నాయి. ఇలాంటి ప్రచారంతో ప్రజలను ఎంతకాలం మభ్యపెట్టగలరు?

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### పెచ్చుమీరుతున్న ఉగ్రవాదం

ఉగ్రవాదం పెచ్చు మీరు తున్నప్పుడు మనుషులు రాక్షసులుగా మారతారు. అప్పుడు మానవ సంబంధాలు కూడా అడ్డురావు.గత నాలుగేళ్ళుగా మణిపూర్‌లో మారణహోమానికి అడ్డుఆపు లేకుండా పోతోంది. కుకీ మిలిటెంట్లు ఓ రెండేళ్ల పసిబాలునితో సహా ఆరుగురిని అపహరించి అతి దారుణంగా చంపివేశారు. బాలుడి తలను చేతులను అతి కిరాతకంగా నరికి వేశారు. ఇన్నేళ్ల నుండి ఇంత ఘోరాలు జరుగుతున్నా ప్రధాని మోడి మణిపూర్‌వైపు కన్నెత్తిచూడకపోవడం అనేక విమర్శలకు తావిస్తున్నది. పోనీ అక్కడ సంభవిస్తున్న అరాచక పరిణామాలను నివారించగలిగారా అంటే అదీలేదు.ఇప్పుడయినా ప్రధాని ఆ రాష్ట్రానికోసారి వెళ్లిపూర్తి పరిస్థితిని స్వయంగా ఆకళింపు చేసుకుని తిరిగి ఇలాంటి దుశ్చర్యలు జరగకుండాతగినచర్యలు తీసుకోవాలి.

- ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

### చర్యలు తీసుకోవాలి

నాణ్యమైన వైద్యసేవలు అందించడంలో ప్రభుత్వ ఆస్పత్రులు వెనుకబడుతున్నాయి. ఎన్నో పేద, బడుగు, బలహీన కుటుంబాల ఉసురుపోసుకుంటున్నాయి. ప్రభుత్వ ఆస్పత్రుల్లో నాణ్యమైన వైద్యసేవలు అందుబాటులో ఉన్నప్పుడే ఆర్థికంగా నష్టపోకుండా ఉంటారు. ఇక నైనా ప్రభుత్వ ఆస్పత్రుల పనితీరుమెరుగుపర్చాలి. సరైన వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలి.

-మా.శ్రీ.రాజు, పాల్వంచ

### శబ్దకాలుష్యంతో ఇబ్బందులు

బిజీ సెంటర్లలోనే కాక చిన్నచిన్న గల్లీల్లో కూడా మోటారు బైకులు చప్పుడు చేస్తూ చక్కర్లు కొడుతుంటాయి. ఫోర్‌వీలర్స్ వల్ల పొగధ్వని ఎక్కువ. సెల్‌ఫోన్లు అవసరం లేకపోయినా ఉపయోగిస్తున్న వారుఎందరో. తమసమయాన్ని ఇతరుల సమయాన్ని కూడా వృధా చేస్తూ ఎప్పుడు పడితే అప్పుడు ఎక్కడ పడితే అక్కడ ఎవరేం అనుకుంటె మాకేంటి అనుకుంటూ గంటలతరబడి ఛాటింగ్ ఇంట్లో పిల్లలు చదువుకునే సమయం, వృద్ధులు విశ్రాంతి తీసుకుంటున్నప్పుడు ఇలా సంభాషణ చేస్తుంటారు.ఇక పెళ్లిళ్ల, పండుగసీజన్లలో బాండ్ మేళం పాటలతోపాటు టపాసులు బాగా చప్పుడు వచ్చే హైడ్రోజన్ బాంబులు కాల్చడం, ఇక క్రికెట్ మ్యాచ్‌లో ఇండియా గెలిచినా ఎన్నికల్లో ఏదైనా పార్టీకి చెందిన అభ్యర్థులు గెలిచినా పెద్ద సౌండ్‌తో జనాల చెవులు పేలిపోతుంటాయి.

-ఎమ్.ఎస్.శర్మ, హైదరాబాద్

### ఉపాధి అవకాశాలు కల్పించాలి

యువతకు ఉపాధి అవకాశాలు మెండుగా కల్పించాలి. చాలా మంది యువకుల దగ్గరటాలెంట్ ఉండి కూడా ఎలాంటి ఉపాధి అవకాశాలు లేని కారణంగా ఏమి చేయలేక వృధాగా కాలాన్ని గడిపివేస్తున్నారు. కార్పొరేట్ సంస్థలు సైతం యువకులను ఆదుకోవాలి. సాంకేతికంగా విజ్ఞానం ఉన్న వారిని కూడా సముచిత రీతిలో ఆదుకోవాలి. అలాగే ప్రైవేట్ సంస్థలు కూడా యువకులకు ఉపాధి అవకాశాలను కల్పించుటకు చొరవ చూపాలి.యువకులు స్వయంగా అభివృద్ధిచెందడానికి వివిధ బ్యాంకులు కూడా సముచిత రీతిలో రుణాలు మంజూరు చేయాలి.

-షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

### ప్రభుత్వ హాస్టళ్లను సంస్కరించాలి

నిరుపేద విద్యార్థులకు ఉత్తమ విద్యతోపాటు వసతి సౌకర్యం కల్పించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం సంక్షేమ హాస్టళ్లను ఏర్పాటు చేసింది. పాలకుల నిర్లక్ష్యం, అధికారుల పర్యవేక్షణ లోపంతో సంక్షేమ హాస్టళ్ల సమస్యలకు నిలయాలుగా మారాయి. దశాబ్దాల క్రితం నిర్మించిన భవనాల్లోనే నేటికీ వసతి గృహాలను కొనసాగిస్తున్నారు.ఎప్పుడు కూలుతాయోనని భయం గుప్పిట్లో విద్యార్థులు కాలం వెళ్లదీస్తున్నారు. మరికొన్ని చోట్ల అద్దె భవనాల్లోనే కొనసాగుతున్నాయి.విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా గదులు, మరుగుదొడ్లు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పలుచోట్ల సరిపడా సిబ్బంది లేక పర్యవేక్షణ కొరవడింది.

-ఎమ్.నాగరాజు, విశాఖపట్నం

మన వి | ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# ఆదరణ కొరవడి అంతరించిపోతున్న భాషలు

**యునెస్కో ప్రకారం,భారతదేశంలోని 197భాషలు అంతరించిపోయే దశలో ఉన్నాయి. వాటిలో 81 ప్రమాదపుటంచున ఉండగా,111ఖచ్చితంగా అంతరించిపోయే ప్రమాదంలో ఉన్నాయి. ఐదు ఇప్పటికే అంతరించిపోయాయి.ఒక భాష 10,000 కంటే తక్కువ మంది మాట్లాడినట్లయితే ఆ భాషను అంతరించిపోయే ప్రమాదం" ఉన్నభాషగా పరిగణిస్తుంది యునెస్కో. భారత దేశంలో 100కంటే ఎక్కువభాషలు ఈ కోవకు చెందడం గమనార్హం. భారత ప్రభుత్వం అస్సామీస్, బెంగాలీ, కన్నడ, మలయాళం, మరాఠీ, ఒరియా, పాలి, ప్రాకృత్, సంస్కృతం, తమిళం తెలుగును సాంప్రదాయ భాషలుగా గుర్తించింది. ఇవి వాటి సాంస్కృతిక, చారిత్రక ప్రాముఖ్యత ఆధునిక భాషలు,సాహిత్యంపై వాటిప్రభావం కోసం అధ్యయనం చేయబడతాయి.**



యేచన్ చంద్రశేఖర్

భావ వ్యక్తీకరణకు మూలం భాష. భాషలేవీ మనుగడలో లేని ఆది మానవుల కాలంలో, వారు సౌంజ్ఞలు చేయడం, అగ్ని, పొగ రాజేయడం, తప్పెట్లపై దరువు వేయడం, నోటితో ధ్వనులు చేసి తమ ఆలోచనలు, భావాలను వ్యక్తపరిచేవారని అధ్యయనకారుల అభిప్రాయం. ప్రపంచంలో ఏర్పడిన మొట్టమొదటి భాషకు సంబంధించి ఖచ్చితమైన ఋజువులేవీ అందుబాటులో లేనప్పటికీ 50,000 నుండి 200,000 సం॥క్రితం భాష అభివృద్ధి చెంది ఉండవచ్చని నిపుణుల అభిప్రాయం. చరిత్రలో, వివిధ నాగరికతలు తమసొంత భాషలను అభివృద్ధి చేసుకున్న విషయం మనకు తెలిసిందే. కొన్ని దేశాలలో ఏకైక ఆధిపత్య భాష ఉండగా, మరికొన్ని అనేక భాషలకు నిలయంగా ఉన్నాయి. ప్రపంచవ్యాప్తంగా ఉనికిలో ఉన్న,ఉనికి కోల్పోయిన భాషలపై విస్తృత పరిశోధనలు చేస్తున్న అమెరికాకు చెందిన ఎథ్నోలాగ్ సంస్థ పరిశోధకుల ప్రకారం, ఫిబ్రవరి 2024 నాటికి ప్రపంచవ్యాప్తంగా ప్రజలు సుమారు 7,139 భాషలు మాట్లాడుతున్నప్పటికీ నానాటికీ వాటి సంఖ్య తగ్గుముఖం పడుతుండటంతో పాటు కొన్నిభాషలుపూర్తిగా అంతరించిపోయే పరిస్థితులు ఏర్పడడంపై భాషాప్రేమికులు సర్వత్రా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎప్పుడైతే ప్రజలు తమ మాతృభాష పట్ల నిర్లక్ష్యం వహిస్తూ తరువాతి తరాలకు బోధించడంలో అలసత్వం వహిస్తారో, అది తప్పనిసరిగా ఆ భాష అంతరించిపోవడానికి కారణమవుతుంది. 26 ఏప్రిల్ 2023 నాటికి సవరించబడిన వరల్డ్ ఎకనామిక్ ఫోరం అధ్యయనం ప్రకారం పసిఫిక్ మహాసముద్రంలోని ఒకచిన్న ద్వీపంలోగల పపువా న్యూగినియా 850కి పైగా భాషలకు నిలయంగా ఉంటూ ప్రపంచంలోని అత్యధిక భాషలు గల దేశాల జాబితాలో మొదటి స్థానం ఆక్రమించుకుంది. ఈ దేశానికే పరిమితమైన అత్యధిక భాషలను ప్రస్తుతం కేవలం కొన్ని వందలు లేదా వేలమంది మాత్రమే మాట్లాడతారు. 17వేల ద్వీపాలతో ప్రపంచంలోనే అతిపెద్ద ద్వీపసమూహం ఇండోనేషియా. అధికారిక భాష బహాసా ఇండోనేషియా, జావానీస్,సుండానీస్‌తో పాటు 700కంటే ఎక్కువ భాషలతో 270 మిలియన్లకు పైగా జనాభా గల ఈ చిన్న దేశం రెండవ స్థానంలో ఉంది.200 మిలియన్లకు పైగా జనాభాతో ఆఫ్రికా ఖండంలోనే అత్యధిక జనాభా కలిగిన దేశంగా ఉన్న నైజీరియా 500కంటే ఎక్కువ భాషలతో మూడవ స్థానంలో ఉంది. ఇక్కడ అత్యధికులు మాట్లాడే భాషలు హౌసా,యోరుబా, ఇగ్బో. దాదాపు 1.42 మిలియన్ల జనాభాతో ఇటీవల చైనాను వెనక్కు నెట్టి ప్రపంచంలో అత్యధిక జనాభా కలిగిన దేశం స్థానాన్ని కైవసం చేసుకున్న భారత దేశం 450 పైగాభాషలతో నాల్గవ స్థానంలో ఉంది. విభిన్న జాతులు, సంస్కృతులు,ఆచారవ్యవహారాలకు ఆలవాలమైన భారతదేశంలో జాతీయ అధికారిక భాషలుగా హిందీ,ఇంగ్లీష్ కొనసాగుతుండగా అత్యధికులు మాట్లాడే భాషలు హిందీ, బెంగాలీ,తెలుగు. హిందీ,బెంగాలీ భాషీయులు మాతృభాషకు ప్రాధాన్యతనిస్తూ మమకారం చాటుకుంటున్నప్పటికీ, తెలుగు వారు అత్యధికులు మాతృభాష పట్ల నిర్లిప్త వైఖరి ప్రదర్శిస్తూ తెలుగు భాషా ప్రాభవం క్షీణతకు కారణమవడం దురదృష్టకరం. ప్రపంచంలోనే అగ్రరాజ్యంగా పిలవబడే అమెరికా, 364భాషలతో ఐదవ స్థానంలో ఉంది. యుఎస్ సెన్సస్ బ్యూరో ప్రకారం, అమెరికాలో అధిక సంఖ్యాకులు (239 మిలియన్లు) మాట్లాడే ఇంగ్లీష్ కాకుండా విస్తృతంగా మాట్లాడే ఇతర భాషలలో స్పానిష్, చైనీస్, తగలోగ్, వియత్నామీస్,అరబిక్ ఉన్నాయి. వీటితోపాటు నవాజో,యుపిక్, డకోటా, అపాచీ, కెరెస్,చెరోకీ వంటి స్థానిక ఉత్తరఅమెరికా భాషలను కూడా కొందరు మాట్లాడతారు.ఆ తరువాతఆరవ




స్థానంలో ఉన్న ఆస్ట్రేలియా, జాతీయ భాష ఇంగ్లీష్ అయినప్పటికీ అక్కడిప్రజలు అనేక దేశీయభాషలతో సహాదాదాపు 320 భాషలను మాట్లాడతారు. 2021 జనాభా లెక్కల ప్రకారం 72శాతం ప్రజలు ఇంట్లో ఇంగ్లీష్ మాత్రమే మాట్లాడతారు. ఆసియా ఖండంలోని శక్తివంతమైన దేశాలలో ఒకటైన చైనా 308 భాషలతో ఏడవ స్థానంలో ఉంది. స్థానికులతో పాటు అనేక జాతుల సమూహాలతో కూడిన మెక్సికో దాదాపు 304 భాషలతో ఎనిమిదవ స్థానంలోఉంది. దేశంలోని అత్యధికులు జాతీయ పాఠశాలల్లో బోధనా భాష అయిన స్పానిష్ మాట్లాడతారు. మధ్య ఆఫ్రికాలోగల కామెరూన్ 281కిపైగా భాషలతో వైవిధ్యమైన భాషల పరంగా తొమ్మిదవ స్థానంలో ఉంది.240 భాషలతో వైవిధ్యమైన భాషలు గల దేశాల జాబితాలో బ్రెజిల్ పదవ స్థానంలో ఉంది. ఇక్కడ పోర్చుగీస్ అధికారిక భాష అయినప్పటికీ, అనేక స్థానిక భాషలు అభివృద్ధి చెందుతూ సాంస్కృతిక ప్రాభవానికి ప్రతీకలుగా నిలుస్తున్నాయి.ఎథ్నోలాగ్ ప్రకారం, స్థానిక,మాతృభాషేతరులతో సహా ప్రపంచంలో అత్యధికంగా 1456 మిలియన్ల మంది ఇంగ్లీష్ మాట్లాడతారు. మధ్యయుగంలో ఇంగ్లాండ్‌లో ఉద్భవించి వ్యాపారం,పర్యాటక, సాంకేతిక, వైద్య,రంగం ఏదైనాకానీ అంతర్జాతీయ భాషగా పరిగణించబడుతున్న ఈ భాష ఇప్పుడు 67 దేశాలలో అధికారిక భాషగా కొనసాగుతోంది. 610 మిలియన్ల మంది మాట్లాడే హిందీ భారతదేశంలోని 22 అధికారిక భాషలలో ఒకటి. ఉత్తర భారతదేశంలోని చాలా రాష్ట్రాలతో పాటు నేపాల్ జనాభాలో నాలుగింట ఒక వంతు మంది హిందీ మాట్లాడతారు.మొత్తం 559మిలియన్ల మందిని కాకుండా స్థానికంగా మాట్లాడేవారి సంఖ్యాపరంగాచూస్తే ప్రపంచవ్యాప్తంగా అత్యధికంగా మాట్లాడే రెండవది, ఇంటర్నెట్‌లో ఎక్కువగా ఉపయోగించే మూడవ భాష స్పానిష్. స్పెయిన్ వలసరాజ్యాల విస్తరణ కారణంగా అమెరికా, ఆఫ్రికా, ఆసియాలకు విస్తరించడంతో ఈ భాషను ప్రపంచంలోని 21దేశాలలో మాట్లాడుతున్నారు. అంతేకాదు, ప్రపంచంలో అత్యధిక సంఖ్యలో స్పానిష్ మాట్లాడే రెండవ దేశం అమెరికా! వలసరాజ్యాల విస్తరణతో ఫ్రెంచ్ కూడా నేడు ప్రపంచవ్యాప్తంగా 29 దేశాలలో 310 మిలియన్ల మంది ద్వారా మాట్లాడబడుతోంది. ఇది యునైటెడ్ నేషన్స్,యూరోపియన్ యూనియన్,యునెస్కో, హూ, న్యాటో మరిన్ని సంస్థల అధికారిక భాష లలో ఒకటి.బంగ్లాదేశ్ అధికారిక భాష బెంగాలీ.273 మిలియన్ల మంది మాట్లాడే బెంగాలీ భాష, భారతదేశం, బర్మాలోని కొన్ని ప్రాంతాలలోకూడా మాట్లాడబడుతుంది. భూ భాగం ప్రకారం ప్రపంచంలోనే అతిపెద్ద దేశమైన రష్యారష్యన్‌భాష ప్రపంచవ్యాప్తంగా ఎక్కువగా మాట్లాడే భాషలలో ఒకటి. రష్యన్ కేవలం నాలుగు దేశాల అధికారిక భాష అయినప్పటికీ, ఇది 19దేశాలలో 255మిలియన్ల మంది ద్వారా విస్తృతంగా మాట్లాడబడుతుంది. పాకిస్థాన్‌లోని రెండు అధికారిక భాషలలో ఒకటైన ఉర్దూను భారతదేశంలోని కొన్ని ప్రాంతాలతో సహాప్రపంచవ్యాప్తంగా 232మిలియన్ల మంది మాట్లాడుతున్నారు.యునెస్కో ప్రకారం,భారతదేశంలోని 197భాషలు అంతరించిపోయే దశలోఉన్నాయి.వాటిలో 81 ప్రమాదపుటంచున ఉండగా,111ఖచ్చితంగా అంతరించిపోయే ప్రమాదంలోఉన్నాయి. ఐదు ఇప్పటికే అంతరించిపోయాయి. ఒక భాష 10,000 కంటే తక్కువ మంది మాట్లాడినట్లయితే ఆ భాషను అంతరించిపోయే ప్రమాదం" ఉన్నభాషగా పరిగణిస్తుంది యునెస్కో.భారతదేశంలో 100కంటే ఎక్కువభాషలు ఈ కోవకు చెందడం గమనార్హం.భారత ప్రభుత్వం అస్సామీస్, బెంగాలీ, కన్నడ, మలయాళం, మరాఠీ, ఒరియా, పాలి, ప్రాకృత్,సంస్కృతం,తమిళం తెలుగును సాంప్రదాయ భాషలుగా గుర్తించింది. ఇవి వాటి సాంస్కృతిక, చారిత్రక ప్రాముఖ్యత ఆధునిక భాషలు, సాహిత్యంపై వాటిప్రభావం కోసం అధ్యయనం చేయబడతాయి. 2015లో సాహిత్య అకాడమీ వార్షిక సాహిత్య ఉత్సవంలో జరిగిన సమావేశంలో భారతదేశంలో లిపి ఉన్న భాషల కంటే లిపి లేని భాషలు ఎక్కువగా ఉన్నాయని, ఈ భాషలు అంతరించిపోయే ప్రమాదంలో ఉన్నాయని కనుగొన్నారు. ●

# 'మరో నిశ్శబ్ద విపత్తు' ప్రమాదంలో జీవకోటి

బి. మధుపాళి

ప్రపంచ ఆంటీమైక్రోబియల్ నిరోధకత అవగాహన వారం" సందర్భంగా) అతి ప్రధానమైన 10 ప్రజారోగ్య సమస్యల్లో ఆంటీమైక్రోబియల్ రెసిస్టెన్స్(ఏఎంఆర్)" లేదా ఆంటీమైక్రోబియల్ నిరోధకత"ను ఒకటిగా గుర్తించడంతో 2005 నుంచి ఐరాస ప్రతి ఏటా 1824 నవంబర్ రోజుల్లో వరల్డ్ ఆంటీమైక్రోబియల్ అవేర్‌నెస్ వీక్ లేదా ప్రపంచ ఆంటీమైక్రోబియల్ అవగాహన వారం" పాటించుట ఆనవాయితీగా మారింది. బాక్టీరియా, వైరస్, ఫంగీ, పరాన్నజీవులు లాంటి సూక్ష్మజీవులు కలిగించే సాంక్రమిక వ్యాధులను త్వరగా, సమర్థవంతంగా నయం చేయడానికి ఆంటీమైక్రోబియల్ ఔషధాలను వాడుట అలవాటు అయ్యింది. కాలానుగుణంగా సూక్ష్మజీవుల్లో వస్తున్న మార్పులతో ఆంటీమైక్రోబియల్ డ్రగ్స్‌పట్ల సూక్ష్మజీవులు నిరోధకతను పెంచుకొని, ఆ ఔషధాలకు రోగకారక సూక్ష్మజీవులు లొంగకుండా మొండికేయడంతో అంటువ్యాధుల చికిత్సలకు అవాంతరాలు ఏర్పడి ప్రాణాంతక స్థితులకు చేరడంతోపాటు మరో నిశ్శబ్ద విపత్తు" ఏర్పడుతున్నదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ ప్రమాదకర విపత్తువల్ల ఏడాదికి 70 లక్షల మంది ప్రాణాలు కోల్పోవడం, ఈ సంఖ్య 2050 వరకు 10 మిలియన్లకు చేరవచ్చని హెచ్చరిస్తున్నారు. ప్రపంచ ఏఎంఆర్ సమస్య ఆసియా, ఆఫ్రికా దేశాల్లోనే 90 శాతం వరకు విస్తరించిందని నిర్ధారణ అవుతున్నది. ఏఎంఆర్ పెరగడానికి ప్రధాన కారణాలుగా విచక్షణారహితంగా అధిక మోతాదులో ఆంటీమైక్రోబియల్ డ్రగ్స్ వాడడం, సురక్షిత కొరత, పారిశుద్ధం సమస్యలు, వ్యక్తిగత పరిశుభ్రత లాంటి అవలక్షణాలతో మానవాళే కాకుండా జంతువులు, వ్యవసాయ పంటలు ప్రమాదంలో పడుతున్నాయి.2015 మధ్య కాలంలో ఆంటీమైక్రోబియల్ డ్రగ్స్‌వాడకం 65 శాతంవరకు పెరుగగా, 2030 నాటికి 200 శాతం పెరగవచ్చునిఅంచనా వేస్తున్నారు. అలాగే 201730న మధ్య జంతు చికిత్సలకు వాడే ఆంటీబయోటిక్స్ 12శాతం పెరగవచ్చనే అశుభవార్తలు వింటున్నాం. ప్రపంచ ఆంటీమైక్రోబియల్ అవగాహన వారం 2024 థీమ్‌గా ఎడ్యుకేట్, అడ్వకేట్, ఆక్ట్‌నౌ" అనబడే అంశాన్ని తీసుకొని అవగాహన కల్పిస్తున్నారు. ఏఎంఆర్ పట్ల అవగాహన కల్పించడానికి పౌరసమాజం, ప్రభుత్వ యంత్రాంగం, వెటర్నరీ విభాగం, రైతులు, ఫార్మసిస్టులు, విద్యావేత్తలు, యువజన సంఘాలు, సీనియర్ సిటిజెన్స్, వ్యవసాయ శాఖల సమన్వయంతో కృషి చేయాల్సి ఉంది. కరోనా విపత్తు సమయంలో అధికశాతం రోగులకు ఆంటీబయాట్ ఔషధాలను విచక్షణారహితంగా, అధిక మోతాదులో వాడడంతో నేడు దాని దుష్ప్రభావాలు నేడుతీవ్రరూపం దాల్చడం, తీవ్ర అనారోగ్యాలు కలగడంతో పాటు ప్రాణాలు సహితం పోవడం చూస్తున్నాం. గత ఎనిమిది దశాబ్దాలుగా ఆంటీమైక్రోబియల్ ఔషధాలను విరివిగా వాడి రోగాలను నయం చేసే ప్రయత్నాలు చేయడంతో ఆ డ్రగ్స్‌పట్ల నిరోధకత పెరిగి వాటి ప్రభావం పూర్తిగా తగ్గడం గమనిస్తున్నాం. ఏఎంఆర్ ఫలితంగా సూక్ష్మజీవుల కారణంగా సాంక్రమిక వ్యాధులకు చికిత్సకష్టం అవుతున్నది. రానున్న రోజుల్లో ఆంటీబాక్టీరియల్, ఆంటీబయాటిక్, ఆంటీవైరల్, ఆంటీ ఫంగల్, ఆంటీపారాసైటిక్స్ లాంటి ఔషధాలు పని చేయకపోవడంతో, వ్యాధుల కట్టడి వైద్యులకు కష్టం కావడంతో మరో ప్రమాదకర సంక్షోభానికి లేదా విపత్తుకు తలుపులు తెరుచుకుంటున్నాయి. ఆంటీమైక్రోబియల్ డ్రగ్స్ పని చేయని యెడల రోగులు/జంతువులు/పంటలు కూడా ప్రభావితం కావడం, పలు సంబంధిత సమస్యలకు దారి తీస్తున్నాయి. వైద్యుల సలహాలు తీసుకోకుండా ఆంటీమైక్రోబియల్ డ్రగ్స్ వాడరాదు. ఆంటీమైక్రోబియల్ రెసిస్టెన్స్‌ను అదుపు చేయడానికి చేతులు శుభ్రంగా కడుక్కోవడం, వ్యక్తిగత శుభ్రత పాటించడం, సురక్షిత నీరు తాగడం, పరిశుద్ధ ఆహారం తీసుకోవడం, టీకాలు తీసుకోవడం, పరిసరాల పరిశుభ్రత, వ్యాధిగ్రస్తులకు దూరంగా ఉండడం, సురక్షిత లైంగిక సంబంధాలు కలిగి ఉండడం లాంటి తగుజాగ్రత్తలు తీసుకోవాలి. ఏఎంఆర్ ప్రతికూల ప్రభావంతో ప్రజలు, పశుసంపద, మత్స్యసంపద, పాడి పరిశ్రమ, ఆక్వాకల్చర్, హార్టీకల్చర్, పండ్ల తోటలు, పర్యావరణ వ్యవస్థలు దెబ్బతినే ప్రమాద ఘంటికలు మోగుతున్నాయి. ఆంటీమైక్రోబియల్ ఔషధాలను వైద్యులు సూచించినట్లుగా విచక్షణతో వాడడం,మోతాదు మించకపోవడం, ఇతర జాగ్రత్తలను తూచా తప్పకుండా పాటించడం వల్ల ఏఎంఆర్ అదుపు చేయబడి మానవాళి, జంతువులు, పంటల ఆరోగ్యాలు వర్ధిల్లుతాయి. ●

# ప్రజా సమస్యల పరిష్కార దిశగా పాలన సాధ్యమేనా?

తరిగోపుల నారాయణస్వామి

ప్రపంచ దేశాలలో కావచ్చు, మన దేశంలో కావచ్చు, లేదా దేశంలోని వివిధ రాష్ట్రాలలో ఆయా రాజ్యాంగాలకు అనుగుణంగా పాలనను మనం చూస్తున్నాం, సాధారణంగా పాలకులు పాలన పట్ల మంచి ప్రభుత్వం అని వారంతుకు వారే మంచి సర్టిఫికెట్ ఇస్తూ ఉంటారు, కానీ ఆ సర్టిఫికెట్ ప్రజలు వివిధ వర్గాల వారు మేధోసంపత్తి ఉన్న వారు ఇవ్వాలి. మరి ఆయా రాష్ట్రాలు లేదా దేశాల్లో ఉన్న పాలనను ఈ వర్గాల వారు మంచి సర్టిఫికెట్ ఇవ్వాలి అంటే అనేక రంగాలను వాస్తవాలను అన్వేషించి విశ్లేషిస్తారు అందులో భాగంగా మనదేశంలో కావచ్చు లేదా మన రాష్ట్రంలో ఉన్న ఆయా రంగాలను ఒకసారి మనం మననం చేసుకోవాల్సి న అవసరం ఉన్నది. అందులో ప్రధానంగా జీవన వ్యయం ముఖ్యంగా అన్నిరకాల ఆదాయం గల వారు జీవించగలిగే వాతావరణం ఉండాలి. తక్కువ ఆదా యం ఉన్నవారు సైతం సంపూర్ణ ఆరోగ్య శక్తి కొరకు ధరలు అందుబాటులో ఉండాలి. ఆదాయ,వ్యయాలు కనీసం సమ స్థితిలోనైనా ఉండాలి. బ్రతుకు తెరువు చాలా సంక్లిష్టంగా ఉండకుండా సరళంగా ఉండాలి. అప్పుడే అల్పాదాయ వర్గాలు సైతం సుఖసంతోషాలతో జీవిస్తారు. మరో ప్రధాన అంశం రైతులు వీరు వీరివృత్తిని ఇష్టపూర్వకంగా కొనసా గించే పరిస్థితిని పాలకులు ఇవ్వాలి. వీరి వృత్తిలో నష్టం వస్తే ప్రభుత్వం భరించేటట్లు విధానాలు ఉండాలి. కారణం నేటి ఆధునిక యుగంలో ఆకలి చావులు లేకుండా ఉండాలి. అంటే ఆహార ధాన్యాల కొరత ఉండకూడదు. రైతులు పం డించే పంటలకు మార్కెట్ సౌకర్యం గిట్టుబాటు ధరలు ఉండాలి. అదే సమయంలో రైతులు పండించే ధాన్యంలో 70 శాతం పైబడి ప్రభుత్వమే కొనుగోలు చేయాలి. అప్పుడే రైతుకు గిట్టుబాటు అవుతుంది. వినియోగదారునికి ధరా భారం కాకుండా ఉంటుంది. వ్యవసాయాన్ని పాలకులు వ్యాపార దృక్పథంతో కాకుండా ప్రభుత్వ రంగంలోనే ఉదార స్వభావంతో వ్యవహరించాలి. మరొక ప్రధాన అంశం నిరు ద్యోగం. ఎక్కడైతే నిరుద్యోగ శాతం తక్కువగా ఉంటుందో అక్కడ ప్రశాంత వాతావరణముంటుంది. నిరుద్యోగం లేకుండా ఉండాలి. అంటే ప్రతి ఒక్కరిలోనూ ఉపాధి నైపు ణ్యాలు నేర్పించాలి. ఈ ఉపాధి రంగం ప్రభుత్వ రంగంతో పాటు ప్రైవేటు రంగంలో కూడా విరివిగా ఉండాలి. అలాగే స్వయం ఉపాధి రంగాన్ని ప్రోత్సహించాలి. ఎవరికి కూడా ఉచితంగా ఆదాయం కల్పించకుండా శ్రమతో కూడిన ఉపాధి కల్పించాలి. మరొక రంగం ఉద్యోగుల పనితీరు వీరి జీత భత్యాలు ద్రవోల్బణం అనుగుణంగా ఉండాలి. పనిచేయు ప్రాంతాలు ప్రశాంతంగా ఉండాలి. సమయానుకూలంగా ఉద్యోగులు పనితీరు కనిపిస్తేనే పాలనా రంగంలో వృద్ధి



కనిపిస్తుంది. జీతభత్యాలు సకాలంలో ఇవ్వాలి. తీవ్రమైన నిర్బంధాలతో పని చేయించకూడదు.బాసిజం ఉండకూడదు ఉద్యోగులకు ఇచ్చే జీతభత్యాలను ప్రభుత్వాలు అనవసర వ్యయమని భావించకూడదు. ప్రభుత్వంనఅంటే ఉద్యోగులు కూడా భాగమే ప్రజలకు సేవ చేయడానికి ఉద్యోగులు తప్పనిసరి. మరొక ముఖ్యరంగం స్త్రీలు వీరు స్వేచ్ఛగా ఉన్నారు అంటే అక్కడ మంచి ప్రభుత్వం ఉన్నది అని లెక్క. వీరు నిర్భయంగా ఉంటూ ఆర్థిక రంగం వృద్ధిలో వీరి పాత్ర చాలా ముఖ్యం. కుటీర పరిశ్రమలు, చిన్న పరిశ్రమలలో వీరికి అనేక అవకాశాలు కల్పించి ఆర్థిక రంగం వృద్ధిలో వీరిని భాగస్వామ్యం కల్పించవలెను. మరొక రంగం పరిశ్రమలు ఏ ప్రభుత్వమైతే పరిశ్రమలు విస్తారంగా అభివృద్ధి చేసి ప్రవేటు రంగంలో సైతం పరిశ్రమలను ప్రోత్సహించి అభివృద్ధి చేస్తారో అక్కడ ఉపాధి అవకాశాలు మెండుగా ఉంటాయి. అలాగే మరొక రంగమైనటువంటి రవాణా సౌకర్యాలు అత్యవసరం. మంచి రవాణాసౌకర్యాలు సామూహిక రవాణా సౌకర్యాలు సులభంగా భద్రంగా ప్రయాణించే ఏర్పాటు ఉంటాయో అక్కడ ప్రజలు సురక్షితంగా సులభంగా జీవించగలుగుతారు. మరొక ముఖ్య అంశం స్వచ్ఛత ఆహ్లాదకర వాతావరణం శుభ్రతఉండేటట్లు ప్రోత్సహించాలి. నగరాలు, పట్టణాలు, గ్రామాల మధ్య పెద్దగా అంతరాలు లేకుండా చూడగలగాలి. ఈ మూడింటి మధ్య అనుసంధానం పెరగాలి. అక్కడ పరిపాలన బాగున్నట్టు లెక్క. అంతే కాకుండా ప్రజల ఆదాయంలో పొదుపుమంత్రం మర్చిపోకూడదు తక్కువ ఆదాయం ఉన్న ప్రజలలో సైతం కనీసం ఒక 20శాతం పొదుపు ఉండేటట్లు ప్రభుత్వాలు ప్రజలనుప్రోత్సహించాలి.వ్యాపారం కొందరు ఎక్కువ ఆదాయం గడిచేటట్లు మరి కొందరు నష్టపోయేటట్లు ఉండకూడదు.అలాంటి చోట మంచి పాలన ఉన్నట్లులెక్క. అలాగే విద్యాకేంద్రాలు మంచి విద్యను ఉపాధి కల్పించే విద్యా విధానం ఎక్కడ ఉంటుందో అక్కడ మంచి పాలన ఉన్నట్లు లెక్క.అలాగే పర్యాటకరంగం కూడా స్థానిక పర్యాటక రంగాన్ని ప్రోత్సహించాలి. స్థానికులకు ఉపాధి కల్పించాలి. పర్యాటకులను పెంచాలి మరీ ముఖ్యంగా ప్రభుత్వ కార్యాలయాలు కావచ్చు లేదా ప్రైవేట్ కార్యాలయాలు కావచ్చు. నిర్దిష్ట కాలవ్యవధిలో ప్రజల సమస్యలను ఎలాంటి వ్యయప్రయాసాలు లేకుండా పని జరిగేటట్లు ఉండాలి. వీటిలో లంచంఅనే ఆలోచన ఉండకూడదు. మరొక అతి ప్రధానమైన అంశం వివక్ష. ఈవివక్ష కార్యాలయంలో కావచ్చు దేవాలయాలలో సాంస్కృతిక ప్రదేశాలలో మరి ఇతర ప్రదేశాల్లో సైతం ఉండకూడదు. వివక్ష లేని పాలనే అంతిమంగా మంచి పాలన ఉన్నట్లు.వివక్షలేకుండా, అభివృద్ధిఫలాలు అందరికీ సమంగా అందుతాయో అక్కడ మంచి పాలన, మంచి ప్రభుత్వం ఉన్నదని ప్రజలు వివిధ వర్గాల వారు, మేధో సంపత్తి వారు మంచి ప్రభుత్వమని కితాబు ఇస్తారు. పాలకులే మంచి ప్రభుత్వమని చెప్పుకున్నంత మాత్రాన అది మంచి ప్రభుత్వం కాదు. ●

# అక్రమ వలసదారులు వెనక్కి..




## కేంద్రాల ఏర్పాటుకు సాగుతున్న భూసేకరణ

**వాషింగ్టన్, నవంబర్ 20:** డొనాల్డ్ ట్రంప్ విజయంతో అక్రమ వలసదారులను వెనక్కి పంపేందుకు అమెరికాలో ఏర్పాటు మొదలయ్యాయి. ఇప్పటికే టెక్సాస్‌లో ఇందుకోసం భారీగా భూసేకరణకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. డొనాల్డ్ ట్రంప్‌కు ఆ రాష్ట్ర జనరల్ ల్యాండ్ కమిషనర్ డాన్ బకింగ్ హామ్ ఓ లేఖ రాశాడు. టెక్సాస్‌లో 1,402 ఎకరాల భూమిని అక్రమ వలసదారుల బహిష్కరణ కేంద్రాల ఏర్పాటుకు వాడుకోవచ్చని పేర్కొన్నారు. స్టార్ కౌంటీకి 35 మైళ్ల దూరంలో ఈ భూమి ఉందని వెల్లడించారు. దీని చుట్టూ 7,781 అడుగుల దుర్భేద్యమైన కంచెను కూడా ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. దీంతోపాటు టెక్సాస్‌లో ఆపరేషన్ ఫ్లాట్ ల్యాండ్ పేరిట రియోగ్రాండ్ అనే ద్వీపంలో 170 ఎకరాలను సిద్ధం చేశామని కరుడుగట్టిన నేరగాళ్లను దేశ బహిష్కరణ చేసేందుకు ఈ భూమిని వాడుకోవచ్చని వెల్లడించారు. దీని సమీపంలో అంతర్జాతీయ విమానాశ్రయం, నది ఉన్నాయని తెలిపారు. హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ సహా ఇతర విభాగాలతో ఒప్పందం చేసుకొనేందుకు తమ కార్యాలయం సిద్ధంగా ఉందని తెలిపారు. సరిహద్దులు దాటి వచ్చిన నేరగాళ్ల కారణంగా ఎంతో మంది పిల్లలను కోల్పోయారన్నారు. టెక్సాస్ ల్యాండ్ కమిషనర్ అధీనంలో 1.30 కోట్ల ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. అక్రమ వలసలను అడ్డుకొనేలా ఇప్పటికే రియో గ్రాండ్ ద్వీపం సమీపంలోని సముద్రంలో బోయూలతో అడ్డుకట్ట వేయాలని టెక్సాస్ గవర్నర్ జార్జ్ అబాట్ ప్రతిపాదించారు.

అక్రమ వలసదారుల దేశ బహిష్కరణ అంశం ట్రంప్ ఎన్నికల ప్రచారంలో ప్రధాన అస్త్రంగా వాడుకొన్నారు. విజయం తర్వాత కూడా తాను ఇచ్చిన హామీని అమలుచేస్తానని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం దేశంలో సుమారు 1.1 కోట్లమంది అక్రమ వలసదారులు నివాసం ఉంటున్నారని పేర్కొన్నారు. వీరిలో వేల మంది భారతీయులున్నారు. వీరిలో చాలా మందిని బైడెన్ ప్రభుత్వం ప్రత్యేక విమానాల్లో స్వదేశానికి చేర్చినా, ట్రంప్ మాత్రం తన వైఖరిని వెల్లడించలేదు.



## ప్రభుత్వ ఉద్యోగులకు
# వర్క్ ఫ్రమ్ హోమ్
### వాయుకాలుష్యంతో ఢిల్లీ సర్కారు తాజా నిర్ణయం

**న్యూఢిల్లీ, నవంబరు 20:** దేశరాజధాని నగరం ఢిల్లీలో గాలి నాణ్యత రోజురోజుకూ క్షీణిస్తోంది. గాలి నాణ్యతా సూచీ 400కిపైగా నమోదు కొనసాగుతోంది. ఈ క్రమంలోప్రభుత్వం 50శాతం ఉద్యోగులు ఇంటినుంచే పనిచేయాలని ఆదేశించింది. కాలుష్య తీవ్రత పెరుగుతున్న క్రమంలో ఈనిర్ణయం అనివార్యం అయిందని పర్యావరణ మంత్రి గోపాల్‌రాయ్‌ప్రకటించారు. దేశ రాజధానిలో పెరుగుతున్న కాలుష్యాన్ని తగ్గించడానికి ఢిల్లీప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. ఇందులోభాగంగా 50శాతం ప్రభుత్వ ఉద్యోగులు ఇంటినుంచేపనిచేయాలని ఆదేశించింది. బుధవారం సచివాలయం అధికారులతో సమావేశం నిర్వహించిన తర్వాత మంత్రి తన నిర్ణయం ప్రకటించారు. ఢిల్లీలోని మున్సిపల్ కార్యాలయాలు ఉదయం 8.30 నుంచి సాయంత్రం ఐదు గంటలవరకూ, మిగిలిన ప్రాంతాల్లోని ప్రభుత్వ కార్యాలయాలు ఉదయం పదినుంచి సాయంత్రం 6.30 గంటలవరకూ పనిచేస్తాయని అన్నారు. ఇప్పటికే తొమ్మిదో తరగతివరకూ విద్యార్థులకు ఆన్‌లైన్ క్లాసులు నిర్వహిస్తున్నారు. వాయుకాలుష్యం పెరుగుతున్న క్రమంలో అక్కడిప్రజలు తీవ్రమైన కాలుష్య కోరల్లో చిక్కుకుంటున్నారు. ఈ ఉదయం గాలినాణ్యత సూచీ 422గా నమోదయింది.

చాలాప్రాంతాల్లో 500 మార్కుకూడా దాటింది. ఇప్పటికే పలు విమానాలు, రైళ్లరాక పోకలకు అంతరాయం ఏర్పడింది. దట్టమైన మంచు ప్రభావంతో ఉదయం పూట ఉత్తరాది రాష్ట్రాల్లో రోడ్డుప్రమాదాలు పెరుగుతున్నాయి. కాలుష్యం నేపథ్యంలోనే సుప్రీంకోర్టులోని ఏకేసులైనాసరే లాయర్లు వర్చువల్‌మోడ్‌లో పాల్గొని తమ వాదనలు వినిపించవచ్చని సిజెఐ జస్టిస్ సంజీవ ఖన్నా అన్నారు. వాయుకాలుష్యం అధిగమించేందుకు కృత్రిమ వర్షం కురిపించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి గోపాల్‌రాయ్ కేంద్రాన్ని కోరిన సంగతి తెలిసిందే.

## ఉక్రెయిన్‌లోని అమెరికా రాయబార కార్యాలయం
# మూసివేత

**వాషింగ్టన్, నవంబర్ 20:** ఉక్రెయిన్‌లోని తమ రాయబార కార్యాలయాన్ని తాత్కాలికంగా మూసివేస్తున్నట్లు అమెరికా పేర్కొంది. కీవ్‌లోని తమ దౌత్య కార్యాలయంపై రష్యా బుధవారం భారీ వైమానిక దాడులకు పాల్పడే అవకాశం ఉందని తమకు సమాచారం వచ్చిందని అమెరికా వెల్లడించింది. ఈ నేపథ్యంలోనే ఎంబసీని మూసివేయాలని నిర్ణయం తీసుకున్నామని తెలిపింది. నవంబరు 20న దాడి జరగబోతోందని తమకు కచ్చితమైన సమాచారం అందిందని వెల్లడించింది. రాయబార కార్యాలయంలో పనిచేసే ఉద్యోగులు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని సూచించింది. ఎయిర్ అలర్ట్‌లు ప్రకటించగానే కీవ్‌లోని అమెరికా పౌరులు షెల్టర్లలోకి వెళ్లిపోవాలని కోరింది. రష్యా, ఉక్రెయిన్ మధ్య యుద్ధం ముదురుతున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో రష్యాపైకి దీర్ఘశ్రేణి క్షిపణుల ప్రయోగానికి ఉక్రెయిన్‌కు అమెరికా అనుమతివ్వడంతో అగ్నికి ఆజ్యం పోసినట్లయింది. దీంతో ఆగ్రహించిన రష్యా అధ్యక్షుడు పుతిన్ అణ్వాయుధాల వినియోగానికి అనుమతించే నిబంధనలను మరింత సరళతరంచేసే కీలక దస్త్రంపై సంతకం చేశారు. అణ్వాయుధాలు కలిగి ఉన్న దేశం సాయంతో ఏ దేశమైనా తమపై దాడి చేస్తే దాన్ని సంయుక్త దాడిగానే పరిగణిస్తామని అందులో పేర్కొన్నారు.

# భారత్‌నుంచే హసీనా రాజకీయాలు



## ఎన్నికల్లో పోటీచేస్తే మాకేంటి అభ్యంతరం?
### బంగ్లా తాత్కాలిక చీఫ్ మహ్మద్ యూనస్

**ఢాకా, నవంబరు 20:** దేశం వీడివెళ్లిన మాజీ ప్రధాని షేక్ హసీనా భారత్‌లో ఆశ్రయం పొందుతూ అక్కడినుంచే రాజకీయాలు చేస్తున్నారని బంగ్లా ప్రభుత్వ తాత్కాలిక ముఖ్యసలహాదారు ముహ్మద్ యూనస్ ఆరోపించారు. ఎన్నికల్లో ఆమెపార్టీ అవామీ లీగ్ పోటీచేయాలనుకుంటే తమకు అభ్యంతరం లేదని అన్నారు. ఢాకాలోని ఆయన నివాసంలో మీడియాతో మాట్లాడుతూ హసీనా మాత్రం ఆమెపై నమోదయిన కేసుల్లో విచారణకు హాజరుకావాల్సిందేనని అన్నారు. ప్రభుత్వం పాలన చేపట్టి 100 రోజులు పూర్తి అయిందని, హిందువులకు దేశంలో భద్రత, రక్షణ లేదన్న వాదన కేవలం ప్రచారం మాత్రమేనని ఆయన అన్నారు. అయితే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ విమర్శలను కూడా ప్రస్తావించిన మీడియాకు ఆయన సమాధానం దాటవేసారు. భారత్‌తో సంబంధాలు, దేశంలోసంస్కరణలు తీసుకురావడంపై ఆయన సమగ్రంగా మాట్లాడారు. అవామిలీగ్ ఎన్నికల్లో పోటీపై ఆయన వ్యాఖ్యానిస్తూ తాను రాజకీయ నాయకుడినికాదని, ఏదో ఒక పార్టీని ఎంపిక చేసుకోడానికి రాజకీయ వేత్తలకే ఉంటుందని అన్నారు.

హిందూమైనార్టీలపై జరుగుతున్న దాడులు కేవలం ప్రచారం మాత్రమేనని భారత్‌తో ద్వైపాక్షికసంబంధాలు మరింత పటిష్టం చేసుకుంటామన్నారు. హసీనా భారత్‌లో ఉంటే తమకేమి నష్టం లేదని బంగ్లాదేశ్‌తో మాట్లాడటమే సమస్యలు వస్తాయని అన్నారు. ఆమె నిరంతరం బంగ్లాదేశీ ప్రజలతో మాట్లాడుతున్నారని, రాజకీయాలు అక్కడినుంచే చేస్తున్నారని అదే సమస్య అని అన్నారు. బంగ్లాదేశ్ వీధుల్లో నిరసనలుచేపట్టాలని, అమెరికా కొత్త అధ్యక్షుడు ట్రంప్ ఫోటోలున్న బ్యానర్లు ప్రదర్శించాలని చెపుతున్నారని పోలీసులు అడ్డగిస్తే బంగ్లాదేశ్ అమెరికాకు, ట్రంప్‌కు వ్యతిరేకం అన్న నినాదం ప్రచారంచేయాలని ఆమె కుట్రలో భాగమని యూనస్ అన్నారు. ఈ ధోరణులు దేశ అంతర్గత వ్యవహారాల్లో జోక్యంచేసుకోవడమేనన్నారు. ఇపుడు హసీనాను తక్షణమే అప్పగించాలని తాము డిమాండ్ చేయడంలేదని, రెండుదేశాల మధ్యఉన్న ఒప్పందాలకు అనుగుణంగానే వెళతామన్నారు. న్యాయపరంగా చర్యలు తీసుకోవాల్సి ఉందని అన్నారు. అయితే ఒప్పందాలను భారత్ ఉల్లంఘిస్తుందని తానుభావించడంలేదన్నారు. హసీనాను తమదేశంలోనే కొనసాగించాలని భారత్ భావిస్తే రెండుదేశాల సంబంధాలపై ప్రభావం పడుతుందన్నారు. తాము తాత్కాలిక ప్రభుత్వమే అయినప్పటికీ వచ్చేప్రభుత్వం కూడా భారత్ వైఖరి ఇలాగేఉంటే సమర్థించబోదని అన్నారు. భారత్‌తో మాసంబంధాలు యూరోపియన్ యూనియన్ తరహాలో ఉండాలని కోరుకుంటున్నామని స్వేచ్ఛావాణిజ్యం, రాకపోకలుండాలనే తమ అభిలాష అని అన్నారు.



## కోర్టు ఆవరణలోనే లాయర్‌కు కత్తిపోట్లు
### నిందితుడి లొంగుబాటు

**చెన్నై, నవంబరు 20:** తమిళనాడులోని హోసూరు ఉమ్మడి న్యాయస్థానాల ఆవరణల్లో 39 ఏళ్ల వ్యక్తి ఒక జూనియర్ న్యాయవాదిపై కత్తితో దాడిచేసాడు. హోసూర్‌కు చెందిన లాయర్ కన్నన్ జూనియర్ న్యాయవాదిగా సీనియర్ సత్యనారాయణన్ వద్ద పనిచేస్తు న్నాడు. 39 ఏళ్ల ఆనంద్‌కుమార్‌తో హోసూర్‌లో ఆతనికి వివాదాలున్నాయి. ఈకేసులోనే బుధవారం మధ్యాహ్నం ఆనంద్‌కుమార్ కన్నన్‌ను కోర్టు ఆవరణలోనే కత్తితో పొడిచాడు. హోసూర్‌లోని ప్రైవేటు ఆసుపత్రికితరలించగా ప్రస్తుతం చికిత్స పొందుతున్నాడు. హోసూరు జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ కోర్టులో ఆనంద్‌కుమార్ లొంగిపోయాడని పోలీసులు కేసు దర్యాప్తుచేస్తున్నట్లు తెలిపారు. నిందితుడితో న్యాయవాదికి పాత వివాదాలున్నాయని, అందువల్లనే నిందితుడు ఈఘాతుకానికి పాల్పడినట్లు హోసూరు పోలీసులు తెలిపారు.

# కోడ్ ఉల్లంఘనలపై ఇసి వేటు

**న్యూఢిల్లీ, నవంబరు 20:** ఉత్తరప్రదేశ్ పోలీసులపై కేంద్ర ఎన్నికల సంఘం సీరియస్ అయింది. ఎన్నికల నిబంధనలను అతిక్రమించారని వారిపై క్రమశిక్షణ వేటువేసింది. ఎక్కువమంది అధికారులను కూడా సస్పెండ్‌చేయాలని ఆదేశించింది. కాన్పూర్ పరిధిలోని సిసాము అసెంబ్లీ నియోజకవర్గంలో పోలీస్ అధికారులు నిబంధనలు అతిక్రమించడంపై ఎన్నికల అధికారుల నివేదిక మేరకు సిఇసి రాజీవ్‌కుమార్ జిల్లా ఎన్నికల అధికారులు, ఎస్పీలకు ఆదేశాలిచ్చారు. పోలింగ్ సజావుగా కొనసాగించడంలో వీరు విఫలం అయినట్లు సిఇసికి ఫిర్యాదులు అందాయి. అన్నిరకాల ఫిర్యాదులపై చర్యలు తీసుకోవాలని సోషల్‌మీడియాలో వచ్చిన ఫిర్యాదులను కూడా పరిష్కరించాలని ఆదేశాలిచ్చారు. సమాజ్‌వాది అధ్యక్షుడు అఖిలేష్‌యాదవ్ ఓటర్లను పోలీసులు వేధిస్తున్న దృశ్యాలున్న విడియోలను పోస్టు చేయడంతో సిఇసి స్పందించారు.

చట్టవ్యతిరేకంగా పోలీసులు ఆధార్ ఐడిలు, వోటర్ కార్డులను తనిఖీచేయడంపై ఆయన ఫిర్యాదులుచేసారు. కాన్పూర్‌కు చెందిన సబ్ ఇన్‌స్పెక్టర్లు మొత్తంగా ఈ చర్యల్లో ఉన్నందున వారిని సస్పెండ్‌చేసినట్లు తెలిపారు. బుర్ఖాలు ధరించిన పురుషులు కొందరు ఓట్లకు వస్తే వారిని అడ్డగించారని బుర్ఖాలో వచ్చినవారిని తనిఖీచేయకపోతే బోగస్ ఓట్లు ఎక్కువ పడతాయని, అందువల్లనే నిష్పాక్షిక ఎన్నికకోసం తనిఖీలు చేసినట్లు బిజెపికి చెందిన అఖిలేష్‌కుమార్ అవస్థి సిఇకు లేఖరాసారు. మొత్తం తొమ్మిది అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఉదయం ఏడు గంటలకే పోలింగ్‌ప్రారంభం అయింది.

కతేహారి, కర్హాల్, మీరాపూర్, ఘజియాబాద్‌లలో కూడా సజావుగానే ఓటింగ్ జరుగుతోంది. కుందర్కిలో కూడా ఎలాంటి ఘర్షణలు లేవని అధికారులు ప్రకటించారు.

## ఆధార్ ధ్రువీకరణ, వెరిఫికేషన్‌ల ద్వారా తొలగిపోయిన
## 5.8 కోట్ల నకిలీ రేషన్‌కార్డులు : వెల్లడించిన కేంద్రం



**న్యూఢిల్లీ, నవంబరు 20:** డిజిటలైజేషన్‌వల్ల ప్రజాపంపిణీ వ్యవస్థలో భారీ స్థాయిలో మార్పులు వచ్చాయని, తద్వారా ఆహార భద్రతలో ప్రపంచానికే బెంచ్ మార్కును నెలకొల్పి నట్లయిందని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. ఈ వ్యవస్థ ద్వారా దేశంలో మొత్తంగా 80.6 కోట్ల మంది లబ్ధిదారులు ప్రయోజనం పొందుతుండగా ఆధార్ దృవీకరణ, ఈకెవైసీ వెరిఫికేషన్‌ల ద్వారా 5.8 కోట్ల నకిలీ రేషన్ కార్డులు తొలగిపోయాయని పేర్కొంది. కేంద్ర ఆహార మంత్రిత్వ శాఖ ప్రకారం ఇప్పటివరకు 20.4 కోట్ల రేషన్ కార్డుల డిజిటలీకరణ పూర్తయింది. దేశవ్యాప్తంగా 5.33 లక్షల చౌకధరల దుకాణాలకు ఈపోస్ పరికరాలు అందుబాటులో ఉన్నాయి. వీటి సాయంతో 99.8 శాతం కార్డులను ఆధార్‌తో అనుసంధానం చేయగా, 98.7 శాతం లబ్ధిదారుల ధ్రువీకరణ పూర్తయింది. మరోవైపు ఈ కెవైసీ ప్రక్రియతో ఇప్పటివరకు 64 శాతం లబ్ధిదారుల వెరిఫికేషన్ పూర్తయింది. ఆహార పదార్థాల సరఫరా విషంలోనూ ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా పకడ్బందీగా వ్యవహరిస్తోందని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. సరకు రవాణాను ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు వీలుగా వెహికల్ లొకేషన్ ట్రాకింగ్ సిస్టమ్‌ను రైల్వేలతో అనుసంధానించామని తెలిపింది. ఇక వన్ నేషన్ వన్ రేషన్ కార్డు పథకంలో లబ్ధిదారులు దేశంలో ఎక్కడైనా సరుకులు తీసుకునే అవకాశం కలిగిందని తెలిపింది.

# జాయింట్ చెక్‌పోస్టుపై ఆత్మాహుతి దాడి
### 12 మంది సెక్యూరిటీ సిబ్బంది, ఆరుగురు ఉగ్రవాదులు మృతి

**పెషావర్, నవంబరు 20:** పాకిస్థాన్‌లోని పెషావర్‌లో ఆత్మాహుతి బాంబు దాడుల్లో ఆరుగురు ఉగ్రవాదులు 12 మంది భద్రతా సిబ్బంది చనిపోయారు. పేలుడు సామగ్రి అమర్చిన వాహనాన్ని ఆత్మాహుతి బాంబర్ ఒకజాయింట్ చెక్‌పోస్టులోనికి దూసుకు పోనీయడంతో ఈ ఘోరం జరిగింది. ఖైబర్ ఫక్తూన్‌క్వా ప్రావిన్స్‌లో ఈ ఘాతుకానికి ఉగ్రవాదులు పాల్పడినట్లుఆర్మీ ప్రకటించింది. బన్ను జిల్లాలోని మలిఖేల్ ప్రాంతంలోని జాయింట్ చెక్‌పోస్టుపై దాడికి ఉగ్రవాదులు కుట్రలుపన్నారని, అనుకున్నట్లుగానే మందుపాతరలున్న వాహనాన్ని నడుపుతూ ఆర్మీ చెక్‌పోస్టులోకి దూసుకువచ్చారని ఈభారీ పేలుడులో అక్కడ ఉన్న 12 మంది సెక్యూరిటీ సిబ్బంది చనిపోయారన్నారు. ఈ పేలుడుధాటికి అక్కడే ఉన్న ఒక గోడ కూలిపోవడంతోపాటు పరిసరాల్లో ఉన్న మౌలికవసతులను కూడా దెబ్బతీసింది. ఇద్దరు సైనికులు అక్కడే చనిపోగా మరో పది మంది చికిత్సకు తరలిస్తుండగా చనిపోయారు. వెనువెంటనే ప్రతిఘటి స్తూజరిపిన కాల్పుల్లో ఆరుగురు చనిపోయారు. బెలూచిస్తాన్, ఖైబర్ ఫక్తూన్‌క్వా ప్రాదేశికాల్లో ఇటీవలికాలంలో ఉగ్రవాదం పెరిగిపోతున్న సంగతి తెలిసిందే. ఈ ఏడాది మొదటి త్రైమాసికంలోనే ఉగ్రవాదం 90శాతం పెరిగిందని మేధావుల సంస్థ ఒకటి ప్రకటించింది.

బెలూచిస్తాన్‌లో మొదలయిన జాయింట్ ఆపరేషన్లే లక్ష్యంగా ఈ దాడులు జరిగాయి. ప్రధాని షెహబాజ్ షరీఫ్‌మాట్లాడుతూ ఉన్నతస్థాయి కమిటీలో ఈనిర్ణయం తీసుకున్నామని, అనేక మంది మంత్రులు, ముఖ్యమంత్రులు, ఆర్మీ చీఫ్‌జనరల్ సయ్యద్‌ఆసిమ్‌మునీర్, సీనియర్ అధికారులు సమక్షంలో ఈ నిర్ణయం జరిగిందని, జాయింట్ ఆపరేషన్‌ను నిర్వీర్యంచేయాలనే ఉగ్రమూకలు ఈ దాడిచేసారన్నారు.



## ఏడుజిల్లాల్లో మొబైల్ ఇంటర్నెట్ సేవలు నిలిపివేత

**ఇంఫాల్, నవంబరు 20:** రాష్ట్రంలో నెలకొన్న హింసాత్మక వాతావరణం దృష్ట్యా మొత్తం ఏడు జిల్లాల్లో మొబైల్ ఇంటర్నెట్ సేవలను నిలిపివేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. రోజురోజుకూ హింస పెరుగుతున్నందున కఠిన చర్యలు తప్పవని 16నుంచి బంద్ అయిన ఇంటర్నెట్‌సేవలను మరో మూడురోజులపాటు నిలిపివేస్తున్నట్లు అధికారులు తెలిపారు. సంఘవ్యతిరేక శక్తులు ఇంటర్నెట్ సాయంతో విద్వేషాలు ప్రచారంచేసి శాంతిభద్రతల సమస్యను సృష్టిస్తున్నట్లు తెలిపారు. ఇంఫాల్ వెస్ట్, ఇంఫాల్ ఈస్ట్, కాక్చింగ్, బిష్ణుపూర్, తౌబ మాల్, చురచాంద్‌పూర్, కాంగ్‌పోక్పి ప్రాంతాల్లో ఇంటర్నెట్ సేవలు నిలిచిపోతాయని వెల్లడిం చారు. బ్రాడ్‌బాండ్‌తోపాటు మొబైల్ ఇంటర్నెట్ సేవలనుకూడా రాష్ట్ర యంత్రాంగం సస్పెండ్ చేసింది. అయితే హెల్త్‌కేర్‌సేవలు, విద్యాసంస్థలు ఇతర కార్యాలయాల్లో నెట్‌సేవలు స్తంభించడంతో వీటికి బ్రాడ్‌బాండ్ సేవలను పునరు ద్ధరించింది. తాత్కాలిక ఉపశమనం కింద ఉదయం ఐదునుంచి పదిగంటల వరకూ కర్ఫ్యూను సడలించింది. మణిపూర్‌లో ఎమ్మెల్యేలు, మంత్రుల ఇళ్లు దగ్ధంచేసి ధ్వంసంచేయడం, లూటీలకు పాల్ప డటంతో ప్రభుత్వం అనివార్యమైన చర్యలు చేపట్టింది. కర్ఫ్యూ సడలింపుల వేళల్లో బారులు తీరిన క్యూలు పెట్రోలు పంపులవద్ద కనిపించాయి. నిత్యావసర వస్తువుల కొనుగోలు కేంద్రాలవద్ద కూడా క్యూలలో నిలుచుని ఉన్న ప్రజలు కనిపించారు. విద్యాసంస్థలు మూసివేసారు. ఆర్మీ, పారామిలిటరీ, పోలీసులు కీలకప్రాంతాల్లో మొహరించారు.

తెలంగాణ ప్రభుత్వం
పురపాలక సంఘ కార్యాలయము బాన్సువాడ, జిల్లా కామారెడ్డి
ఇ-ప్రొక్యూర్‌మెంట్ షార్ట్ టెండర్ నోటీసు
నెం.యం.సి.బి/ఈ1/43/2024-25 తేది: 20.11.2024
పురపాలక సంఘం బాన్సువాడ కమిషనర్ గారిచే ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫాం ద్వారా ఆన్‌లైన్ టెండర్ పిలవడం జరిగింది. 1) మొత్తం పనులు: (01). 2) పని వివరములు: బాన్సువాడ మునిసిపల్ పరిధిలో అభివృద్ధి పనుల నిమిత్తం రూ.4.98 లక్షలు. 3) బిడ్ డౌన్‌లోడ్ ప్రారంభ తేది మరియు సమయం: 21.11.2024 ఉ.11.00 గంటలకు. 4) బిడ్ డౌన్‌లోడ్ ముగింపు తేది మరియు సమయం: 25.11.2024 సా.4.00 గంటలకు. ఇతర వివరముల కొరకు http://tender.eprocurement.gov.in చూడగలరు మరియు కార్యాలయ పనివేళల యందు ఫోన్ నం.6305996373 నకు సంప్రదించగలరు.
సం/- కమిషనర్, పురపాలక సంఘం బాన్సువాడ
DIPR.No.6811-PP/CL/Advt/1/2024-25, తేది: 20.11.2024

BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL-1
3rd Floor, Triveni Complex, Abids at : Hyderabad
O.A.No.320 OF 2024
Between:
State Bank of India, Stressed Assets Recovery Management Branch (SARB-2), 1-8-563/1, 1st Floor, Opp: Sandhya Theatre, RTC "X" Roads, Chikkadapally, Hyderabad, rep.by it's Chief Manager .....Applicant
AND
K.Yogesh Commission Agent, Seeds & Fertilizers, Rep. by its Proprietor Sri.Kadam Laxmana Rao and 2 others .....Defendant
To
1. K.Yogesh Commission Agent, Seeds & Fertilizers, Rep. by its Proprietor Sri. Kadam Laxmana Rao, Major, Male Gandhigunj, Bhainsa, Adilabad District-504 103.
2. Sri Kadam Laxmana Rao S/o Sri Pothaji Patel, Major, Male, R/o 2-03/1, Chandi Bhainsa, Adilabad District-504 103.
3. Sri Mangesh Laxmana Rao Kadam S/o K.Laxmana Rao, Major, Male, R/o. 2-03/1, Chandi Bhainsa, Adilabad District-504 103.
Whereas the above-named Applicant has filed the above said OA against the defendants under Sec.19 of RDDB & FI Act, 1993 for recovery of claim of Rs.63,70,033/- together with current future interest and other reliefs and the same is posted to 20.12.2024 for your appearance either in person or by an Advocate and file your objections if any before the above said Tribunal on the above said date at 10.30 AM failing which the matter will he determined in your absence.
// BY ORDER OF THE TRIBUNAL// Sd/- The Hon'ble Registrar,
DRT-1, 3rd Floor, Triveni Complex, Palace Heights, Abids, Hyderabad.

## పెళ్లికి నిరాకరించిందని
# టీచర్ హత్య

**చెన్నై, నవంబరు 20:** తమిళనాడులో ఘోరం జరిగింది. తంజావూర్‌జిల్లాలో 26 ఏళ్ల స్కూల్ టీచర్ రమణి హత్యకు గురయింది. 30 ఏళ్ల మదన్ అనేవ్యక్తి ఆమెను హతమార్చాడు. వివరాల్లోకివెళితే మల్లీపట్టణం ప్రభుత్వ స్కూలులో రమణి టీచర్‌గాపనిచేస్తోంది. ఇటీవలే రమణి మదన్ కుటుంబసభ్యులు పెళ్లికోసం చర్చలు జరిపారు. కానీ పెళ్లిప్రతిపాదనలను రమణి నిరాకరించింది. దీనితో ఆవేశానికి గురయిన మదన్ ఆమెపై అటాక్‌చేసినట్లు పోలీసులు తెలిపారు. వ్యక్తిగత కక్షతోనే మదన్ దాడి చేసినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. నిందితుడిని అరెస్టుచేసిన పోలీసులు ఆతడిని ప్రశ్నిస్తున్నారు. మెడపై తీవ్ర గాయాలయిన రమణిని ఆసుపత్రికి తరలించారు. కానీ ఆమెమార్గమధ్యంలోనే ప్రాణాలు విడిచింది. పెళ్లికి రమణి నిరాకరించడంతో ఆమె స్కూలుకు వెళ్లిన మదన్‌తన చేతుల్లో ఉన్న పదునైన ఆయుధంతో మెడపై దాడిచేసాడు.

# సంచిలో చుట్టిపడేసిన దళితయువతి మృతదేహం



## బిజెపి, సమాజ్‌వాది పార్టీలమధ్య-చిచ్చు

**లక్నో, నవంబరు 20:** రాష్ట్రంలోని కర్హాల్ నియోజకవర్గంలో సంచిలో చుట్టిపడేసిన ఒకదళిత యువతి మృతదేహాన్ని పోలీసులు గుర్తించారు. ఉప ఎన్నిక సమయంలో ఈయువతి మృతి ఇపుడు బిజెపి, సమాజ్‌వాది పార్టీలమధ్యచిచ్చు రేపింది. యువతి తండ్రి ఫిర్యాదుమేరకు పోలీసులు కేసునమోదుచేసి ప్రశాంత్‌యాదవ్, మోహన్ కథేరియా అనే ఇద్దరునాయకులను అరెస్టుచేసారు. వీరిద్దరే తన కుమార్తెను హత్యచేసారని ఆమె బిజెపికి ఓటు వేయాలనుకుంటే వీరంతా వచ్చి సైకిల్‌కు వేయాలని ఒత్తిడిచేసారని, ఆమె వేయనని చెప్పిందని బిజెపి వల్లనే తనకు పిఎం ఆవాస్‌యోజనలో ఇల్లు వచ్చిందని అందుకు తాను బిజెపికే ఓటువేస్తానని చెప్పడం ఈ నేతలకు నచ్చలేదని అందుకే తన కుమార్తెను హత్యచేసారన్నారు. ఈ యువతి మృతి ఉప ఎన్నికల పుణ్యమా అని బిజెపి, సమాజ్‌వాది పార్టీలమధ్యఅగ్గిరాజుకుంది. సమాజ్‌వాది పార్టీ నాయకుడు ప్రశాంత్‌యాదవ్ ఆతడి అనుయాయులు దారుణంగా ఒక దళిత బిడ్డను హత్యచేసారని, సైకిల్‌కు ఓటువేయలేదనే హత్యయు పాల్పడినట్లు రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు భూపేంద్ర చౌదరి వెల్లడించారు.

సీనియర్ సమాజ్‌వాది పార్టీ నాయకులు,పార్టీ కర్హాల్ అభ్యర్థి తేజ్‌ప్రతాప్ యాదవ్‌లు మాట్లాడుతూ ఈ సంఘటనపై సమగ్ర దర్యాప్తు జరగాలని ఎక్స్‌లో పోస్టుపెట్టారు. నిందితులు ఎవరైనా సరే కఠిన శిక్ష పడాల్సిందేనని అన్నారు. యుపిలో తొమ్మిది అసెంబ్లీ నియోజకవర్గాలకు నేడు ఉప ఎన్నికలు జరుగుతున్న తరుణంలో ఈ హత్య వివాదం రెండుపార్టీల్లో తీవ్రస్థాయి విమర్శలకు తావిచ్చింది. సిట్టింగ్ ఎమ్మెల్యేలు లోక్‌సభకు ఎన్నిక కావడం,మాజీ సీఎం అఖిలేష్‌యాదవ్ కర్హాల్ నియోజకవర్గంనుంచి గతంలో ఎన్నికయి తర్వాత లోక్‌సభకు కన్నౌజ్‌నుంచి ఎన్నికవడం జరిగింది. తాజాగా జరిగిన ఈ హత్యోదంతం ఇపుడు కర్హాలోనేకావడంతో బిజెపికి అస్త్రం లభించినట్లయింది. ఓటర్లను పోలింగ్ బూత్‌లకు రాకుండా ఓటర్లు అడ్డుకుంటున్నారని సమాజ్‌వాదినేత అఖిలేష్ యాదవ్ విమర్శిస్తూవచ్చారు. అయితే బిజెపి కూడా ఇందుకుప్రతిగా నియోజకవర్గంలో ఓటమి భయంతోనే ఈవిమర్శలుచేస్తోందని ఆరోపించింది.



ప్రెస్‌క్లబ్‌లో అభివాదం చేస్తున్న వెంకటేష్ చౌహాన్, శరత్‌నాయక్, మాజీమంత్రి రవీంద్రనాయక్ తదితరులు

# అమాయక లంబాడాలను బలిపశువు చేయొద్దు

## బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్‌పై గిరిజన సంఘాల మండిపాటు

**హైదరాబాద్ నవంబరు 20,ప్రభాతవార్త:** లగచర్ల ఘటనలో బిఆర్ఎస్ పార్టీ అమాయక లంబాడా ప్రజలను బలి పశువులను చేస్తుందని పలువురు గిరిజన సంఘం నాయకులు ఆరోపించారు. ఈమేరకు బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో గిరిజన శక్తి తెలంగాణ రాష్ట్రం ఆధ్వర్యంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి గిరిజన శక్తి వ్యవస్థాపక అధ్యక్షుడు వెంకటేష్ చౌహాన్, రాష్ట్ర అధ్యక్షుడు శరత్ నాయక్, మాజీ ఎంపీ రవీందర్ నాయక్‌లతో పాటు వివిధ గిరిజన సంఘాలనాయకులు పాల్గొని మాట్లాడుతూ కొడంగల్ నియోజకవర్గ లగచర్ల పరిసర గ్రామాలకు సంబంధించిన భూములను రాష్ట్ర ప్రభుత్వం ఇండస్ట్రియల్ పార్క్ కోసం భూసేకరణ చేసే ప్రక్రియను గత కొంతకాలంగా చేపట్టిందని అన్నారు. ఈక్రమంలో నవంబర్ 11న బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి తన అనుచరులతో కలిసికట్టు పథకం ప్రకారం జిల్లా కలెక్టర్, సంబంధిత అధికారులపై దాడులు చేయడం జరిగిందని ఆరోపించారు. గ్రామాలకు సంబంధం లేని వాళ్ళు భూమి లేని వాళ్ల ఈ ఘటనలో ముఖ్యపాత్ర పోషించడం జరిగిందని తెలిపారు. దీనికి పూర్తి బాధ్యత బిఆర్ఎస్ పార్టీ దేనని వెంటనే దీనిపై విచారణ జరిపించాలన్నారు. బిఆర్ ఎస్‌పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల తోనే అధికారులపై దాడులు జరిగాయని వెంటనే అతనిని అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు అంజయ్య నాయక్, గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ రామ్ నాయక్, గిరిజన శక్తి వర్కింగ్ ప్రెసిడెంట్ సురేందర్ సింగ్ నాయక్, గిరిజన శక్తి రాష్ట్ర ఉపాధ్యక్షుడు రమేష్ నాయక్, ఓయూ గిరిజన శక్తి అధ్యక్షులు హనుమంతు నాయక్, మహేష్, అమర్ సింగ్ నాయక్ గిరిజన శక్తి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు గాంధీభవన్‌లో ఉపముఖ్యమంత్రి భట్టితో ముఖాముఖి

**హైదరాబాద్, నవంబరు 20,ప్రభాతవార్త:** మంత్రులతో ముఖాముఖీ కార్యక్రమంలో పాల్గొనేందుకు గురువారం ఉదయం 11గంటలకు ఉపముఖ్య మంత్రి భట్టి విక్రమార్క గాంధీభవన్‌కు వస్తున్నారు. మధ్యాహ్నం ఒంటిగంట వరకు ప్రజా సమస్యలను విని ఏదైనా విన్నపాలు ఉంటే స్వీకరిస్తారు. అనంతరం మధ్యాహ్నం 3గంటలకు జరిగే టిపిసిసి విస్తృత స్థాయి సమావేశంలో ఆయన పాల్గొంటారు. టిపిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్ అధ్యక్షతన ఈ విస్తృత స్థాయి సమావేశం జరుగుతుంది. ఈ సమావేశంకు ఉపముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పిఎసి పిఈసి, అనుబంధసంఘాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, అధికార ప్రతినిధులు, మాజీ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్సీలు, పార్టీ సీనియర్ నాయకులు పాల్గొంటారు.

# దక్షిణాన పేదల ఇళ్ల నిర్మాణానికి ప్రాధాన్యతనివ్వండి

## గోవాలో జరిగిన పార్లమెంట్ స్థాయి సంఘం సమావేశంలో చామల కిరణ్

**హైదరాబాద్, నవంబరు 20,ప్రభాతవార్త:** దక్షిణ భారతదేశంలో పేదల ఇళ్లనిర్మాణంకు ప్రాధాన్యత ఇవ్వాలని అంతేకాదు పట్టణాలలో మౌలిక వసతులు కల్పించేందుకు అత్యధిక నిధులు కేటాయించాలని ఎంపి చామలకిరణ్‌కుమార్‌రెడ్డి అన్నారు.పార్లమెంట్ స్థాయిసంఘం కమిటి క్షేత్ర స్థాయి సందర్శనలో భాగంగా బుధవారం గోవాను సందర్శించారు. ఛైర్మన్ మాగుంట శ్రీనివాసులు రెడ్డి నేతృత్వంలో గృహనిర్మాణం పట్టణ వ్యవహారాల స్థాయి సంఘం సమావేశం జరిగింది. దక్షిణ భారతదేశంలో మౌలిక వసతుల కల్పనకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తే ఇక్కడి నగరాలు ఎకనామిక్ గ్రోత్ ఇంజన్స్‌గా మారుతాయని చామల ఆశాభావం వ్యక్తం చేశారు.

# నేడు ఉమ్మడి వరంగల్ జిల్లాలో డెడికేటెడ్ కమిషన్ బహిరంగ విచారణ

## త్వరలోనే మిగిలిన జిల్లాల్లో పర్యటనలు పూర్తి చేస్తాం: చైర్మన్ వెంకటేశ్వరరావు





బుధవారం వివిధ పార్టీల నుంచి వినతులను స్వీకరిస్తున్న కమిషన్ చైర్మన్ వెంకటేశ్వరరావు

**హైదరాబాద్, నవంబరు 20, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన డెడికేటెడ్ కమిషన్ బహిరంగ విచారణను కొనసాగిస్తోంది. స్థానిక సంస్థల్లో బీసీలకు రిజర్వేషన్ కేటాయించేందుకు సమగ్రమైన నివేదిక ఇవ్వడానికి ప్రయత్నం చేస్తున్నామని డెడికేటెడ్ కమిషన్ ఛైర్మన్ బూసాని వెంకటేశ్వర రావు తెలిపారు. బుధవారం డెడికేటెడ్ కమిషన్ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల నుంచి, బీసీ సంఘాలు, బీసీ మేధావుల నుంచి వినతిపత్రాలు స్వీకరించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. మీడియా సమావేశంలో డెడికేటెడ్ కమిషన్ కార్యదర్శి బడుగు సైదులు, ఎంబీసీ కార్పొరేషన్ సీఈవో అలోక్ కుమార్ పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నియమించిన డెడికేటెడ్ కమిషన్ బృందం ఇప్పటివరకు ఐదు ఉమ్మడి జిల్లాల్లో పర్యటించి అక్కడి ప్రజలు, స్వచ్ఛంధ సంస్థలు, బీసీ కుల సంఘాలు, మేధావుల నుంచి సమాచారం తీసుకున్నామని చెప్పారు. నేడు(గురువారం) వరంగల్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఉమ్మడి వరంగల్ జిల్లాకి సంబంధించిన బహిరంగ విచారణ నిర్వహిస్తున్నా మని తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధి లోని వారంతా తమ అభ్యర్థనలను కమిషన్‌కి అందించవచ్చని ఛైర్మన్ సూచించారు. జిల్లాలో ప్రజలనుంచి అనూహ్యమైన స్పందన వస్తుందని, త్వరలో మిగిలిన జిల్లాల్లోనూ పర్యటించి వివరాలు తెలుసుకుంటామని ఛైర్మన్ వెంకటేశ్వరరావు స్పష్టం చేశారు. తాము ఊహించిన దాని కన్నా ఎక్కువగా వినతిపత్రాలు వస్తున్నాయన్నారు. కుల గణన పూర్తి వివరాలు వచ్చిన తర్వాత .. వాటన్నింటిని పరిగణనలోకి తీసుకుని బీసీలకు రాజకీయ రిజర్వేషన్ల కోసం ఎలాంటి న్యాయపరమైన సమస్యలు తలెత్తకుండా నివేదికను అందించే ప్రయత్నం చేస్తున్నామని చెప్పారు. బుధవారం బిజెపి బీసీ సెల్ నాయకులు, వివిధ కుల సంఘాల నేతలు కమిషన్ ను కలిసి వినతి పత్రాలు అందించారని చెప్పారు. రాష్ట్రంలోని బీసీ జనాభా లెక్కల ప్రకారం బీసీలకు రిజర్వేషన్లు కేటాయించాలని కోరారు.

# డిసెంబరు9 నుంచి ఓపెన్ స్కూలింగ్ వృత్తివిద్యా కోర్సు పరీక్షలు

## పరీక్షల షెడ్యూల్‌ను ప్రకటించిన ఎన్ఐవోఎస్

**హైదరాబాద్, నవంబరు 20, ప్రభాతవార్త:** రాష్ట్రంలో నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఓపెన్ స్కూలింగ్(ఎన్ఐవోఎస్) ద్వారా కొనసాగుతున్న విద్యార్థులకి డిసెంబర్-2024 వృత్తి విద్యా కోర్సుల పరీక్షల షెడ్యూల్‌ను విడుదల చేసింది. డిసెంబర్ 9 నుంచి 20 వరకు జరుగుతాయని ఎన్ఐవోఎస్ ప్రాంతీయ సంచాలకులు పరమ్ ప్రీత్ సింగ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షలకి హాజరయ్యే వారు ఎన్ఐవోఎస్ అధికారిక వెబ్‌సైట్ ఎన్ఐవోఎస్.ఏసీ.ఇన్ నుంచి పరీక్షల పూర్తి షెడ్యూల్‌ను డౌన్‌లోడ్ చేసుకోవచ్చని సూచించారు. పరీక్షార్థులు తమ పరీక్షా కేంద్రాలకు నిర్ణయించిన తేదిలు మరియు సమయాలకు హాజరు కావల్సి ఉంటుందని ప్రకటనలో స్పష్టం చేశారు. మరిన్ని వివరాల కోసం సందేహాల నివృత్తికి ఎన్ఐవోఎస్ అధికారిక హెల్ప్‌లైన్ 040-24752859, 040-24750712లో సంప్రదించాలని సూచించారు.

# క్రాఫ్ట్, మ్యూజిక్ టీచర్ల 1:2 జాబితా విడుదల

## 27 నుంచి 29 వరకు సర్టిఫికేషన్ వెరిఫికేషన్

## ట్రిబ్ ఛైర్మన్ బడుగు సైదులు

**హైదరాబాద్, నవంబరు 20, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని తెలంగాణ రెసిడెన్షియల్ ఇన్‌స్టిట్యూట్స్ రిక్రూట్‌మెంట్ బోర్డు(టీఆర్ఈఐఆర్‌బీ) ద్వారా నిర్వహించిన పరీక్షల్లో క్రాఫ్ట్, మ్యూజిక్ టీచర్ల 1:2 జాబితాను బుధవారం విడుదల చేశారు. 1!2 జాబితాలో ఉన్న అభ్యర్థులకి ఈ నెల 27 నుంచి 29 వరకు సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను నిర్వహించనున్నారు. సర్టిఫికెట్ వెరిపికేషన్ సమయంలో మెరిట్ అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికేట్స్‌తో హాజరు కావాలి ట్రిబ్ ఛైర్మన్ బడుగు సైదులు బుధవారం ఒక ప్రకటనలో సూచించారు. గురుకులాల్లో క్రాఫ్ట్, మ్యూజిక్ టీచర్ల పోస్టుల భర్తీ కోసం 1: 2 జాబితా విడుదల చేశామని ట్రిబ్ ఛైర్మన్ బడుగు సైదులుఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 27 నుంచి 29 వరకు మాసాబ్‌ట్యాంక్ లో ఉన్న డీఎస్ఎస్ భవన్ లో జరిగే సర్టిఫికేషన్ వెరిఫికేషన్‌కు హాజరు కావాలని ప్రకటనలో తెలిపారు.

అభ్యర్థులు ట్రిబ్ వెబ్‌సైట్‌లో ఫలి తాలు చెక్ చేసుకోవాలని సూచించారు. అభ్య ర్థులు నమోదు చేసుకున్న ఫోన్ నెంబర్లకు మెసెజ్‌లు పంపిస్తామని, ఒరిజినల్ సర్టిఫికేట్స్‌తో రావాలని ఆయన సూచించారు.

# గాంధీ, నెహ్రూ త్యాగాల చరిత్రను వక్రీకరిస్తున్న బిజెపి

## దేశం ఐక్యంగా నిలబెట్టేందుకు రాహుల్‌తో పాటు సేవాదళ్ చేస్తున్న కృషి శ్లాఘనీయం : ఏఐసిసి ఇంచార్జీ దీపాదాస్

## గుజరాతీలు దేశాన్ని లూటీ చేస్తున్నారు : సేవాదళ్ జాతీయ అధ్యక్షుడు లాల్‌జి దేశాయి

## గాంధీభవన్‌లో సేవాదళ్ శతాబ్ది ఉత్సవాలు

### టిపిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్



బుధవారం గాంధీభవన్‌లో జరిగిన సేవాదళ్ శతాబ్ది ఉత్సవంలో మాట్లాడుతున్న మహేష్‌కుమార్ గౌడ్,ఎఐసిసి ఇంచార్జి దీపాదాస్

**హైదరాబాద్, నవంబరు 20,ప్రభాతవార్త:** మహాత్మాగాంధీ,నెహ్రూలు దేశంకోం చేసిన త్యాగాల చరిత్రను బిజెపి వక్రీకరిస్తూ తప్పుడు ప్రచారం చేస్తున్నదని,ఈ రాజకీయ కుట్రను తిప్పిగొట్టాల్సిన బాధ్యత కాంగ్రెస్‌శ్రేణులపై ఉందని ముఖ్యంగా సేవాదళ్ కార్యకర్తలు నాయకులు నడుం కట్టాలని టిపిసిసి అధ్యక్షుడు బొమ్మ మహే ష్‌కుమార్ అన్నారు. బుధవారం గాంధీభవన్‌లో సేవాదళ్ శతాబ్ది ఉత్సవాలలో భాగాంగా తెలంగాణ సేవాదాళ్ అధ్యక్షుడు జితేందర్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ముఖ్యఅతిథిగా అఖిల భారత సేవాదళ్ అధ్యక్షుడు లాల్‌జి దేశాయ్, ఎంపి అనిల్ యాదవ్, ప్రభుత్వ సలహాదారు కేశవ రావు,మాజీ పిసిసి అధ్యక్షుడు వి.హనుమం తరావు, మధు యాష్కీ, ఆర్యవైశ్య చైర్మన్ కల్వల సుజాత, హాజరైన ఈ సమావేశంలో మహేష్ కుమార్ మాట్లాడుతూ రాహుల్‌గాంధీని ప్రధాన మంత్రిని చేయాలనే లక్ష్యంతో సేవాదళ్ కార్యక్రమాలు ఉండాలని ఆయన కోరారు. రాహుల్‌గాంధీ దేశాన్ని ఐక్యంగా ఉంచేందుకు పాదయాత్ర చేశారని ఆయన గుర్తుచేశారు. కాంగ్రెస్‌పార్టీలో అనుబంధ సంఘాలకు అత్యంత ప్రాధాన్యత ఉంటుందని ఆయన అన్నారు. సేవాదల్ కాంగ్రెస్ పార్టీలో చాలా ముఖ్యమైన భూమిక పోషించింది అని అన్నారు. తెలంగాణలో అనుబంధ సంఘాల చైర్మన్‌లకు కార్పొరేషన్ చైర్మన్ పదవులు ఇచ్చి గౌరవించామని ఆయన తెలిపారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కార్యకర్తల కృషి ఫలితంగా ఏర్పడిందని ఆయన అన్నారు. మీ కష్టాలకు తగ్గ ఫలితాలు ఉంటాయని ఆయన తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక సిఎం రేవంత్‌రెడ్డి ,డిప్యూటీ సిఎం భట్టివిక్రమార్క నిత్యం ప్రజల్లో ఉంటూ సేవలు అందిస్తున్నారు. రైతులందరికి రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేయ డానికి 18వేల కోట్లు ప్రభుత్వం వ్యయం చేసిందని అన్నారు.

పదేళ్ళలో కేసిఆర్ ప్రభుత్వం చేయలేని పనులు కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాదిలో చేసింది అంతేకాదు 50వేల ఉద్యోగాలు నియామకం చేసినఘనత తెలిపారు. ఏఐసిసి ప్రధాన కార్యదర్శి, తెలంగాణ ఇంచార్జీ దీపాదాస్ మున్షీ మాట్లాడుతూ దేశం ఐక్యం చేసేందుకు రాహుల్ గాంధీ భారత్‌జోడ్ యాత్ర నిర్వహిం చారు. ఆ సమయంలో సేవదళ్ చేసిన సేవ శ్లాఘనీయమైందని దీప అన్నారు. సేవాదళ్ బాధ్యత చాలా గొప్పది నెహ్రూ అధ్యక్షులుగా మొదలైన సేవాదళ్ ప్రస్థానం అనేక గొప్ప కార్యక్ర మాలను చేసిందని ఆమె గుర్తుచేసుకు న్నారు. కాంగ్రెస్‌లో పనిచేసేవారికి తప్పకుండా గౌరవం దక్కుతుందని ఆయన అన్నారు. కరోనాసమ యంలో సేవాదళ్ అద్భుతమైన సేవ చేసిందని ఆమె గుర్తుచేశారు. సేవాదళ్ వందసంవత్సరాల ఉత్సవాలలో జాతీయ అధ్యక్షుడు లాల్‌జి దేశాయి మాట్లాడుతూ గుజరాతీలు దేశాన్ని లూటీ చేస్తున్నారని ఆరోపించారు. మోడీని,అమిత్‌షాను గద్దెదించాలని వారు ఈ దేశానికి శనిలా పట్టుకు న్నారని అన్నారు. మాజీ ఎంపి మధుయాష్కీ మాట్లాడుతూ దేశంలో ఆర్ఎస్ఎస్‌కు ధీటుగా సేవాదళ్ పటిష్ఠంగా ఉందని లౌకికభావాలు వ్యాప్తిచేయడంతోపాటు ప్రజల్లోశాస్త్రీయ విజ్ఞానం పెంచడానికి నిరంతరం పనిచేస్తున్నదని ఆయన తెలిపారు. వచ్చే ఐదేండ్లు కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి సేవాదళ్ మరింత పనిచేయాలని కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రాష్ట్రంలో సేవాదళ్ కార్యకలాపాలు తగ్గిపోయాయని ఆయన అన్నారు.

రాజ్యసభసభ్యుడు అనిల్ యాదవ్ మాట్లాడుతూ సేవాదళ్ లేనిదే కాంగ్రెస్ లేదని ఆయన అన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి అభివృద్ధి సంక్షేమపథకాలు ఎన్నో కొత్తవి ఆవిష్కరించారని వాటిని ప్రజల్లోకి తీసుకొని వెళ్ళాలని ఆయన సేవదళంకు హితవు చెప్పారు. వి.హనుమంతరావు మాట్లాడుతూ రాజీవ్‌గాంధీ సేవాదళ్ నుంచి తన ప్రస్థానం మొదలు పెట్టి ప్రధాన మంత్రిగా ఎదిగారని ఆయన తెలిపారు. గ్రామ స్థాయిలో కూడా కష్టాలలో ఉన్న వారికి సేవ చేయాలి అని అన్నారు.

# జాతీయ రహదారుల నిర్మాణంలో వేగం పెంచండి

## ఖమ్మం-దేవరపల్లి రోడ్డు 2025 మేకు పూర్తి చేయాలి

## మర్రిచెట్టు తొలగింపుపై అటవీశాఖ అనుమతులు తీసుకోండి

## ఎన్‌హెచ్ఏ అధికారులతో సమీక్ష జరిపిన ఆర్అండ్‌బి మంత్రి కోమటిరెడ్డి వెంకరెడ్డి



బుధవారం అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న ఆర్అండ్ బి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**హైదరాబాద్,నవంబరు20,ప్రభాతవార్త:** జాతీయ రహదారులను గత ప్రభుత్వం పదేళ్ళు పూర్తిగా నిర్లక్ష్యం చేయడంతో రాష్ట్రంలో జాతీయ రహదారుల నిర్మాణం, అభివృద్ధి కుంటుపడి ప్రజలు దినదినగండంగా ప్రమాదాలతో సావాసం చేస్తూ ఆ రోడ్లపై ప్రయాణిస్తూ ఇబ్బందులు పడుతున్నారని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీశాఖామాత్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆవేదనవ్యక్తం చేశారు.బుధవారం బంజారాహిల్స్ లోని మంత్రుల నివాస సముదాయంలో జాతీయ రహదారులపై నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడుతూ మంత్రి అధికారులు గతాన్ని పక్కనపెట్టి జాతీయ రహదారి నిర్మాణ పనులను పరుగులు పెట్టించాలని ఆదేశించారు. ఎన్ని ఇబ్బందులు ఉన్నప్పటికి జాతీయ రహదారుల నిర్మాణాలను ఆపొద్దని ఆయన సూచించారు. రోడ్ల విస్తరణలో చిన్న సమస్య వచ్చినా నా దృష్టికి తీసుకురావాలని మీకు 24గంటలు అందుబాటులో ఉంటానని అధికారులకు చెప్పారు. రోడ్డు విస్తరణలో మర్రిచెట్లు తొలగించేంప్పుడు అటవీశాఖ అనుమతులు తీసుకోవాలని మంత్రి సూచించారు. విజయవాడ నాగ్‌పూర్ సెక్షన్ (ఎన్.హెచ్.163జీ) నాలుగు వరుసలుగా నిర్మిస్తున్న గ్రీన్ ఫీల్డ్ రహదారికి సంబంధించి 8 ప్యాకేజీలు అవార్డు అయ్యాయని ఎందుకు ఆలస్యం అవుతుందని మంత్రి అధికారులను ప్రశ్నించారు. దీనికికి ఎన్.హెచ్.ఏ.ఐ ఆర్ఓ శివశంకర్, ప్రాజెక్ట్ డైరెక్టర్ నాగేశ్వర్ రావుస్పందిస్తూ 300 కిలోమీటర్లున్న ఈ రహదారిని మెగా ఇంజనీరింగ్ సంస్థ నిర్మిస్తున్నదని తెలిపారు. భూసేకరణలో ఎదురవుతున్న ఇబ్బందుల దృష్ట్యా, నిర్మాణ సంస్థ పనులు చేయడంలో జాప్యం జరుగుతుందని వారు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. భూసేకరణకు ఇబ్బందులు లేనిచోట వెంటనే పనులు మొదలు పెట్టడానికి మెగా ఇంజనీరింగ్ సంస్థకు చెపుతానని కోమటిరెడ్డి ఎన్‌హెచ్ అధికారులకు తెలిపారు. త్వరలోనే మంచిర్యాల, వరంగల్, ఖమ్మం జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ఏర్పాటు చేసి భూసేకరణను వేగవంతం చేసేలా చర్యలు చేపడతామని మంత్రి ఎన్‌హెచ్ ఏ అధికారులకు హామీ ఇచ్చారు. బ్రౌన్‌ఫీల్డ్ రోడ్డు రెండు వరసల నుంచి నాలుగువరసలకు విస్తరిస్తున్న హైదరాబాద్ - డిండి (ఎన్.హెచ్. 765) కి సంబంధించి 85 కిలోమీటర్లున్న రహదారి పనుల అలైన్‌మెంట్ పై ఒకటి రెండు రోజుల్లో ముఖ్యమంత్రి సమావేశం ఏర్పాటు చేసి తుది నిర్ణయం తీసు కొంటామని చెప్పారు. వెంటనే డీపీఆర్ సిద్ధం చేసి పనులు ప్రారంభించేలా చర్యలు చేపట్టాలని కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆదేశించారు. నాలుగు వరుసలుగా విస్తరిస్తున్న ఖమ్మం- దేవరపల్లి (ఎన్.హెచ్. 365జీజీ) గ్రీన్ ఫీల్డ్ రహదారి నాణ్యత ప్రమాణాలను ప్రతీరోజు పరీక్షించాలని ఏదైనా నాణ్యతాలోపం ఉంటే సంబంధిత సంస్థపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి అధికారుకు సూచించారు. 2025 మే లేదా జూన్ కల్లా పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి లక్ష్యం పెట్టారు. 6 వరుసలుగా నిర్మిస్తున్న కర్నూల్ - రాయచూర్ (ఎన్.హెచ్ 150సీ) గ్రీన్ ఫీల్డ్ రహదారి రెండు ప్యాకేజీలుగా పనులు జరుగుతున్నాయని, ఇందులో ఒక ప్యాకేజీ 38 కిలోమీటర్లు మరో ప్యాకేజీ 38 కిలోమీటర్లుగా ఉన్నాయని అధికారులు మంత్రికి రోడ్డు ప్రస్తుత పరిస్థితి వివరించారు. మొదటి ప్యాకేజీ పనులు వచ్చే యేదాది మేజూన్ కల్లా పూర్తవుతాయని, రెండవ ప్యాకేజీలో టన్నెల్స్ వంటి నిర్మాణాలు ఉన్నందున 2025 డిసెంబర్ కల్లా పూర్తవుతాయని మంత్రి దృష్టికి అధికారులు తీసుకువచ్చారు. హైదరాబాద్ మన్నెగూడ జాతీయ రహదారి కొంత బ్రౌన్ ఫీల్డ్, మరికొంత గ్రీన్ ఫీల్డ్ గా 45 కిలోమీటర్ల పొడవుతో నిర్మిస్తున్నమని అధికారులు తెలిపారు. హైదరాబాద్ - మన్నెగూడ (ఎన్.హెచ్163) రహదారి పనులు అవార్డు కావడంతో 15 రోజుల క్రితం పనులు ప్రారంభమైనాయని అధికారులు తెలిపారు. ఈ రహదారిపై అనేక ప్రమాదాలు జరిగి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని నాలుగువరసల రోడ్డు నిర్మాణం పనులను మరింత స్పీడప్ చేయాలని మంత్రి అధికారులకు సూచించారు.హైదరాబాద్ - నాగ్ పూర్ (ఎన్.హెచ్ 44) కు సంబంధించిన పనుల పురోగతిపై అధికారులను మంత్రి ప్రశ్నించారు. 17 కిలోమీటర్లు, 10 కిలోమీటర్లున్న రెండు ప్యాకేజీల గురించి మరియు హైదరాబాద్ బెంగళూర్ (ఎన్.హెచ్ 44) జాతీయ రహదారి పరిధిలో 12 కిలోమీటర్లున్న మూడో ప్యాకేజీ పనులు ఎక్కడి వరకు వచ్చాయని అడిగి తెలుసుకున్నారు. అయితే, రోడ్ వైడెనింగ్, ఫ్లైఓవర్ల నిర్మాణాల్లో భూసేకరణ ప్రధాన అడ్డంకిగా మారిందని అధికారులు మంత్రి దృష్టికి తెచ్చారు. మంత్రి స్పందిస్తూ రంగారెడ్డి జిల్లా కలెక్టర్ తో మాట్లాడి భూసేకరణకు ఉన్న అడ్డంకులపై చర్చించి సమస్యను పరిష్కరిస్తానని చెప్పారు. 4 వరుసల నుంచి 6 వరుసలుగా విస్తరిస్తున్న ఈ రహదారులు హైదరాబాద్ రాకపోకలు సాగించే ప్రయాణికులకు ట్రాఫిక్ ఇబ్బందుల నుంచి తక్షణ ఉపశమనం కలిగిస్తాయని అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. హైదరాబాద్ - విజయవాడ (ఎన్.హెచ్65) పై బ్లాక్ స్పాట్ల పనులు జరుగుతున్నాయని, వాటిని పూర్తి చేయడానికి ఇంకా రెండు సంవత్సరాల కాలపరిమితి ఉందని అధికారులు మంత్రి దృష్టికి తీసుకురాగా, రోజు పదుల సంఖ్యలో ప్రమాదాలు జరిగి ప్రయాణికులు ప్రాణాలు పోగట్టుకుం టున్నారని కాలపరిమితివంటి అంశాల గురించి ఆలోచించకుండా పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు.

# కాంగ్రెస్‌వి విజయోత్సవాలు కాదు..వంచనోత్సవాలు

## మోడీ పేరు కూడా ఉచ్ఛరించే అర్హత రేవంత్ రెడ్డికిలేదు: బిజెఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, నవంబరు20:** కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా అన్ని విధాలుగా మోసం చేసిందని బిజెఎల్పీనేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఆరో పించారు. కాంగ్రెస్‌వి ప్రజా పాలన విజయోత్సవాలు కాదు.. ప్రజా వంచన ఉత్సవాలు అని వ్యాఖ్యానించారు.ఒక అసమర్థుడు ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేస్తే రాష్ట్రం ఏ రకంగా దివాళా తీస్తుందో పాలన అస్తవ్యస్తంగా మారుతుందో... రేవంత్ రెడ్డిని ఒక ఉదాహరణగా చెప్పొచ్చునంటూ దుయ్యబట్టారు. బుధవారం బిజెపి తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.ప్రజలకు ఇచ్చిన హామీల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏ ఒక్కటీ నెరవేర్చలేదు ప్రజలకు చెప్పుకునేది ఏమీ లేదు. అందుకనే కాంగ్రెస్ విజయోత్సవాల సభలో.. రేవంత్ రెడ్డి ఏదోరకంగా ప్రతిపక్షాలపై దాడి చేయాలనే ఉద్దేశంతో ప్రధాని నరేంద్ర మోదీపై, కేంద్రమంత్రి కిషన్ రెడ్డిపై అభాండాలతో విరుచుకుపడ్డారని తప్పుపట్టారు. దేశం కోసం తన జీవితాన్ని త్యాగం చేసి, భారత్‌ను ప్రపంచంలో ఐదవ ఆర్థిక శక్తిగా నిలబెట్టేందుకు మోదీ అహర్నిశలు కృషి చేశారు. చేస్తున్నారు. అసలు నరేంద్ర మోదీ పేరు కూడా ఉచ్ఛరించే అర్హత రేవంత్ రెడ్డికి లేదన్నారు.కిషన్ రెడ్డిని మోదీ బానిస అంటూ విమర్శలు చేసిన రేవంత్ రెడ్డి... అసలు ఆయన ఎవరికి బానిసో గుర్తుతెచ్చుకోవాలన్నారు.రేవంత్ రెడ్డి... అదే సభలో సోనియా గాంధీ కాళ్ల కడిగి నెత్తిమీద పోసుకుంటానని వ్యాఖ్యానించాడు.ఆయన ముఖ్యమంత్రి పదవి ఎప్పుడు ఊడిపోతుందో తెలియదు కాబట్టే.. సోనియా గాంధీ కాళ్ల కడిగి ప్రసన్నం చేసుకుంటున్నడు అని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు సోనియా గాంధీని బలిదేవత అని సంబోధించి, ఈరోజు తన పదవిని కాపడుకోవడం కోసం సోనియా కాళ్ల కడిగి నెత్తిమీద పోసుకుంటానని వ్యాఖ్యానిస్తున్నరంటే ఎంతకు దిగజారారో తెలుస్తున్నదన్నారు. అప్పటి యూపీఏ ప్రభుత్వం అనాలోచితంగా రూపొందించిన ఏపీ పునర్విభజన బిల్లును ఏపీ, తెలంగాణ రాష్ట్రాలకు నష్టం జరగకుండా రూపొందించి ఉండాల్సిందని మాత్రమే ప్రధాని మోదీ మాట్లాడారు తప్పితే.. తెలంగాణ రాష్ట్రానికి వ్యతిరేకంగా ఏనాడూ మాట్లాడలేదన్నారు. పునర్విభజన చట్టం విషయంలో బిజెపి గురించి ప్రజలను తప్పుదోవ పట్టించేలా మాట్లాడటం సరికాదని హెచ్చరిస్తున్నామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం 11 నెలల పాలనలో ప్రజలకు ఏం చేశారో, ఏం సాధించారో ప్రజలకు తెలియజేయాలన్నారు.యువత, రైతులు, మహిళలు, నిరుద్యోగులు.. ఇలా అన్ని వర్గాల ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలు, 420 హామీలను అమలు చేయకుండా, రేవంత్ రెడ్డి ఏ మొహం పెట్టుకుని విజయోత్సవాలు జరుపుకుంటున్నట్లు? అని ప్రశ్నించారు.ప్రజలకు ఇచ్చిన హామీలను ఎగ్గొట్టి.. ఎగవేతల ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి పేరుతెచ్చుకున్నారు.ముఖ్యమంత్రి కాగానే మొదటి సంతకం 6 గ్యారంటీలపై పెట్టి, చట్టబద్ధత కల్పిస్తామని రేవంత్ రెడ్డి చెప్పిండు. బాండ్ పేపర్‌తో ప్రజల్లోకి వెళ్లిండు.అధికారంలోకి వచ్చి దాదాపు ఏడాది అవుతున్నప్పటికీ ఆరు గ్యారెంటీలకు చట్టబద్ధత కల్పించని రేవంత్ రెడ్డి అసమర్థ సీఎం కాదా?మోసపూరిత హామీలతో ప్రజలను మోసగించామని చెప్పి ఈ విజయోత్సవాలు జరుపుకుంటున్నారా? అని ప్రశ్నించారు. రేవంత్ సొంత నియోజకవర్గంలో ఫార్మా సిటీ పేరుతో గిరిజన బిడ్డలు, రైతుల భూములు గుంజుకోవడానికి చేస్తున్న అరాచకాలు చూసి ప్రజలు అసహ్యించుకుంటున్నరు.రాష్ట్రాన్ని మరింత అప్పులపాల్జేశారు.ఇదేనా మార్పు అంటే?ఆయా శాఖలవారీగా నెరవేర్చిన హామీలపై కాంగ్రెస్ ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలి. దీనిపై ఎక్కడ చర్చిం చేందుకైనా రెడీ.11 నెలల్లో రూ.75 వేల కోట్ల అప్పులు తీసుకొచ్చినందుకు కాంగ్రెస్ విజయో త్సవాలు జరుపుకునేది..? చెరువుల పరిరక్షణ పేరుతో హైడ్రాతో గ్రేటర్ హైద రాబాద్ పరిధిలో ఇండ్లను కూలగొట్టినందుకేనా కాంగ్రెస్ విజ యోత్సవాలు జరుపుకుం టున్నది?మూసీ సుందరీకరణ పేరుతో పేద ప్రజలు, దళితులు కట్టుకున్న ఇండ్లు కూల్చినందుకా..?మూసీ సుందరీకరణ పేరుతో లక్షా 50వేల కోట్లకు అంచనాలు పెంచి, మీ ఆస్థాన గుత్తేదారుల జేబులు నింపేదుకేనా విజయోత్సవాలు చేసుకుంటున్నది..? అని ప్రశ్నించారు.విపక్ష ఎమ్మెల్యేలను కాంగ్రెస్ పార్టీలోచేర్చుకుని చట్టాలకు తూట్లు పొడుస్తున్నందుకాకాంగ్రెస్ విజయోత్సవాలు జరుపుకుంటున్నది..? అని ప్రశ్నించారు.

# ప్రైవేటు ఇంటర్, డిగ్రీ కళాశాల సమస్యల పట్ల సానుకూలంగా ఉన్నాం

## కళాశాలల యజమానుల సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

**హైదరాబాద్, నవంబరు 20, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రైవేటు డిగ్రీ, ఇంటర్ కళాశాలలకు సంబంధించిన వివిధ సమస్యల పట్ల ఈ ప్రభుత్వానికి అవగాహన ఉందని.. వారి సమస్యలపట్ల సానుకూలంగా స్పందిస్తామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. బుధవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో ఉన్నత విద్యా మండలి చైర్మన్ బాలకృష్ణారెడ్డితోపాటు.. ప్రైవేటు కళాశాలల యజమానుల సంఘం సభ్యులతో డిప్యూటీ సీఎం సమావేశం అయ్యారు. కళాశాలల సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని తెలిపారు. రాష్ట్రంలో గడిచిన రెండు సంవత్సరాలుగా రాష్ట్ర ప్రభుత్వం నుండి ఫీజు రీయంబర్స్‌మెంట్ బకాయిలు విడుదల కాకపోవడంతోపాటు.. బకాయిల గురించి ఎన్ని సార్లు మంత్రులు, అధికార్ల చుట్టూ తిరిగినా, ముఖ్యమంత్రి గారిని ఎన్ని సార్లు కలుద్దాం అని ప్రయత్నించినా కనీసం సమయం ఇవ్వక పోవడం, మంత్రులు అధికారులు, ముఖ్యమంత్రి విద్యా సంస్థల సమస్యను కనీసం వినే ప్రయత్నం కూడా చేయకపోవడం, ఫీజు బకాయిలు ఒక్క రూపాయి కూడా విడుదల కాకపోవడంతో కళాశాలలు గత 4,5 నెలలు గా జీతాలు ఇవ్వలేని, భవనాల అద్దె చెల్లించలేని, వడ్డీల భారంతో , కొత్త అప్పులు పుట్టలేని పరిస్థితుల్లో కళాశాలలు నడపడం భారం అయిందని యాజమాన్యాలు చెబుతున్నాయి. రాష్ట్రంలో సుమారు 7 లక్షల మంది డిగ్రీ, పీజీ విద్యార్థులు నష్ట పోకుండా ఇన్నిరోజులు నెట్టుకు వచ్చామని కానీ ఇక తమ వల్ల కావడం లేదని పేర్కొంటూ యాజమన్యాలు ఈ నెల 19 నుంచి నివరధిక బంద్‌ను పాటిస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో బుధవారం యాజమాన్యాలతో ఉన్నత విద్యా మండలి చైర్మన్‌తో కలిసి ఉప ముఖ్యమంత్రి సచివాలయంలో చర్చలు జరిపారు.



# మహారాష్ట్రలో 58.22శాతం, జార్ఖండ్‌లో 67.59శాతం పోలింగ్

## రెండు రాష్ట్రాల్లోనూ ఎన్డీయేవైపే ఓటర్లమొగ్గు!



**న్యూఢిల్లీ, నవంబరు 20:** రెండురాష్ట్రాల్లోజరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో పోలింగ్‌శాతం ఆశాజనకంగా లేదని నాయకులు పెదవి విరుస్తున్నారు. మహారాష్ట్ర, జార్ఖండ్‌లో ఎన్డీయే కూటమిదే అధికార పగ్గాలని సర్వేలు అధికశాతం చెపుతున్న తరుణంలో ఒకే విడతగా మహారాష్ట్రలో 288 నియోజకవర్గాలకు జరిగిన ఎన్నికల్లో పోలింగ్‌ముగిసిన సమయానికి కేవలం 58.22శాతం మాత్రమే పోలింగ్ శాతం నమోదయింది. అదే జార్ఖండ్‌లో అయితే 67.59 శాతం ఓటింగ్‌జరిగింది. 2019 ఎన్నికల్లో నమోదయిన 67.04శాతాన్ని కూడా అధిగమించింది. మహారాష్ట్రలో 288 నియోజకవర్గాలు, జార్ఖండ్‌లో 38 నియోజకవర్గాలకు పోలింగ్‌ప్రశాంతంగాజరిగిందని ఎన్నికల సంఘంప్రకటించింది. ఉదయం ఏడు గంటలకు ప్రారంభం అయిన పోలింగ్ శాంతియుతంగా రెండు చోట్లా ముగిసిందని కేంద్రం ప్రకటించింది. అలాగే 15 రాష్ట్రాల్లో 15 అసెంబ్లీ నియోజకవర్గాలు ఒక పార్లమెంటు నియోజకవర్గానికి జరిగిన ఎన్నికలు కూడా ప్రశాంతంగా జరిగాయని సిఇసి రాజీవ్‌కుమార్ తెలిపారు. మహారాష్ట్రలో కోడ్ నిబంధనలు ఉల్లంఘించి బురఖాలు తనిఖీచేయడం, ఓటర్ ఐడి, ఆధార్ ఐడిలను తనిఖీచేయడం పోలీసుల పని కాదని సమాజ్‌వాదిపార్టీచేసిన ఆరోపణలపై ఎన్నికలసంఘం విచారణజరిపి నిబంధనలు అతిక్రమించిందని ఏడుగురు పోలిసు అధికారులపై క్రమశిక్షణ వేటువేసింది. మొరాదాబాద్; కాన్పూర్; ముజఫరానగర్‌లలో పోలీసు సిబ్బందిపై వేటు వేసింది. మావోయిస్టు పీడిత ప్రాంతాల్లోకూడా అంటే మహారాష్ట్రలోని గడ్చిరోలి, జార్ఖండ్‌లోని గిరిడి తదితర నియోజకవర్గాల్లోకూడా బారులు తీరిన ఓటర్లు తమ ఓటుహక్కు వినియోగించుకున్నారు. కాగా మహారాష్ట్రలో అక్కడక్కడా కొన్ని ఘర్షణలు జరిగాయి. ఎన్సీపీ అజిత్‌వర్గానికిచెందిన మాజీ మంత్రి చగన్ బుజబల్‌ను శరద్‌పవార్ వర్గీయులు పోలింగ్‌కేంద్రంలోకి వెళ్లనీయకుండా అడ్డుకున్నారు. భీడ్‌జిల్లాలోని పర్లి నియోజకవర్గంలో పోలింగ్‌బూత్ ధ్వంసంచేసారు. దీనితో కొంతసేపు ఓటింగ్ నిలిచింది. ఘట్నందూరు గ్రామంలోజరిగిన ఈ ఘటనకుకారణం తెలియరాలేదు. ఎన్సీపీ ఎస్పీనేత మాధవ్‌జాదవ్‌పై పర్లిటౌన్‌లోని బ్యాంక్ కాలనీ ప్రాంతంలో దాడిజరిగింది. నందుర్‌బార్ స్థానంలో ఈవిఎంలో సాంకేతిక సమస్యల కారణంగా కొంతసేపు పోలింగ్‌ను నిలిపివేసారు. కొత్తవాటిని ఏర్పాటుచేసిన తర్వాత పోలింగ్‌పుంరుద్ధరించారు.

**ఓటుహక్కు వినియోగించుకున్న సెలబ్రిటీలు**

కాగా మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా క్రికెట్ దిగ్గజం సచిన్‌టెండూల్కర్ కుటుంబంతోసహా వచ్చి ఓటువేసారు. అలాగే బాలీవుడ్‌సెలబ్రిటీలుఅక్షయ్‌కుమార్, సోనూసూద్ పారిశ్రామికవేత్తలు ముకేష్ అంబాని కుటుంబం ఇతర ప్రముఖులుఅందరూ వచ్చి ఓట్లు వేసారు. వారితోపాటు మాధురి దీక్షిత, రకుల్‌ప్రీతిసింగ్; జాకీ భగ్నాని, అర్జున్‌కపూర్, ప్రేంచోప్రా, సింగర్‌కైలాష్‌ఖర్, సునీల్‌శెట్టి, రితేశ్‌దేశ్‌ముఖ్, జెనీలియా, సైఫ్ ఆలీఖాన్, కరీనాకపూర్‌ఖాన్, పూనమ్‌ధిల్లాన్, జునైద్‌ఖాన్, జావెద్ అక్తర్, మనీశ్‌మల్హోత్రా, సింగర్ శంకర్ మహదేవన్, రోహిత్‌శెట్టి, సునీల్‌శెట్టి తదితరులు పోలింగ్‌కేంద్రాలకు వచ్చి ఓట్లువేసారు.

## ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం అమలును సీరియస్‌గా తీసుకోండి

### సమీక్ష సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,నవంబరు20:** ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని సీరియస్ గా తీసుకొని అమలు చేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అధికారులను ఆదేశించారు. బుధవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాల యంలో ఎస్సీ, ఎస్టీ అభివృద్ధి నిధులపై 32 శాఖల పనితీరుపై సుదీర్ఘంగా సమీక్ష సమావేశం నిర్వహించారు. శాఖల వారీగా కేటాయించిన నిధులు, చేసిన ఖర్చు, గత ఎడాది ఖర్చు చేయకుండా మిగిలి పోయిన నిధులు తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం ప్రకారం అన్ని శాఖల్లో ఒక విధానాన్ని ఏర్పాటు చేసుకోవాలని... అమలుకు సపోర్ట్ యూనిట్ ఇప్పటికే ఉంటే ఇబ్బంది లేదు, లేని పక్షంలో సపోర్ట్ యూనిట్ ఏర్పాటు చేసుకోవాలని ఈ విషయంలో నిర్లక్ష్యం చేయకూడదని తెలిపారు.స్పెషల్ సిఎస్ వికాస రాజ్, ప్రిన్సిపల్ సెక్రటరీ ఫైనాన్స్ సందీప్ కుమార్ సుల్తానియా, ఎస్టీ వెల్ఫేర్ సెక్రెటరీ శరత్, ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్సీ వెల్ఫేర్ శ్రీధర్, ఇరిగేషన్ సెక్రటరీ రాహుల్ బొజ్జ, సిడిఎంఏ కమిషనర్ శ్రీదేవి, ఆర్టీసీ ఎండి సజ్జనార్ తదితరులు పాల్గొన్నారు.

## శామీర్‌పేట పోలీస్‌స్టేషన్‌ను సందర్శించిన డిజిపి

**శామీర్‌పేట, (మేడ్చల్ జిల్లా ప్రతినిధి), నవంబరు 20, ప్రభాతవార్త:** శామీర్‌పేట పోలీస్‌స్టేషన్‌ను రాష్ట్ర డిజిపి డాక్టర్ జితేందర్ ఆకస్మికంగ సందర్శించారు. బుధవారం రాత్రి మేడ్చల్ జిల్లా శామీర్‌పేట పోలీస్‌స్టేషన్‌ను ఆయన ఆకస్మికంగ సందర్శించారు. ఆయనకు మేడ్చల్ జోన్ డిసిపి ఎన్. కోటిరెడ్డి, పేట్‌బషీరాబాద్ ఎసిపి రాములు, శామీర్‌పేట పోలీస్ ఇన్స్‌పెక్టర్ శ్రీనాథ్‌లు స్వాగతం పలికారు. డిజిపి జితేందర్ శామీర్‌పేట పోలీసు అధికారుల పని తీరు, దర్యాప్తులు, కేసుల పరిష్కారం, పోలీస్‌స్టేషన్‌లో వాతావరణం, పచ్చ దనం పలు అంశాలపై ఆరా తీశారు. శామీర్‌పేట పోలీసుల పనితీరును డిజిపి డాక్టర్ జితేందర్ అభినందించారు. శామీర్‌పేట పోలీస్‌స్టేషన్‌కు డిజిపి జితేం దర్ ఆకస్మికంగ రావటం ప్రాధాన్యతను సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జోన్ డిసిపి ఎన్.కోటిరెడ్డి, పేట్‌బషీరాబాద్ ఎసిపి రాములు, ట్రాఫిక్ ఎసిపి వెంకట్‌రెడ్డి, శామీర్‌పేట సిఐశ్రీనాథ్, డిఐ గంగాధర్, ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్ హన్మంత్‌గౌడ్, పలువురు స్థానిక ఎస్ఐలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలలా లేక నరక కూపాలా?: హరీశ్‌రావు ఆగ్రహం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,నవంబరు20:** ప్రభుత్వ పాఠశాలల్లో ఫుడ్ పాయిజన్ పట్ల బీఆర్ఎస్ సీనియర్ నేత, ఎమ్మెల్యే హరీశ్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో గురుకులాలా లేక నరకకూపాలా? ప్రభుత్వ పాఠశాలలా లేక ప్రాణాలు తీసే విషవలయాలా? అని ప్రశ్నించారు. ఈ మేరకు బుధవారం ఆయన ఎక్స్ వేదికగా కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వాంకిడి గిరిజన గురుకుల పాఠశాలలో ఫుడ్ పాయిజన్‌తో అనారోగ్యం పాలై ఓ విద్యార్థిని 20రోజులుగా నిమ్స్ ఆసుపత్రిలో వెం టిలేటర్‌పై కొట్టుమిట్టాడుతోందని పేర్కొన్నారు. అలాగే,ఈరోజు నల్గొండ జిల్లాలో పాముకాటుకుగురైన విద్యార్థి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడని తెలిపారు.

## మహిళలకు కరవైన రక్షణ: రాణి రుద్రమ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,నవంబరు20:** తెలంగాణ రాష్ట్రంలో హోమ్ మంత్రి లేకపోవడంతో మహిళలకు రక్షణ కరువైందని బీజేపీ అధికార ప్రతినిధి రాణి రుద్రమ విమర్శించారు. రాష్ట్రంలో మహిళలపై అత్యాచారాలు, హత్యలు, దాడులు రోజు రోజుకీ పెరిగి పోతున్నాయని ఆరోపించారు. బుధ వారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ వరంగల్ సభ విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ మహిళల పేరుతో పెట్టిన సభ కాదని, మహిళలను వంచించి పెట్టిన సభ అని వ్యాఖ్యానించారు. తెలంగాణలో అలాంటి పరిస్థితుల్లో మహిళా విజయో త్సవాలు చేసుకునే అర్హత రేవంత్ రెడ్డికి ఎక్కడిదని ప్రశ్నించారు.

## గ్రూప్-1 పిటీషన్లపై విచారణ వాయిదా

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,నవంబరు20:** గ్రూప్1 నోటిఫికేషన్‌పై దాఖలైన పిటిషన్లను హైకోర్టు బుధవారం విచారించింది. విచారణ అనంతరం తదుపరి విచారణను నవంబర్ 26వతేదీకి వాయిదా వేసింది. జీవో29, ట్రాన్స్‌జెండర్ రిజర్వేషన్లు, లోకల్, నాన్ లోకల్ అంశాలపై దాఖలైన పిటిష న్లను హైకోర్టు డివిజన్ బెంచ్ విచారించింది. కోర్టు తీర్పు వెలువడే వరకు గ్రూప్1 ఫలితాలు విడుదల చేయొద్దని పిటిషన్ల తరపు అడ్వకేట్స్ డివిజన్ బెంచ్‌ను కోరారు. ఇందుకు జడ్జిలు అంగీకరించారని తెలుస్తోంది. అయితే అన్ని కేసులు కలిపి వింటామని జడ్జిలు చెప్పారు. అన్ని పిటిషన్లను అదే వారంలో కంప్లీట్ చేద్దామని జడ్జిలు చెప్పినట్లు సమాచారం. ఈ పిటిషన్లపై కౌంటర్‌లకు ప్రభుత్వతరపు అడ్వకేట్లు సిద్ధంగా ఉండాలని జడ్జిలు సూచించారని సమాచారం.

## హైదరాబాద్ అభివృద్ధికి అవిశ్రాంతంగా కృషి

### సిఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక ట్వీట్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,నవంబరు20:** కోట్ల మందికి గమ్యస్థానంగా ఉన్న హైదరాబాద్‌ను అన్నిరంగాల్లో అభివృద్ధి చేసేందుకు అవిశ్రాంతంగా పని చేస్తున్నామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. రాష్ట్రంలోని ప్రతీ ఒక్కరు కలిసికట్టుగా మన హైదరాబాద్‌ను ప్రపంచంలోనే అత్యుత్తమ నగరంగా తీర్చిదిద్దేందుకు పనిచేద్దామంటూ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రతీ హైద రాబాదీ భాగస్వామిగా మారాలని కోరారు. భాగ్యనగర అభివృద్ధికి సంబంధించిన మంచి విషయాల్ని ప్రపంచానికి తెలుపుదామని అన్నారు. బుధవారం హైదరాబాద్ అభివృద్ధికి సంబంధించిన కొన్నివిషయాల్ని ట్విట్టర్‌లో సీఎం పంచుకున్నారు. దేశంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరాల్లో హైదరాబాద్ అగ్రస్థానంలో నిలిచినట్లు రియల్ ఎస్టేట్ కన్సల్టెన్సీ సంస్థ నైట్‌ఫ్రాంక్ ఇండియా నివేదికలో వెల్లడించింది.

## రేవంత్‌రెడ్డిని కూకటివేళ్లతో పెకలిస్తాం: పొన్నాల

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,నవంబరు20:** రేవంత్‌రెడ్డి అనే మొక్కను తెలంగాణ ప్రజలుకూకటివేళ్లతో పెకిలించే రోజులు దగ్గరలోనే ఉన్నాయని బిఆర్ఎస్ నేత, మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య విమర్శించారు. బీఆర్ఎస్‌ను రాజకీయంగా ఎదుర్కొనే దమ్ము లేక, ప్రజలకిచ్చిన హామీల అమలు చేతగాక దూషణలకు రేవంత్‌రెడ్డి దిగుతున్నారని మండిపడ్డారు. తెలంగాణ భవన్‌లో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ప్రతిపక్షాన్ని తిట్టిపోయడమే సంబురమా? అని నిలదీశారు. ఆర్థిక పరిస్థితి మీద రేవంత్‌కు అసలు అవగాహనఉన్నదా? కేసీఆర్ హయాంలో అప్పులు పెరిగాయ్ అంటున్నవ్ దేశంలో తెలంగాణ ఆర్థిక పరిస్థితి మిగతా రాష్ట్రాల కన్నా బాగుందని అనేక నివేదికలుచెప్పాయి..దీనికి ఏమంటావు? అని ప్రశ్నించారు. ఆర్థిక పరిస్థితిపై తనతో చర్చకు వస్తావా రేవంత్? అని సవాలు విసిరారు.

## బ్రాండ్ హైదరాబాద్ ఇమేజ్ పెరగడంతో రియల్ ఎస్టేట్‌లో పెరిగిన వృద్ధి

### క్రెడాయ్ హైదరాబాద్ ప్రెసిడెంట్ రాజశేఖర్ రెడ్డి వెల్లడి



**హైదరాబాద్,నవంబరు 16,ప్రభాతవార్త:** హైదరాబాద్ రియల్‌ఎస్టేట్ మార్కెట్ భారతదేశంలోనే అత్యంత వేగవంతంగా అభివృద్ధిచెందుతున్న మార్కెట్‌లలో ఒకటిగా నిలిచింది. దసర,దీపావళి పండుగ సీజన్‌లలో గతంలో ఎన్నడు లేనంతగా ఎంక్వైరీలు పెరగడంతో రానున్న నెలలలో అమ్మకాలు మరింత అవకాశం ఉందనే సంకేతాలు వెలువడినాయి.క్రెడాయ్, హైదరాబాద్ ప్రెసిడెంట్ రాజశేఖర్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ మెర్సర్ క్వాలిటీ ఆఫ్ లివింగ్ సర్వే ద్వారా గత 6 సంవత్సరాలుగా నిరంతరం భారతదేశంలో అత్యంత నివాసయోగ్యమైన నగరంగా హైదరాబాద్ రేట్ చేయబడింది అని అన్నారు.. ఇది ఇప్పుడు నైట్ ఫ్రాంక్ యొక్క ఇండియా ప్రైమ్ సిటీ ఇండెక్స్ 2024 ప్రకారం దేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరంగా రేట్ చేయబడింది. ఈ ప్రశంసలు రాష్ట్రంలోని ప్రభుత్వాలు దశాబ్దాలుగా బ్రాండ్ హైదరాబాద్ ఇమేజ్‌ని ప్రోత్సహించడానికి, దీనిని స్థాపించడానికి చేసిన కేంద్రీకృత ప్రయత్నాల ఫలితంగా ఉన్నాయి. ఒక ప్రధాన పెట్టుబడి గమ్యం. ప్రపంచ ఐటీ, ఫార్మా, తయారీ మరియు సేవల దిగ్గజాలను తమ పెట్టుబడులకు మరియు ప్రపంచ సామర్థ్య కేంద్రాల ఏర్పాటుకు తమ గమ్యస్థానంగా ఎంచుకోవడానికి యువతను ఆకర్షించడానికి ప్రణాళికాబద్ధమైన భౌతిక మౌలిక సదుపాయాలను మరియు యువత నైపుణ్యాభివృద్ధికి క్రమబద్ధమైన విధానాన్ని రూపొందించడంలో ఇది సహాయపడింది. గత సంవత్సరకాలంగా వేగంగా హైదరాబాద్ అభివృద్ధిచెందుతుందని ఆయన తెలిపారు. క్రెడాయ్ హైదరాబాద్ జనరల్ సెక్రటరీ జగన్నాథరావు మాట్లాడుతూ ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలతో హైదరాబాద్‌ను రాష్ట్ర ప్రభుత్వ తీర్చి దిద్దుతోన్నది అని అన్నారు. పరిశ్రమలకు అనుకూలమైన విధానాలతో, ప్రపంచ పెట్టుబడులకు ప్రాధాన్యతనిచ్చే గమ్యస్థానంగా హైదరాబాద్‌ను నిలబట్టెడానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఐటి పరిశ్రమల మంత్రి శ్రీధర్‌బాబుల కృషిచేస్తుండటంతో స్థిరాస్తి లావాదేవిలలలో స్థిరంగా అభివృద్ధి చెందుతుంది. అక్టోబర్‌లో, హైదరాబాద్ రియల్ ఎస్టేట్ నివాస ప్రాపర్టీ రిజిస్ట్రేషన్‌ల కోసం 87,785 దరఖాస్తులు మరియు వాణిజ్య ఆస్తుల కోసం 794 దరఖాస్తులు అధికారులకు సమర్పించబడ్డాయి. నవంబర్ మొదటి రెండు రోజుల్లో 3,754 కొత్త రెసిడెన్షియల్ అప్లికేషన్‌లు మరియు 33 వాణిజ్య ఆస్తుల కోసం దరఖాస్తులు వచ్చాయి, ఇది రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ రంగానికి డిమాండ్ సాలిడ్ ఫండమెంటల్స్‌పై ఆధారపడి ఉందని సూచిస్తుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైడ్రాపై స్పష్టత ఇచ్చిన తర్వాత గృహ కొనుగోలుదారులలో ఆందోళన, అనిశ్చితి తొలగిపోయిందన్నారు.

## రాష్ట్ర విద్యుత్ సంస్థలకు షాక్: శ్రీశైలం, సాగర్ కరెంటుకు కృష్ణా బోర్డు బ్రేక్

### తగ్గిన 2.87 కోట్ల నుండి 37 లక్షల యూనిట్ల ఉత్పత్తి

### ఇతర సంస్థల నుండి అధిక ధరలకు తప్పని కొనుగోలు

### తెలంగాణ విద్యుత్ సంస్థలపై పెరగనున్న ఆర్థిక భారం

**హైదరాబాద్, నవంబరు 20, ప్రభాతవార్త:** శ్రీశైలం, నాగార్జునసాగర్ జలాశయాల నుండి నీటి వినియోగంపై కృష్ణా వాటర్ బోర్డు ఆంక్షలు విధించడంతో దాని ప్రభావం రాష్ట్ర విద్యుత్ పంపిణీ సంస్థలపై తీవ్రంగా చూపుతోంది. ఆయా జలాశయాల ద్వారా తెలంగాణ జజెన్‌కో తక్కువ ఖర్చుతో విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తోంది. యూనిట్ విద్యుత్‌ను కేవలం 3 రూపాయలకే ఉత్పత్తి చేస్తుండగా, కృష్ణా వాటర్ బోర్డు పలు మార్లు నీటి వినియోగం నిలుపుదల చేయాలని ఆదేశించింది. దీంతో నాగార్జునసాగర్, శ్రీశైలం రిజర్వాయర్లలో విద్యుత్ ఉత్పత్తిని జెన్‌కో క్రమంగా తగ్గించివేస్తూ వస్తోంది. ఈ ఏడాది ఏప్రిల్ నుండి ఈ నెల 15వ తేదీ నాటికి శ్రీశైలం, నాగార్జునసాగర్ రిజర్వాయర్ల నుండి తెలంగాణ జెన్‌కో 444.70 కోట్ల యూనిట్ల మేర విద్యుత్‌ను ఉత్పత్తి చేసింది. ప్రస్తుత 2024-25 ఆర్థిక సంవత్సరం మార్చి నాటికి 600 కోట్ల యూనిట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేయాలనే లక్ష్యంతో జెన్‌కో ఉండగా, కృష్ణా వాటర్ బోర్డు నిర్ణయంతో విద్యుత్ సంస్థలకు భారీ దెబ్బతగిలింది.

ఈ నేపథ్యంలో ఈ నెల 5వ తేదీన ఈ రిజర్వాయర్ల ద్వారా 2.84 కోట్ల యూనిట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేయగా, అది ఈ నెల 15వ తేదీ నాటికి 37 లక్షల యూనిట్లకు తగ్గించింది. దీంతో విద్యుత్ వినియోగానికి, ఉత్పత్తికి మధ్య వ్యత్యాసం పెరిగిపోయింది. ఈ నేపథ్యంలోనే ఈ నెల 5న రాష్ట్రంలో 20.18 కోట్ల యూనిట్ల మేర విద్యుత్ వినియోగం జరగ్గా,అందులో 2.84 కోట్ల యూనిట్లు శ్రీశైలం, నాగా ర్జునసాగర్ ద్వారా జల విద్యుత్ నుండే సరఫరా చేశారు. అదే ఈ నెల 15వ తేదీన రాష్ట్రంలో విద్యుత్ వినియోగం 21.19 కోట్ల యూనిట్లు ఉండగా, ఇందులో రిజర్వాయర్ల ద్వారా ఉత్పత్తి అయ్యే కరెంటు 37 లక్షల యూని ట్లకు పడిపోవడంతో వినియోగానికి, ఉత్పత్తికి మధ్య అంతరం భారీగా పెరి గింది. ఫలితంగా రాష్ట్రంలో విద్యుత్ అవసరాలను అనుగుణంగా సరఫరా చేసేందుకు బయట మార్కెట్‌లో అధిక రేట్లకు తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థలు కొనుగోలు చేస్తున్నాయి. ఇందులో భాగంగా యూనిట్‌కు 5 రూపాయల నుండి 10 రూపాయల వరకూ ఖర్చు చేసిన విద్యుత్‌ను బయట మార్కెట్ నుండి పంపిణీ సంస్థలు కొనుగోలు చేస్తున్నాయి.

# తెలుగు రాష్ట్రాల్లో పెరిగిన చలి

### హైదరాబాద్ సహా పలుచోట్ల కనిష్ట ఉష్ణోగ్రతలు

**హైదరాబాద్, నవంబరు 20, ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రాల్లో చలి పెరిగింది, గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది తెలంగాణ సహ ఎపిలో చలి ఆలస్యంగానే ప్రవేశించినా నాలుగు రోజులుగా ఎక్కువ కాసాగింది. హైదరాబాద్ సహ రెండు రాష్ట్రాల్లో పలుచోట్ల కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదు కావడం గమనార్హం. ఎపిలోని మంచింగిపుట్టు లో అత్యల్పంగా తొమ్మిది డిగ్రీలు, హైదరాబాద్ శివారుతో పాటు ఆదిలాబాద్ ఏజెన్సీలో 12 నుంచి 13 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదయ్యింది, నాలుగు రోజుల క్రితం వరకు మామూలుగానే వుండగా ఆ తరువాత వరుసగా తగ్గుతూ సోమవారం నుంచి క్రమేపి తగ్గుతూ పగటిపూట హైదరాబాద్‌లో 27 డిగ్రీలు, నిజామాబాద్‌లో 29 డిగ్రీలు, మెదక్‌లో 19 డిగ్రీలు వుండగా వరం గల్‌లో 17.5 డిగ్రీలుగా వుంది. రాత్రి వేళలో హైదరాబాద్‌లో 15 డిగ్రీల వరకు వుండగా ఇదే శివార్లలో 12 డిగ్రీలు, మెదక్‌లో 12 డిగ్రీలు, ఇదే జిల్లాలో కొన్నిచోట్ల పది డిగ్రీలలోపే వుంటోందని వాతావరణ శాఖ అధికారులు చెబు తున్నారు. ఆదిలాబాద్ ఏజెన్సీ ప్రాంతంలోనూ రాత్రివేళ ఉష్ణోగ్రత తగ్గసాగింది. రాబోయే వారం రోజుల్లో చలితీవ్రత మరింత పెరిగే వీలుందని వా తావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. ఎపిలోనూ చలి తీవ్రత పెరుగుతోంది. పాడేరులో 12 మినుములూరులో పది డిగ్రీలుగా వుంది. మంచింగిపుట్టులో అత్యల్ప ంగా తొమ్మిది డిగ్రీలుగా నమోదయ్యింది. తెలంగాణలోని రామగుండంలో పగటిపూట 26 డిగ్రీలు రాత్రివేళ 12 డిగ్రీలు, ఆదిలాబాద్‌లో పగటిపూట 19.4 డిగ్రీలు రా త్రివేళ 12 డిగ్రీలు, నిజామాబాద్‌లో పగటిపూట 29 డిగ్రీలు రాత్రివేళ 20 డిగ్రీలు, ఖమ్మంలో పగటిపూట 22 డిగ్రీలు రాత్రివేళ 13 డిగ్రీలు, వరంగల్‌లో పగటిపూట 17.5 డిగ్రీలు రాత్రివేళ 10 డిగ్రీల ఉష్ణోగ్రతలు వున్నాయిఇ. తెలుగు రాష్ట్రాల్లో ఉన్నట్లుండి ఉష్ణోగ్రతలు ఇంతగా తగ్గడానికి ఉత్తరాది నుంచి వస్తున్న శీతల గాలులకు తోడు పచ్చదనం పెర గడంతో పాటు నీటి వనరులు పుష్కలంగా వుండడం ఒక కారణంగా నిపుణులు చెబుతున్నారు. ఇకసోమవారం రాత్రి ఎనిమిది గంటల సమయం లో రాష్ట్రంలో పలుచోట్ల కనిష్ట ఉష్ణోగ్రత 16 డిగ్రీల నుంచి 19 డిగ్రీల వరకు నమోదయ్యింది, హైదరాబాద్ శివార్లలో 12 డిగ్రీల వరకు వుంది. తెలంగాణ వరకు వస్తే రాష్ట్రంలోని పలు నగరాలలో సగటు ఉష్ణోగ్రతలు అంతకు రెండు రోజుల ముందుకంటే నాలుగైదు డిగ్రీల వరకు ఉన్నపళంగా తగ్గాయి. ఉత్తరాది నుంచి వీస్తున్న చలిగాలుల వల్ల వచ్చే వారం పది రోజుల పాటు ఇదే పరిస్థితులు వుంటాయని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. నగరంలోని ఓయుతోపాటు సెంట్రల్ వర్శిటీ, రాజేంద్రనగర్, మొయినా బాద్, వికారాబాద్‌లో చలి మరింత ఎక్కువగా వుందని చెప్పాలి. ఇక్కడ పచ్చదనం మరింతగా వుండడం చలి పెరగడానికి కారణంగా చెబుతున్నారు.

## ప్రైవేటు ట్రాన్స్ఫార్మర్ల ఏర్పాటు 11 యేళ్ల నుండి ఉంది

### దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ

**హైదరాబాద్, నవంబరు 20, ప్రభాతవార్త:** వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ నిమిత్తం తమ స్వంత ప్రైవేటు ట్రాన్స్ఫార్మర్‌ను ఏర్పాటు చేసుకునే విధానం గత 11 ఏళ్ల నుండి ఉందని దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (ఎస్పీడీసీఎల్) వెల్లడించింది. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటనలో తమ సంస్థ పరిధిలో గత పదేళ్లలో అపార్ట్‌మెంట్లు, బహళ అంతస్తుల భవన వినియోగదారులకు ఏడాదికి సగటున 35,790 ప్రైవేటు ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేయబడినట్లు వెల్లడించింది. ఇది నిరంతర ప్రక్రియ అని అయితే వినియోగదారులపై 300 కోట్ల రూపాయల మేర భారతం వేసుందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుందని అనడం సరికాదంది.

పబ్లిక్ ట్రాన్స్ఫార్మర్లు అనేవి తక్కువ లోడ్ కలిగిన వ్యక్తిగత గృహాల వినియోగదారులకు విద్యుత్‌ను సరఫరా చేయడానికే ఉద్దేశించబడనవని తెలిపింది. అధిక లోడ్ కలిగిన బల్క్ వినియోగదారులకు ఈ సామర్థ్యం సరిపోదని స్పష్టం చేసింది.

## రాష్ట్రంలోని 5 జిల్లాల్లో సోలార్ ప్లాంట్లు

**హైదరాబాద్, నవంబరు 20, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఐదు జిల్లాల్లో సోలార్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేసేందు తెలంగాణ పునరుత్పాదక ఇంధన వనరుల సంస్థ నిర్ణయించింది. ఇందుకు వసరమైన ప్రణాళికను సిద్ధం చేసింది. వీటిలో సిద్దిపేట్, నిజామాబాద్, నల్లగొండ, మెదక్, నిర్మల్ జిల్లాలు ఉన్నారు. ఈ ఐదు జిల్లాల్లోనూ 284.09 ఎకరాలకు సంబంధించి ఆలయ భూములు ఉండగా, ఇందులో 231.05 ఎకరాల్లో సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేయనున్నారు. విద్యుత్ సబ్ స్టేషన్లకు 2 కిలోమీటర్ల సమీపంలో ఉన్న ప్రభుత్వ భూములను తొలి విడతగా సంబంధిత అధికారులు గుర్తించారు. ఈ భూముల్లో దశల వారీగా సోలార్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేయనున్నారు. కాగా సోలార్ పైలెట్ ప్రాజెక్టుగా నర్సాపూర్‌ను ఎంపిక చేయాలనే ఆలోచన చేస్తున్నట్లు తెలియవచ్చింది. కాగా రాష్ట్రంలోని 9 జిల్లాల్లోని వివిధ దేవాలయాలకు చెందిన 71912 ఎకరాల భూములను సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు అనువైనవిగా గుర్తించారు. ఇందులో 231 ఎకరాల్లో తొలివిడత సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్లను ఏర్పాటు చేయనున్నారు.

## ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్ అభివృద్ధి

**హైదరాబాద్, నవంబరు 20, ప్రభాతవార్త:** బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్‌ను అభివృద్ధి చేసేందుకు గాను వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ పథకాన్ని అమలు చేయాలని కేంద్రం నిర్ణయించింది. ఈ పథకంలో భాగంగా మూలధన వ్యయంలో 40 శాతం వరకూ ఆర్థిక సహాయాన్ని వయబిలిటీ గ్యాప్ ఫం డింగ్ రూపంలో బడ్జెటరీ సపోర్టుగా అందచేయనుంది. తద్వారా 4000 మెగా వాట్లు పర్ అవర్‌తో కూడిన బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్‌ను 2030-31 నాటాకి అభివృద్ధి చేయాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నట్లు కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఇందుకు గాను 3,760 కోట్ల రూపాయల మేరకు బడ్జెటరీ సపోర్టు సహా రూ.9,400 కోట్లప్రారంభ పెట్టుబడితో బ్యాటరీఎనర్జీస్టోరేజ్ సిస్టమ్‌ను అభివృద్ధిచేయనున్నట్లు పేర్కొంది.నన

## ఎస్టీ, ఎస్సీ లబ్దిదారుల వాహనాలకు రాయితీ నిలిపివేత

**హైదరాబాద్, నవంబరు 20, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ లబ్దిదారులకు అమలు చేస్తున్న ర్యాపిడ్ ఇంక్యుబేషన్ ఫర్ దళిత ఎంటర్‌ప్రెన్యూర్ పథకం కింద రాయితీని నిలుపి వేస్తూ అధికారులు నిర్ణయం తీసుకున్నారు. ఈ పథకం కింద కార్లు, ట్యాక్సీలు, ఇతర వాహనాలు కొనుగోలు నిమిత్తం లబ్దిదారులకు ఇస్తున్న రాయితినీ ఈ ఏడాది డిసెంబరు 1వ తేదీ నుండి నిలిపివేస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేశారు.

## బాలుడిపై లైంగిక దాడికి పాల్పడిన వ్యక్తి అరెస్టు

**హైదరాబాద్ (కెపిహెచ్‌బి కాలనీ), నవంబరు 20, ప్రభాతవార్త:** బాలుడిపై లైంగిక దాడికి పాల్పడిన సంఘటనలో ఓ వ్యక్తిని స్థానికులు దేహశుద్ది చేసి పోలీసులకు అప్పగించిన సంఘటన కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సైలని బాబా (27) వివేకానందనగర్ కాలనీలో పండ్ల వ్యాపారం చేస్తున్నాడు. భవన నిర్మాణ కార్మికుడిగా ఇదే కాలనీలో పశ్చిమబెంగాల్‌కు చెందిన ఓ వ్యక్తి పనిచేస్తున్నాడు. అతని కుమారుడు (5) గమనించిన పండ్ల వ్యాపారి బాలుడిని పండ్లు ఇస్తూ మచ్చిక చేసుకున్నాడు. ఈక్రమంలోనే ఈనెల 15వ తేదీన బాలుడిని బాత్రూం లోకి తీసుకెళ్లి లైంగిక దాడికి యత్నించాడు. అదే సమయంలో బాలుడు అరవడంతో స్థానికులు, కుటుంబసభ్యులు గుర్తించి బాలుడిని వేదింపు లైంగికదాడికి యత్నించిన సైలానిబాబాకు దేహశుద్దిచేసి కూకట్‌పల్లి పోలీసులకు అప్పగించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు నిందితున్ని అరెస్టు చేశారు.



పిల్లల ప్రజావాణీ కార్యక్రమంలో మాట్లాడుతున్న డా.చిన్నారెడ్డి

## వరల్డ్ చిల్డ్రన్స్ డే సందర్భంగా పిల్లల ప్రజావాణి

**హైదరాబాద్ (బేగంపేట) నవంబరు 20,ప్రభాతవార్త:** గ్రామీణ ప్రాంత విద్యార్థులకు సమకాలీన అంశాలతో పాటు పాఠ్యాంశాలపై డిజిటల్ ఆన్‌లైన్ తరగతులు నిరంతరంగా నిర్వహించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని,రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ ఛైర్మన్ డా.జి.చిన్నారెడ్డి అన్నారు.బుధవారం మహాత్మా జ్యోతిబా పూలే ప్రజా భవన్‌లో రాష్ట్రంలోని 10 ఉమ్మడి జిల్లాలకు చెందిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులతో యూనిసెఫ్ సారథ్యంలో అలయెన్స్ ఫర్ ఛైల్డ్ రైట్స్ అండ్ మహిత సంస్థ పిల్లలు ప్రజావాణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన చిన్నారెడ్డి మాట్లాడుతూ పట్టణాలు,నగరాల్లో నివాసం ఉండే విద్యార్థులకు నూతన పద్దతుల్లో విద్యాభ్యాస అవకాశాలు ఉంటాయని కానీ గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఇలాంటి వసతులు ఉండవని అన్నారు.అందుకోసం పట్టణ నగర గ్రామీణ విద్యార్థులందరికీ ఒకే విధమైన విద్యాబోధన అందాల్సిన ఆవశ్యకత ఉందని,ఇదే విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసికెళ్తానని చిన్నారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజావాణీ స్టేట్ మోడల్ అధికారి దివ్య దేవరాజన్,ఛైల్డ్ ప్రొటెక్షన్ కమీషన్ ఛైర్మన్ శ్రీనివాసరావు,కార్మిక శాఖ అదనపు కమీషనర్ గంగాధర్,విద్యాశాఖ జాయింట్ డైరక్టర్ వెంకటలక్ష్మి,మహిళా శిశు సంక్షేమ శాఖ జన డైరక్టర్ మోతే మహిత,ప్రోగ్రాం డైరక్టర్ రమేష్ శేఖర్‌రెడ్డి యూనిసెఫ్ ప్రతినిధులు ఖ్యాతి తివారీ, ప్రసన్‌సేన్, తదితరులు పాల్గొన్నారు.ప్రోత పాఠశాలకు చెందిన పలువురు విద్యార్థులు పాఠశాలలో ప్రభుత్వ పరంగా చేపట్టాల్సిన పలు అంశాలను పిల్లల ప్రజావాణీ కార్యక్రమంలో సభ దృష్టికి తీసుకువచ్చారు.

## రామ్‌చరణ్ అయ్యప్పభక్తులకు క్షమాపణ చెప్పాలి: తెలంగాణ అయ్యప్ప జేఏసీ

**హైదరాబాద్,నవంబరు 20,ప్రభాతవార్త:** గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ ప్రస్తుతం అయ్యప్ప స్వామి మాల ధారణలో ఉన్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో రామ్ చరణ్ రెండురోజుల క్రితం కడప దర్గాను సందర్శించడం వివాదస్పదంగా మారింది.ఇస్లాం మతానికి సంబం ధించిన దర్గాను ఎవరైనా సందర్శిస్తారు. అందులో ఎలాంటి అభ్యంతరాలు ఉండవు కానీ.. అయ్యప్ప స్వామి మాలలో ఉన్న హీరో రామ్‌చరణ్ దర్గా సందర్శించడంపై అభ్యంతరాలు వెల్లడవుతున్నాయి.ఇందుకు సంబంధించిన చర్చలు ఇప్పుడు సోషల్ మీడియాలో హట్ టాపిక్‌గా మారింది. దర్గా అంటే సమాధి అని పవిత్రమైన అయ్యప్ప మాల వేసుకుని వెళ్లడం ఏమిటని పలువురు నెటిజన్ల అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలోనే బుధవారం తెలంగాణ అయ్యప్ప జేఏసీ స్పందించింది. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జేఏసీ ప్రతినిధులు మాట్లాడుతూ రామ్ చరణ్ వెంటనే బహిరంగ క్షమాపణలు చెప్పాలని కోరారు.



బుధవారం ఫార్మా బాధిత రైతులతో మాట్లాడుతున్న ఎంపి మల్లు రవి

## రైతుల అంగీకారంతోనే భూములు తీసుకుంటాం..

### ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి

**దుద్యాల్, ప్రభాత వార్త:** ప్రజల అభిప్రాయాలను తెలుసుకునేందుకు కలెక్టర్ ఇతర జిల్లా అధికారులు వస్తే కుట్రపూరితంగా దాడులు చేపించి అమాయక ప్రజలను జైలు పాలు కారకుడయ్యాడని నాగర్ కర్నూల్ ఎంపీ మల్లురవి, పరిగిఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి, రాష్ట్ర ట్రైకర్ ఛైర్మన్ బెల్లయ్యానాయక్ అన్నారు. బుధవారం వికారాబాద్ జిల్లా దుద్యాల మండలంలోని లగచర్ల గ్రామంలో ఫార్మబాధిత రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఫార్మా కంపెనీ ఏర్పాటు విషయంలో రైతులను తప్పుదోవ పట్టించి కొడంగల్ నియోజకవర్గంలో అభివృద్ధి చేయనివ్వకుండా అడ్డుకునే కుట్రను కేటీఆర్ ప్రణాళిక రచించి ఇక్కడి అమాయక రైతులను ఉసిగొలిపి అధికారులపై దాడులు చేపించారని అన్నారు. ప్రణాళిక ప్రకారం అధికారులపై దాడులు చేపించిందే కాకుండా ఢిల్లీకి వెళ్లి ముఖ్యమంత్రిపై అసత్యాలు మా ట్లాడుతున్నారన్నారు. కేటీఆర్ వ్యవహారం భార్య మొగుణ్ణి కొట్టి మొత్తు కుంటున్నట్లు ఉందన్నారు. ప్రభుత్వంను బద్నాం చేయడానికి ముఖ్య మంత్రిపై వ్యతిరేకత తీసుకురావడానికి కేటీఆర్ ఇదంతా చేపించాడని రైతులకు వివరించారు.

## సాంకేతికతతో అధిక దిగుబడులు సాధ్యం

### వ్యవసాయ మంత్రి తుమ్మల

**హైదరాబాద్, నవంబరు 20, ప్రభాతవార్త:** తెలంగాణలో సాంతికే పరిజ్ఞానం, ఆధునిక పద్దతుల్లో పంటలను పండించాలని, తద్వారా అధిక దిగుబడిని సాధించవచ్చని వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరావు అన్నారు. హైదరాబాద్ నుండి వీడియోకాన్ఫరెన్స్‌లో పాల్గొన్న ఆయన రైతులతో మాట్లాడుతూ వివిధ పంటలను పంటలు సాగు చేయడంలో రైతులు అత్యాధునిక మెళుకువలు పాటించాలని సూచించారు. ఫలితంగా ఆశాజనకమైన మంచి దిగుబడులు వస్తాయన్నారు. అదేవిధంగా పామాయిల్ మొక్కలను సాగు చేయడం ద్వారా అధిక ఆదాయం పొంద వచ్చని తెలిపారు. పామాయిల్ సాగు చేసే రైతులకు ప్రభుత్వం ప్రోత్సాహాన్ని ఇస్తుందని పేర్కొన్నారు.

## ఎస్టీ, ఎస్సీల దాడుల్లో బెయిల్ వద్దు

### జాతీయ కమిషన్‌కు రాష్ట్ర ఎస్టీ, ఎస్సీ కమిషన్ విజ్ఞప్తి

**హైదరాబాద్, నవంబరు 20, ప్రభాతవార్త:** ఎస్టీ, ఎస్సీ వర్గాలపై జరుగుతున్న దాడుల్లో నిందులకు స్టేషన్ బెయిల్ ఇవ్వకుండా చొరవ చూపాలని జాతీయ ఎస్టీ, ఎస్సీ కమిషన్‌కు రాష్ట్ర కమిషన్ విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు రాష్ట్ర ఎస్టీ, ఎస్సీ కమిషన్ ఛైర్మన్ బి వెంకటయ్య ఢిల్లీలోని జాతీయ ఎస్టీ, ఎస్సీ కమిషన్ కార్యాలయంలో ఛైర్మన్ కిశోర్ మక్వాన్, జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు హన్సర్‌సింగ్ ఆర్యాలతో రాష్ట్ర కమిషన్ భేటీ అయింది. ఈ భేటీలో రాష్ట్ర ఛైర్మన్ వెంకటయ్యతో పాటు, కమిషన్ సభ్యులు లక్ష్మీనారాయణ, ప్రవీణ్, రాంబాబునాయక్, నీలాదేవి ఉన్నారు. నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపకుండా స్టేషన్ బెయిల్ ఇవ్వడంతో బాధితులు, సాక్షులతో కేసులు రాజీ చేసుకోవాలని నిందితులు బెదిరింపులకు పాల్పడుతున్నారని రాష్ట్ర కమిషన్ ఆందోళన వ్యక్తం చేసింది. ఫలితంగా చట్టం స్ఫూర్తి నీరుగారి బాధితులకు రక్షణ లేకుండా పోతోందని తెలిపారు.

